

16 నెలల గరిష్టానికి టోకు ధరలు

- జూన్‌లో 3.36 శాతానికి డబ్ల్యుపిఐ

• లోపలి పేజీల్లో..

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 343 | విజయవాడ, మంగళవారం 16 జులై 2024 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 16 July 2024 | Rs



మిన్ను మణికి ఇండియా-ఎ పగ్గాలు

- ఆస్ట్రేలియా టూర్‌కు మహిళల జట్టును ప్రకటించిన బిసిసిఐ

6

ఐదేళ్లలో అడ్డగోలు దోపిడీ

అవినీతి అనకొండలను వదలం

గనులు, అడవులు, భూములపై శ్వేతపత్రంలో సిఎం చంద్రబాబు

గుజరాత్ తరహా ల్యాండ్ గ్రాబింగ్ చట్టం తెస్తామని ప్రకటన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గత ఐదేళ్ల కాలంలో గనులు, భూములు, ఎర్రచందనం తదితర సహజ వనరులను అడ్డగోలుగా దోచుకుని, వేల కోట్ల రూపాయలు దిగమింగారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. గనులు, భూములు, అడవుల విధ్వంసం, దోపిడీపై రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఆయన శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాల వారీగా చోటుచేసుకున్న అవినీతిపై ఆయన ప్రజెంటేషన్లు ఇచ్చారు. అయితే ఇంకా చాలా వివరాలు రావాల్సి ఉందని అన్నారు. పూర్తి సమాచారం సేకరించిన తరువాత మరోసారి వివరిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సహజ వనరులను విధ్వంసం చేసి, వేల కోట్లు దిగమింగిన అవినీతి అనకొండలను వదిలే ప్రసక్తేలేదని అన్నారు.

భూ దోపిడి ఇలా...

ఒంగోలు, చిత్తూరు, విశాఖపట్నంలో భూకబ్జాలకు పాల్పడ్డారని, ఇళ్ల నిర్మాణం పేరుతో వేలకోట్ల దందా చేశారని వివరించారు. 23 పార్టీ కార్యాలయాలకు 40 ఎకరాలను కేటాయించారని, వీటి విలువ రూ.300 కోట్లకుపైగా ఉంటుందని పేర్కొన్నారు. వైసిపి హయాంలో సొంత పార్టీ నాయకులకు అసైన్డ్, పేదల భూములు అప్పగించారని, ల్యాండ్ టైట్లింగ్ యాక్టు పేరుతో భూదోపిడీకి పాల్పడ్డారని తెలిపారు. విశాఖలో రామానాయుడు స్టూడియోకు ఇచ్చిన భూముల్లో ఇళ్లస్థలాలు వేసి కబ్జా చేసేందుకు ప్రయత్నించారని చెప్పారు. అలాగే వృద్ధాశ్రమానికి ఇచ్చిన హయగ్రీవ భూములు, దసపల్లా భూములను కాజేశారని తెలిపారు. మాజీ ఎంపి ఎంవివి సత్యనారాయణ పెద్దఎత్తున భూ అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు. ఒంగోలులో నకిలీ పత్రాలతో రూ.101 కోట్ల విలువ జేసే ఆస్తిని కాజేశారన్నారు. తిరుపతి, రేణిగుంటలోనూ ఇదే తరహా దోపిడీకి తెరలేపారని పేర్కొన్నారు. తిరుపతిలో భూ అక్రమాలకు యథేచ్ఛగా చేశారని, కాజేయాలనుకున్న భూమిని 22ఎలో చేర్చి కొనుగోలు చేసిన తరువాత దాన్నుండి రిలీజ్ చేసేవారని పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో 782 ఎకరాలు కబ్జా చేశారన్నారు. పుంగనూరులో అయితే ఏకంగా 982 ఎకరాలకు పట్టా చేయించుకున్నారని తెలిపారు. పేదలకు ఇళ్లస్థలాల పేరుతో వైసిపి నాయకులు తొలుత భూములు కొనుగోలు చేయడం, దానికి ఎక్కువ రేటు వచ్చేలా చూసుకోవడం ద్వారా భారీ ఎత్తున భూ దోపిడీకి పాల్పడ్డారని అన్నారు. పేదలకు నివాసానికి పనికిరాని ఆవ భూముల్లో ఇళ్లస్థలాలు ఇచ్చారన్నారు. ఒక్క విశాఖ పట్నంలో కబ్జా చేసిన భూముల విలువ రూ.4,468 కోట్లని తెలిపారు. ఒంగోలు కుంభకోణం రూ.101 కోట్లు ఉంటుందని వివరించారు. ఇళ్లపట్టాల వ్యవహారం రూ.3,000 కోట్లు ఉంటుందని తెలిపారు. వైసిపి పార్టీ కార్యాలయాలకు ఇచ్చిన భూముల విలువ రూ.300 కోట్లని పేర్కొన్నారు.



భూ అక్రమాలను వివరిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

లేటెస్ట్ టెక్నాలజీతో ఇసుక తవ్వకాలపై అంచనా

ఇసుక ఎంత తవ్వారనేది లేటెస్ట్ టెక్నాలజీ ద్వారా గుర్తించి దోపిడీ చేసిన వారి నుండి వసూలు చేస్తామన్నారు. ఇసుక అమ్మకం 2014-19 మధ్య పెరిగితే 2019-24 మధ్య బాగా మిగతా 5లో

జిపిఎస్ గెజిట్ నిలిపివేత

- సిఎం చంద్రబాబు ఆదేశం
- టీచర్ల సంఘాల హర్షం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) ఉద్యోగులను గ్యారంటి పెన్షన్ స్కీం (జిపిఎస్)లోకి తీసుకొస్తూ విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌ను నిలిపివేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. జిపిఎస్ అమల్లోకి తీసుకొస్తూ ఈ నెల 12వ తేదిన ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ గెజిట్ విడుదలపై సిఎం చంద్రబాబు సోమవారం ఆరా తీశారు. గత ప్రభుత్వ ప్రతిపాదనలతో ఉత్తర్వులు ఇవ్వడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పెద్దల దృష్టిలో లేకుండా గెజిట్ ఎలా వచ్చిందని, ఈ అంశంపై విచారణ చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. సిఎం ఆదేశాలతో గెజిట్ నిలుపుదల చేస్తూ మంగళవారం ఉత్తర్వులు విడుదలవుతాయని ఆర్థిక శాఖ అధికారులు తెలిపారు. గెజిట్ నోటిఫికేషన్ నిలిపివేస్తూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం పట్ల పలు ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. తమ పోరాట ఫలితంగానే గెజిట్‌ను రద్దు చేశారని యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిపిఎస్, జిపిఎస్ కాకుండా పాత పెన్షన్ అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలను నెరవేర్చే పద్ధతిలో ప్రభుత్వం వ్యవహరించాలని కోరారు. గెజిట్ నోటిఫికేషన్ నిలుపుదలపై ఎపిసిపిఎస్ఇఎ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె సతీష్, సిఎం దాస్, టిఎన్‌యుఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మన్నం శ్రీనివాస్, రామిశెట్టి వెంకటేశ్వర్లు, బిటిఎ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మనోజ్‌కుమార్, చిట్టేటి రమేష్, ఆప్టా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గణపతి రావు, ప్రకాష్‌రావులు హర్షం వ్యక్తం చేస్తూ వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు. సిఎం నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎపిజెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు మరోప్రకటన విడుదల చేశారు.

దళిత బాలికపై అత్యాచారం.. హత్య

అనుమానితుడి ఇంట్లో మృతదేహం

తాళం పగలగొట్టి లోపలికి వెళ్లిన స్థానికులు

వంటిపై గాట్లు... పగిలిన గాజులు

అనుమానాస్పద మృతిగా కేసు నమోదు



ప్రజాశక్తి- చేబ్రోలు (గుంటూరు జిల్లా)

రాష్ట్రంలో చిన్నారులపై అమానవీయ సంఘటనలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. అత్యాచారాలకు, అఘాయిత్యాలకు పాల్పడిన వారికి షాక్ ట్రీట్‌మెంట్ ఇస్తామంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన సోమవారం రోజే బడికి వెడుతున్న ఒక చిన్నారి అమానుషానికి గురైంది. గుంటూరు జిల్లా చేబ్రోలులో ఒక దళిత బాలిక అత్యాచారానికి, హత్యకు గురైనట్టు సమాచారం. అనుమానితుడు ఇంటికి తాళం వేసుకుని పరారుకాగా, అతని ఇంట్లోనే బాలిక మృతదేహం లభించింది. తాళాలు పగలగొట్టి లోపలకు వెళ్లిన స్థానికులకు వంటిమీద గాట్లు, పగిలిన గాజులు, ప్రాణాలు పోయిన బాలిక కనిపించినట్లు చెబుతున్నారు. అయినా, పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెంలో సోమవారం ఉదయం ఏడవ తరగతి చదువుతున్న ఒక దళిత బాలిక బడికి వెడుతుండగా నాగరాజు అనే వ్యక్తి ఆ బాలికతో మాట్లాడి కూల్‌డ్రింక్ ఇవ్వడాన్ని స్థానికులు గమనించారు. సాయంత్రమైనా ఆ బాలిక ఇంటికి రాకపోవడంతో కంగారుపడిన తల్లిదండ్రులు, ఆమె సోదరుడు వెతకడం ప్రారంభించారు. ఆ బాలిక సోదరునికి తాము చూసిన విషయాన్ని స్థానికులు తెలిపారు. ఆమేరకు నాగరాజు ఇంటికి వెళ్లి చూడగా, ఇంటికి తాళం వేసి ఉంది. అయితే, ఇంటి బయట బాలిక చెప్పులు కనిపించాయి. కిటికిలోంచి చూడగా చలనం లేకుండా పడి ఉన్న బాలిక కనిపించినట్లు చెబుతున్నారు. దీంతో స్థానికులతో కలిసి బాలిక తల్లిదండ్రులు తాళాలు పగలగొట్టి ఇంటిలోపలకి వెళ్లి చూడగా ఆ బాలిక చనిపోయి ఉంది. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. బాలిక మెడపై గోళ్ల గాట్లు గుర్తించినట్లు, గాజులు మంచంపై పగిలి ఉన్నాయని, చెవి కమ్మలు ఊడి పడి ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. అక్కడే ఉన్న కూల్‌డ్రింక్ బాటిల్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. తెనాలి డిఎస్‌పి రమేష్ మాట్లాడుతూ బాలిక మృతదేహం ఉన్న ఇంట్లో అద్దెకు ఉంటున్న నాగరాజుకు వివాహమైందని తెలిపారు. ఆయన భార్యను వదిలేసి మూడు సంవత్సరాలవుతోందని చెప్పారు. పరారీలో ఉన్న నాగరాజును పట్టుకోవడానికి పొన్నూరు రూరల్ సిఐ, రూరల్ ఎస్ఐలతో బృందాలు ఏర్పాటు చేసి గాలిస్తున్నామని చెప్పారు. పోస్టుమార్టం రిపోర్టు వచ్చాక పూర్తి వివరాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు.

అత్యాచారాలపై షాక్ ట్రీట్మెంట్ : సిఎం

అత్యాచారాల నిరోధానికి కఠిన చర్యలు : హోం మంత్రి

2

ఇసుక అక్రమ తవ్వకాలపై 2లోగా నివేదిక

- రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం ఆదేశం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలపై ఆగస్టు 2 నాటికి నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇసుక అక్రమ తవ్వకాలకు సంబంధించిన పిటిషన్‌పై సోమ వారం న్యాయ మూర్తులు జస్టిస్ అభయ్ ఎస్.ఓకా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపిం ది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారిందని రాష్ట్ర ప్రభుత్వం తరపున న్యాయవాది హుజెఫా అహ్మదీ.. ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. గత అధికారులు ఇసుక తవ్వకాల్లో పెద్దగా ఉల్లంఘనలు జరగలేదని నివేదిక ఇచ్చారన్నారు. అదే సమయంలో మీడియాలో అందుకు విరుద్ధంగా ప్రసారాలు వచ్చా యని, అందువల్ల రెండిటినీ పరిశీలించి సమగ్ర నివేదిక ఇచ్చేందుకు సమయం కావాలని రాష్ట్రప్రభుత్వం తరపున కోరారు. నివేదికతోపాటు ఉల్లంఘనపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది.

7 జిల్లాల్లో తనిఖీలు పూర్తి : కేంద్ర పర్యావరణ శాఖ

రాష్ట్రంలో ఏడు జిల్లాల్లో ఇసుక అక్రమ తవ్వకాలపై తనిఖీలు పూర్తి చేశామని, మరో ఆరు జిల్లాల్లో తనిఖీలు చేసేందుకు ఆరు వారాల సమయం కావాలని సుప్రీంకోర్టుకు కేంద్ర పర్యా వరణశాఖ తరపున న్యాయవాది తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఇసుక అక్రమ తవ్వకాలపై కేంద్ర పర్యా వరణశాఖ మధ్యంతర నివేదిక ఫైల్ చేసిందని, పూర్తి స్థాయి నివేదిక ఫైల్ చేస్తామని చెప్పారు. తమ ఆధారాలను పరిగణనలోకి తీసుకో వాలని ధర్మాస నానికి పిటిషనర్ దండా నాగేంద్ర కుమార్ విజ్ఞప్తి చేశారు. వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం ఆగస్టు 2కు వాయిదా వేసింది. ప్రతి ఇసుక రీచ్‌ను సందర్శించి అక్కడ జరిగిన అక్రమాలపై నివేదిక ఇవ్వాలని కేంద్ర కమిటీని సుప్రీం గతంలో ఆదేశించింది. ఇసుక అక్రమాలు జరిగాయని నిర్ధారించి జెపి వెంచర్స్‌కు గ్రీన్ ట్రిబ్యునల్ అప్పట్లో భారీ జరిమానా విధించిన సంగతి తెలిసిందే.



బిజెపితో చెలిమి ప్రమాదకరం

- టిడిపి, జనసేన ఉనికే ప్రశ్నార్థకం అవుతుంది
- బివి రాఘవులు హెచ్చరిక

ప్రజాశక్తి- నెల్లూరు

బిజెపితో స్నేహం ప్రమాదకరమని, అది ప్రాంతీయ పార్టీలతో మంచిగా ఉంటూనే వాటిని నలిపి నాశనం చేస్తుందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు హెచ్చరించారు. సోమవారం నెల్లూరు వచ్చిన ఆయన సిపిఎం జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు అవసరమైన మెజారిటీ టిడిపికి ఉన్నప్పటికీ జనసేన, బిజెపిలతో కలిసి ప్రభుత్వ పాలన చేస్తోందన్నారు. టిడిపి, జనసేన పార్టీలు తమ ఉనికిని విస్మరించి ఎన్‌డిఎ ప్రభుత్వమని చెప్పుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. బిజెపి ప్రాంతీయ పార్టీలతో స్నేహం చేసిన ప్రతిసారి ఆయా పార్టీలు ముక్కలు, చెక్కలు కావడం చూశామన్నారు. దేశంలో అందుకు అనేక ఉదాహరణలు ఉన్నాయని వివరించారు. బిజెపిది ధృతరాష్ట్ర కౌగిలని పేర్కొన్నారు. రాష్ట్రంలోని టిడిపి, జనసేన పార్టీలు గత దృష్టాంతాలను ఎంతతొందరగా గుర్తిస్తే అంత మంచిదన్నారు. బిజెపి ఏ రాష్ట్ర ప్రభుత్వంతో స్నేహంగా ఉంటే, ఆ రాష్ట్రంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ మతకలహాలను, మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య చిచ్చుపెడుతోందని వివరించారు. బిజెపితో ప్రత్యక్షంగా, పరోక్షంగా స్నేహం చేసిన వైసిపి, టిఆర్ఎస్‌లకు, యుపి, పంజాబ్‌ల్లోని కొన్ని పార్టీలకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని గుర్తు చేశారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ మతోన్మాద శక్తులు పెరగకూడదని సిపిఎం కోరుకుంటోందని చెప్పారు. సోమశిల ప్రాజెక్టును మంత్రులు పరిశీలించారని, తీవ్రంగా నష్టం వాటిల్లిందని, రూ. వంద కోట్లు కేటాయించి మరమ్మతులు చేస్తామని ప్రకటించారన్నారు. ఈ ఒక్క ప్రాజెక్టే కాదని, రాష్ట్రంలోని మొత్తం ఇరిగేషన్ వ్యవస్థ అధ్వానంగా ఉందని తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని జంఝావతి ప్రాజెక్టు పరిస్థితి ఇప్పటి వరకు మెరుగు పడలేదన్నారు. ఒడిశాతో నెలకొన్న తగాదాను పరిష్కా రం చేయలేకపోవడంతో దశాబ్దాల తరబడి అది చతిక ిలపడిందని తెలిపారు. ఒడిశాలో బిజెపి, ఎపిలో టిడిపి, కేంద్రంలో ఎన్‌డిఎ అధికారంలో ఉన్నాయ న్నారు. ఆ మూడుచోట్ల స్నేహపూర్వకమైనటువంటి ప్రభుత్వాలు ఉన్నప్పుడు జంఝావతి ప్రాజెక్టు సమస్యను పరిష్కరించడం పెద్ద సమస్య కాదన్నారు.

అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

టిడిపి ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు పనుల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని, రూ.4 వేల కోట్ల మేర అవినీతి జరిగిందని చెబుతూ వైసిపి ప్రభుత్వం కాంట్రాక్టర్‌ను మార్చి వేసిందని రాఘవులు పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడుదల చేసిన శ్వేతపత్రంలో పేర్కొన్నారని గుర్తు చేశారు. కాంట్రాక్టర్లను మార్చడం, డయాఫ్రం వాల్ దెబ్బతినడం, కాఫర్ డ్యామ్ బలహీనపడిపోవడం, విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం అమలులోకి రాకపోవడం తదితర కారణాల వల్ల వేల కోట్ల రూపాయలు నష్టం జరిగిందనేది వాస్తవమని చెప్పారు. వెలుగొండ ప్రాజెక్టుకు సంబంధించి ఒక టన్నెల్ నిర్మాణ పనులు పూర్తి అయినప్పటికీ రెండో టన్నెల్ నిర్మాణ పనులు పూర్తి కాలేదన్నారు. వంద మీటర్ల పనులు నిలిచిపోయాయని తెలిపారు. దీనివల్ల వేల కోట్ల రూపాయలు నష్టం జరిగిందన్నారు. టిడిపి ప్రభుత్వం అన్నింటిపై శ్వేతపత్రాలు విడుదల చేస్తోందని, రాష్ట్రంలోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులపైనా శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. ప్రాజెక్టు నిర్మాణ పనులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయి? అందుకు ఎవరు బాధ్యులు? అనే అంశాలు స్పష్టంగా తెలియజేయాలని, అందుకు బాధ్యులైన మిగతా 5లో

• లోపలి పేజీల్లో..

పదవి అనేది బాధ్యతే తప్ప అలంకారం కాకూడదు

- డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

గిరిజనులను దెబ్బ తీసే రిక్రూట్మెంట్ ప్రక్రియ

- ఏకలవ్య స్కూళ్లలో కేంద్రీకృత నియామక విధానాన్ని వెనక్కి తీసుకోవాలి
- ఆదివాసీ సంస్కృతి, స్థానిక భాష తెలిసినవారికే ఉద్యోగాలివ్వాలి
- కేంద్ర మంత్రికి బృందాకరత్ లేఖ

ఉగ్ర దాడిలో జవాను మృతి

ప్రజాశక్తి - నందిగాం (శ్రీకాకుళం)



జగదీశ్వరరావు (ఫైల్)

జమ్మూకాశ్మీర్‌లోని అనంతనాగ్‌లో ఉగ్రవాదుల దాడిలో శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం వల్లభరాయుడుపేటకు చెందిన జవాను సనపల జగదీశ్వరరావు (40) సోమవారం అమరుడయ్యారు. ఉగ్రవాదులు దాక్కున్నారన్న సమాచారంతో సోమవారం వేకువజామున కూంబింగ్ చేపడుతుండగా జరిగిన ఎదురుకాల్పుల్లో ఆయన అసువులు బాశారు. 2002లో ఆర్మీకి ఎంపికైన జగదీశ్వరరావు మరో ఏడాదిన్నరలో రిటైర్ కాబోతున్నారు. ఆయనకు తల్లిదండ్రులు, భార్య సమత, ఇద్దరు కుమార్తెలు మోక్ష ప్రియ, దీక్షిత ఉన్నారు. సమత దిమిలాడ సచివాలయంలో మహిళా పోలీస్‌గా పనిచేస్తున్నారు. ఉగ్రవాదుల కాల్పుల్లో జగదీశ్వరరావు మృతి చెందాడన్న విషయాన్ని ఆర్మీ అధికారులు కుటుంబసభ్యులకు సమాచారం అందించడంతో వారు కన్నీరుమున్నీరయ్యారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

క్వారీలో ఘోరం

- ముగ్గురు కార్మికులు దుర్మరణం

ప్రజాశక్తి- కంచికచర్ల (ఎన్‌టిఆర్ జిల్లా)

ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని దొనబండ క్వారీలో సోమవారం ఘోరప్రమాదం చోటుచేసుకుంది. డ్రిల్లింగ్ చేస్తుండగా పెద్ద మొత్తంలో బండరాళ్లు జారి పడడంతో ముగ్గురు కార్మికులు దుర్మరణం చెందారు. సోమవారం చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... దొనబండ పవన్ క్రషర్‌కు చెందిన క్వారీలో బ్లాస్టింగ్ నిర్వహించారు. అనంతరం పెద్ద బండలను చిన్నవిగా చేసి మరోసారి బ్లాస్టింగ్ చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో పెద్ద బండలకు డ్రిల్లింగ్ ద్వారా నలుగురు కార్మికులు హోల్స్ పెడుతున్నారు. ఈ ప్రకంపనలకు లూజుగా ఉన్న పెద్ద బండ రాళ్లన్నీ ఒక్కసారిగా కొండ నుండి దిగువకు జారి పడ్డాయి. దీంతో, అక్కడ పనిచేస్తున్న ముగ్గురు కార్మికులు బండరాళ్ల మధ్య చిక్కుకొని దుర్మరణం చెందారు. వారిలో జి.కొండూరు మండలం చెరువు మాధవరానికి చెందిన డ్రిల్లింగ్ యజమాని బత్తుల దుర్గారాజ్ (23), ఒడిశా రాష్ట్రానికి చెందిన, ప్రస్తుతం జి.కొండూరు మండలం చెవుటూరు గ్రామంలో ఉంటున్న డ్రిల్లర్ బిబి నాయక్ (42), ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన, ప్రస్తుతం చెవుటూరులో నివాసం ఉంటున్న కార్మికుడు రామ్‌దేవ్ భాగేల్ (33) ఉన్నారు. ఒడిశాకు చెందిన కోమార గోలి ప్రమాద ప్రాంతానికి దూరంగా ఉండడంతో క్షేమంగా బయటపడ్డారు. కంచికచర్ల పోలీసులు ప్రొక్లయినర్లు, పెద్ద మిషన్ల ద్వారా బండరాళ్లను తొలగించి మృతదేహాలను వెలికితీశారు. బ్లాస్టింగ్, డ్రిల్లింగ్ సమయంలో భద్రతా చర్యలు తీసుకోకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని తోటి కార్మికులు చెప్తున్నారు. క్వారీ యజమానే ఈ ప్రమాదానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పొట్ట కూటి కోసం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికుల మృతితో ఆయా కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రమాద ప్రాంతాన్ని నందిగామ ఎసిపి డాక్టర్ బి.రవికిరణ్, గ్రామీణ సిఐ పి.చంద్రశేఖరరావు సందర్శించారు. బండరాళ్ల గుట్టల కింద నుండి మృతదేహాలను వెలికితీసే సహాయ చర్యలను వారు పర్యవేక్షించారు. నందిగామ ఆర్‌డిఒ ఎ.రవీంద్రరావు, కంచికచర్ల తహశీల్దార్ సుస్వాగతం, మైనింగ్ ఎడి, ఇంటలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ అధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



క్వారీ ప్రమాదంలో మృతిచెందిన కార్మికులు

రూ.50 లక్షల నష్టపరిహారమివ్వాలి : సిఐటియు

మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. క్వారీల్లో ప్రమాదాల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

రూ.8 లక్షలు ఇచ్చేందుకు క్వారీ యజమాని అంగీకారం

క్వారీ ప్రమాదంలో ముగ్గురు కార్మికులు మృతి చెందిన నేపథ్యంలో క్వారీ యజమానితో మృతుల బంధువులు, అధికారులు నష్టపరిహారంపై సంప్రదింపులు జరిపారు. మృతుల కుటుంబాలకు రూ.8 లక్షల చొప్పున నష్టపరిహారం ఇచ్చేందుకు క్వారీ యజమాని రామ్మోహనరావు అంగీకరించారు.

విద్యను రాష్ట్ర జాబితాలో చేరుస్తారా?

- ఎమర్జెన్సీలో తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేస్తారా..?
- మోడీ సర్కారుకు స్టాలిన్ ప్రశ్న

చెన్నై : ఎమర్జెన్సీ సమయంలో విద్యపై అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేస్తారా? అని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్య అంశాన్ని రాష్ట్ర జాబితాలో నుంచి ఉమ్మడి జాబితాలోకి మార్చిన నిర్ణయాన్ని ఉపసంహరించుకునేందుకు ఇప్పటి బిజెపి నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం ఎందుకు సిద్ధం కావడం లేదని ప్రశ్నించారు. సోమవారం తిరువళ్లూరు జిల్లాలోని కీజాచ్చెరిలో సెయింట్ ఆన్స్ ప్రైమరీ స్కూల్‌లో 'ముఖ్యమంత్రి అల్పాహార పథక విస్తరణ' కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. 'ఎమర్జెన్సీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్న బిజెపి.. అప్పటి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకుని విద్యను ఉమ్మడి జాబితా నుంచి రాష్ట్ర జాబితాకు మార్చడానికి సిద్ధమేనా?' అని అడిగారు. నీట్‌ను తీవ్రంగా వ్యతిరేకించే తమిళనాడు ప్రభుత్వ వైఖరిని ఆయన పునరుద్ఘాటించారు. 'ఆకలిగా ఉండటం లేదా నీట్ అనేదే కేంద్ర ప్రభుత్వ నూతన విద్యా విధానం. ఇలాంటి అడ్డంకులను ఛేదించడమే తమ ప్రాథమిక లక్ష్యం' అని స్టాలిన్ తెలిపారు. తమిళనాడు బాటలో ఇప్పుడు దేశం యావత్తు నీట్‌ను వ్యతిరేకిస్తుందని స్టాలిన్ గుర్తు చేశారు.

ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని విస్తరించడం ద్వారా రాష్ట్రం లోని 3,995 ఎయిడెడ్ పాఠశాలల్లోని 2.23 లక్షల మంది విద్యార్థులకు కూడా లబ్ధి చేకూరుతుంది. ప్రస్తుతం ఈ పథకం ద్వారా 30,992 ప్రభుత్వ పాఠశాలల్లోని ఒకటి నుంచి ఐదో తరగతి వరకూ చదువుతున్న 18.50 లక్షల మంది చిన్నారులకు ప్రయోజనం కలుగుతుంది. ఈ పథకాన్ని మాజీ ముఖ్యమంత్రి కె.కామరాజ్ జయంతి రోజున విస్తరించడం ద్వారా ఆయనను గౌరవిస్తున్నట్లు స్టాలిన్ సోషల్ మీడియా పోస్టు ద్వారా తెలిపారు. సోమవారం రాష్ట్ర రవాణా సంస్థకు చెందిన 10 కొత్త బస్సులను ముఖ్యమంత్రి స్టాలిన్ జెండా ఊపి ప్రారంభించారు.



చిన్నారితో కలిసి అల్పాహారం చేస్తున్న సిఎం స్టాలిన్

అతిసారతో నాలుగేళ్ల బాలిక మృతి

ప్రజాశక్తి - మంత్రాలయం


జ్యోతి (ఫైల్‌ఫోటో)

కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం సుంకేశ్వరి గ్రామంలో అతిసారతో నాలుగేళ్ల బాలిక మృతి చెందారు. మరో ఇరవై మంది అస్వస్థతకు గురయ్యారు. గ్రామస్తుల వివరాల మేరకు..వారం రోజులుగా గ్రామంలోని పలువురు వాంతులు, విరేచనాలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజామున అంజలి, ఈరన్న దంపతుల కుమార్తె జ్యోతి (4) తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. స్థానిక ఆర్‌ఎంపి డాక్టర్ వద్ద ప్రాథమిక చికిత్స అనంతరం ఆదోనికి తీసుకువెళుతుండగా మార్గమధ్యలో మరణించారు. సుంకేశ్వరి గ్రామంలో అతిసార ప్రబలిన వార్తను ప్రసార మాధ్యమం ద్వారా తెలుసుకున్న మెడికల్ ఆఫీసర్ సురేష్, వైద్యాధికారి గోవిందమ్మ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య, ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, డిప్యూటీ డిఎంహెచ్‌ఒ బాలమురళి, తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి... గ్రామానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి వైద్యాధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నీటిని పరీక్షల నిమిత్తం ల్యాబ్ పంపించినట్లు గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎఇ వేదస్వరూప తెలిపారు. గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలని, దోమల వ్యాప్తిని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయ కార్యదర్శి చిరంజీవిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. సచివాలయ ఉద్యోగులు, విఆర్‌ఒ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అల్ట్రాటెక్ ఘటనలో మరో కార్మికుడు మరణం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట (ఎన్‌టిఆర్ జిల్లా)

ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామంలో అల్ట్రాటెక్ బాలాజీ సిమెంట్ కర్మాగారంలో ఈ నెల ఏడున జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరో కార్మికుడు మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య నాలుగుకు చేరింది. తాడేపల్లి మణిపాల్ హాస్పిటల్‌లో పల్నాడు జిల్లా మాచర్లకు చెందిన బొంత శ్రీమన్నారాయణ (50) గత వారం రోజులుగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. ఆయన కుటుంబానికి రూ.50 లక్షల చెక్కును మండల డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో అందజేశారు.

అత్యాచారాల నిరోధానికి చర్యలు

- నంద్యాల, విజయనగరం బాధితులకు ఆర్థికసాయం : హోంమంత్రి అనిత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అత్యాచారాల నిరోధానికి చర్యలు తీసుకోవడంతో పాటు నేరస్తులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సోమవారం లా అండ్ ఆర్డర్ అమలు, గంజాయి, చీప్ లిక్కర్‌ను అరికట్టే అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమీక్షలోని అంశాలను హోంమంత్రి మీడియాకు వెల్లడించారు. నంద్యాల జిల్లా ముచ్చుమర్రి అత్యాచార బాధితురాలి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థికసాయం, విజయనగరం జిల్లా అత్యాచార బాధిత పసికందుకు రూ.5 లక్షలను ఫిక్సిడ్ డిపాజిట్ రూపంలో సిఎం మంజూరు చేశారని, త్వరలోనే ఆ పరిహారాన్ని ఆ కుటుంబాలకు స్వయంగా అందజేస్తానని ఆమె తెలిపారు. ముచ్చుమర్రి బాలిక ఘటనపై ఇప్పటికే ముగ్గురు మైనర్లను అరెస్టు చేశామని, రోజుకో మాట మార్చడంతో బాలిక మృతదేహం ఆచూకీ ఇంకా లభించలేదన్నారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ బలగాలతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారని తెలిపారు. ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి దోషులకు శిక్షలు త్వరితగతిన పడేలా చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశించినట్లు మంత్రి పేర్కొన్నారు. పసికందు ఘటనపై జిల్లా ఎస్‌పితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నానని, మద్యం మత్తులో సంఘటన జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని అన్నారు. గంజాయి, నకిలీ మద్యానికి బానిసైన వారి కోసం డి ఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు.

1912కు ఫోన్ చేస్తే వ్యవసాయ విద్యుత్ కనెక్షన్

- ఎపిఇపిడిసిఎల్ సిఎండి

ప్రజాశక్తి - సీతమ్మధార (విశాఖపట్నం)

కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కావాల్సిన వారు టోల్ ఫ్రీ నంబర్ 1912కు ఫోన్ చేసి సర్వీసు పొందవచ్చని ఎపిఇపిడిసిఎల్ సిఎండి ఇమ్మడి పృథ్వీతేజ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఏలూరు సర్కిళ్ల పరిధిలోని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం మీ-సేవా కేంద్రాలు, గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతోందని పేర్కొన్నారు. ఆయా కార్యాలయాల్లో కొత్త వ్యవసాయ కనెక్షన్ల నమోదు సమయంలో పత్రాలను అప్‌లోడ్ చేసేటప్పుడు రైతులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను దృష్టిలో పెట్టుకొని రైతులు నేరుగా 1912కు ఫోన్ చేస్తే కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌ను పొందే నూతన రిజిస్ట్రేషన్ ప్రక్రియ విధానాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఫోన్ చేసే సమయంలో రైతులు తమ ఆధార్ నంబర్, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్, పట్టాదారు పాస్ బుక్ నంబర్, సర్వే నంబర్, వాల్టా సర్టిఫికెట్ నంబర్, కుల ధ్రువీకరణ పత్రం (ఎస్‌సి/ఎస్‌టి వినియోగదారులు) వంటి వివరాలను తెలియజేయాలని పేర్కొన్నారు.

దార్శనికుడు కెఎల్‌రావు

- మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో /విజయవాడ


డాక్టర్ కెఎల్‌రావు చిత్రపటానికి పూలమాల వేస్తున్న బాబూరావు, తదితరులు

డాక్టర్ కానూరు లక్ష్మణరావు (కెఎల్‌రావు) దార్శనికుడు అని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కొనియాడారు. విజయవాడలోని కెఎల్‌రావు ఘాట్ (దుర్గాఘాట్)లో జలవనరులశాఖ ఆధ్వర్యాన కెఎల్‌రావు 122వ జయంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతియేటా సర్ ఆర్థర్‌కాటన్, కెఎల్‌రావు,మోక్షగుండం విశ్వేశ్వరయ్య, శ్రీరాం కృష్ణయ్య జయంతిని నిర్వహిస్తామన్నారు. 50 ఏళ్ల క్రితమే నదుల అనుసంధానాన్ని ప్రతిపాదించిన దార్శనికుడు, తెలుగుజాతి గర్వించదగిన ఇంజినీరు కెఎల్‌రావు అని, ఆయన జయంతిని నిర్వహించడం మంచిపరిణామమన్నారు. గ్రావిటీ, ఆర్చి, కాంక్రీట్ డ్యాములు, రాతి ఆనకట్టలు, విద్యుదుత్పాదక కేంద్రాలు, పులిచింతల వంటి ఎన్నో బహుళార్థక సాధక ప్రాజెక్టుల నిర్మాణాలు ఎటువంటి విదేశీ నిపుణుల సహకారం లేకుండా రూపొందాయంటే కెఎల్‌రావు ఘనతేనని ఆయన సేవలను మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, అడ్వైజరు ఎం వెంకటేశ్వరరావు, ఇంజినీరు చీఫ్ అడ్మిన్ కె శ్రీనివాస్, హైడ్రాలజీ సిఇ కుమార్, మైనర్ ఇరిగేషన్ సిఇ సాయిరామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

సామాన్యులకూ శాస్త్ర, సాంకేతిక ఫలాలు
డాక్టర్ కెఎల్.రావు 122వ జయంతిలో బాబూరావు

శాస్త్ర, సాంకేతిక ఫలాలు సామాన్యులకు అందాలని డాక్టర్ కెఎల్.రావు నిరంతరం శ్రమించారని విజయవాడ నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు అన్నారు. సత్యనారాయణపురం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సత్యనారాయణపురం శివాజీ కేఫ్ సెంటర్‌లో డాక్టర్ కెఎల్‌రావు (కానూరి లక్ష్మణరావు) 122వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాబూరావు మాట్లాడుతూ... కృష్ణా జిల్లా కంకిపాడులో జన్మించి విజయవాడ పార్లమెంటు సభ్యులుగా, కేంద్ర మంత్రిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. డాక్టర్ కెఎల్.రావు స్ఫూర్తితో సామాన్యుల ప్రయోజనాలు నెరవేర్చే రీతిలో పోరాటాలు సాగించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన కుమార్తె డాక్టర్ సుజాతరావు, కుమారులు అశోక్ రావు, విజయరావు కృషిని అభినందించారు.



అత్యాచారాలపై షాక్ ట్రీట్మెంట్

- చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అత్యాచారాలపై ఇక నుండి తీవ్రంగా స్పందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. శ్వేతపత్రం విడుదల సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసగా జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే మనసు తరుక్కుపోతోందని, ఒకటికి రెండుసార్లు హెచ్చరించినా మార్పు రావడం లేదని, ఇక తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తు పదార్థాలు తీసుకుని చిన్న చిన్న పిల్లలపైనా అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, వారిని క్షమించేది లేదని అన్నారు. వారికి షాక్ ట్రీట్‌మెంట్ ఇస్తామని అన్నారు. ముచ్చుమర్రి బాధిత బాలిక కుటుంబానికి రూ.10 లక్షలు, విజయనగరంలో చిన్నారి కుటుంబానికి రూ.5 లక్షలు ప్రభుత్వం నుండి పరిహారం ఇస్తామని చెప్పారు. ఈ రెండు ఘటనలపై స్పెషల్ కోర్టు వేస్తామని వివరించారు. ఉన్మాదులపై గత ప్రభుత్వంలో చర్యలు లేక ఇలాంటి పరిస్థితులు వచ్చాయని పేర్కొన్నారు.

పదవి బాధ్యతే తప్ప అలంకారం కాకూడదు : పవన్ కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో



పదవి అనేది బాధ్యతే తప్ప అలంకారం కాకూడదని జనసేన అధ్యక్షులు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణను ఆపాలని ప్రధాన మంత్రి నరేంద్రమోడీని అడుగుతానని చెప్పారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో సోమవారం జనసేన నుంచి గెలిచిన ప్రజాప్రతినిధులకు పార్టీ అధ్యక్ష హోదాలో ఆయన ఆత్మీయ సత్కారం చేశారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజల కోసం ప్రధానిని మూడు అంశాల్లో స్పష్టత కోరుతానని అన్నారు. వీటిలో మొదటిది విశాఖ స్టీల్ ప్లాంట్ అంశమని చెప్పారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించవద్దని ప్రధాని అడుగుతానని చెప్పారు. అదే విధంగా విశాఖలో రైల్వేజోన్ ఏర్పాటుతో పాటు 20లక్షల మందికి ఉపాధి కల్పించే అంశాల గురించి కూడా ప్రధాని మోడీని కోరుతానని తెలిపారు. తాను ఇప్పటి వరకు మోడీని ఏమీ అడగలేదని చెప్పారు. ఎమ్మెల్యే, ఎంపిలతో పాటు పార్టీ నాయకులందరూ విషయ పరిజ్ఞానం పెంచుకోవడంపై దృష్టి పెట్టాలని సూచించారు. వైసిపి నాయకులు తమకు శత్రువులు కాదని వారిని రాజకీయ ప్రత్యర్థులుగానే చూద్దామని అన్నారు. అధికారిక కార్యక్రమాల్లో కుటుంబ సభ్యులు, వారసులను దూరంగా ఉంచాలని, అతిగా ఊహించుకుని ఇష్టానుసారం ప్రవర్తించే వారిపై క్రమశిక్షణా చర్యలు తప్పవని చెప్పారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో వారంలో ఒక రోజు పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపిలు ప్రజల నుంచి వచ్చే వినతులను స్వీకరించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయి నాయకులు కూడా ఆయా నియోజకవర్గాల్లో జనవాణి నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రాక్షస పాలన అంతం చేయడానికి ప్రజలు ఎంతో నిశ్శబ్దంగా, క్రమశిక్షణగా చేసిన ఓటు పోరాటం గొప్పదన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, అందరమూ సమిష్టిగా పనిచేసి ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు ఇవ్వాలని చెప్పారు. గత ప్రభుత్వ అరాచకపాలనపై ప్రజలంతా తిరగబడ్డారని, వైసిపి పాలనలో ప్రజలంతా భయం గుప్పెట్లో బతికారని అన్నారు. పొట్టి శ్రీరాములు, డొక్కా సీతమ్మ లాంటి మహనీయుల ప్రేరణతో తాను రాజకీయాలు మొదలు పెట్టానన్నారు. జనసేన నుంచి గెలిచిన ప్రజాప్రతినిధులు అధికార దుర్వినియోగం చేస్తే సహించనన్నారు. మహిళా నేతల్ని ఎవరైనా కించపరిచినట్లు మాట్లాడితే వారిపై క్రమశిక్షణా చర్యలు ఉంటాయన్నారు, నామినేటెడ్ పదవుల విషయంలో ప్రభుత్వంలో ఉన్న వాటికి అనుగుణంగా కూటమి పార్టీల మధ్య పంపకాలు ఉంటాయన్నారు. శాంతి భద్రతల విషయంలో ఎవరూ రాజీపడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో 20మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపిలు, ఒక ఎమ్మెల్సీ పాల్గొన్నారు.

పరిశ్రమల పురోగతికి కృషి : మంత్రి కొండపల్లి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖల్లో అమలు చేస్తున్న పథకాలను విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలని సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. సచివాలయంలో ఎంఎస్‌ఎంఇ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సిఇఒ ఆదర్శ రాజేంద్రన్‌తో కలిసి పిఎంఇజిపి ప్రోగ్రామ్, క్రెడిట్ గ్యారెంటీ పథకం, ఎంఎస్‌ఎంఇ టెక్నాలజీ సెంటర్స్, పిఎం విశ్వకర్మ, ఎంఎస్‌ఎంఇ పార్కుల పురోగతిపై మంత్రి సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా పథకాల అమలు తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాల గురించి నివేదిక రూపంలో ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జి సుదర్శనబాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు ఎం శ్రీనివాసులురెడ్డి, అసిస్టెంట్ డైరెక్టరు ఎంఎస్‌ఎంఇ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

35,576 కోట్ల భూఅక్రమాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

భూ కుంభకోణాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడుదల చేసిన శ్వేతపత్రంలో భూ అక్రమాల విలువను ప్రకటించారు. ఒక్క విశాఖపట్నంలోనే రూ.4,469 కోట్ల రూపాయల అక్రమాలు జరిగినట్లు పేర్కొన్నారు. ప్రకాశం జిల్లాలో రూ.101 కోట్లు, తిరుపతిలో రూ.270 కోట్లు, చిత్తూరులో రూ.99 కోట్లు కుంభకోణం జరిగినట్లు ప్రకటించారు. దీంతోపాటు ఇళ్ల స్థలాల కోసం సేకరించిన భూముల్లో రూ.2,850 కోట్ల కుంభకోణం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. వైసిపి కార్యాలయాలకు కేటాయించిన భూముల విలువ రూ.300 కోట్లని తేల్చారు. అనర్హులకు హక్కులు కల్పించిన భూముల విలువ రూ.14,831 కోట్లని, అక్రమంగా స్వాధీనం చేసుకున్న చుక్కల భూముల విలువ రూ.6,189 కోట్లని తేల్చారు. రెగ్యులరైజ్ చేయించుకున్న షరతులుగల పట్టా భూముల విలువ రూ.1,002 కోట్లు, ఇనామ్ భూములు రూ.4,165 కోట్ల విలువైన భూములు కాజేశారని పేర్కొన్నారు. ఇంత పెద్దమొత్తంలో భూ దోపిడీ గతంలో ఎప్పుడూ జరగలేదని శ్వేతపత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రకటించినవి ప్రాథమిక అంచనాలేనని, వీటి విలువ ఇంకా ఎక్కువ ఉండొచ్చన్నారు. భవిష్యత్తులో ఇలా జరగకుండా భూ యజమానులకు రక్షణ కల్పించేందుకు అవసరమైన చట్టాలు తీసుకొస్తామని తెలిపారు.

శ్వేతపత్రంలో సిఎం ప్రకటన

వైసిపి లీడర్లకు 13,081 ఎకరాలు కేటాయింపు

రాష్ట్రంలో గత ఐదేళ్లలో వైసిపి నాయకులకు రూ.1300 కోట్ల విలువైన 13081 ఎకరాలు కేటాయించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన శ్వేతపత్రంలో పేర్కొన్నారు. వైఎస్‌ఆర్ జిల్లాలో 3,357 మందికి 5,796.54 ఎకరాలు, కర్నూలు జిల్లాలో 856 మందికి 1,145 ఎకరాలు, అనంతపురంలో 3,471 మందికి 5,554 ఎకరాలు కేటాయించినట్లు తెలిపారు. అన్నమయ్య జిల్లాలో 84 మందికి 10,315 ఎకరాలు, నంధ్యాల జిల్లాలో 318 మందికి 483.2 ఎకరాలు కేటాయించినట్లు వివరించారు. ఈ దోపిడీ కూడా ఒక క్రమపద్ధతిలో చేశారని తెలిపారు. తొలుత వైసిపి చెందిన లీడర్లు ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు కేటాయించిన ఎసైన్డ్ భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసేవారని, అనంతరం అధికారులను బెదిరించి ఫ్రీహోల్డ్ పద్ధతిలో రెగ్యులరైజ్ చేయించుకున్నారని వివరించారు. రికార్డుల్లో కేటాయింపుదారుడు ఉన్నప్పటికీ భూమి బదిలీ జరిగిపోయేదని పేర్కొన్నారు. అలాగే భూములు కబ్జా చేసిన తరువాత ఎటువంటి విచారణా లేకుండానే వారికి ఫ్రీ హోల్డ్ పద్ధతిలో ఇచ్చేశారని వివరించారు. వీటన్నిటినీ భూమి బదలాయింపు నిషేధ చట్టాన్ని ఉల్లంఘించారని పేర్కొన్నారు.

నిందల పత్రం : మేరుగ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేసింది శ్వేతపత్రం కాదని, అబద్ధాలతో కూడిన నిందల పత్రం అని మాజీ మంత్రి మేరుగ నాగార్జున విమర్శించారు. వైసిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

శ్వేతపత్రంలో చంద్రబాబు మాట్లాడిన ప్రతి అంశం వారికి సంబంధించినవే ఉన్నాయని అన్నారు. విడుదల చేస్తున్న శ్వేతపత్రాల్లో ఒక్క ఆధారాన్ని కూడా చూపలేకపోయారని పేర్కొన్నారు. విశాఖపట్నం దసపల్లా భూముల్లో ఏదో జరిగిందన్నట్లు నిరంతరం దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ భూములు ప్రభుత్వానివి కాదని సుప్రీంకోర్టే చెప్పిందని తెలిపారు. భూ కబ్జాలు అని పదేపదే ఆరోపణలు చేస్తున్న చంద్రబాబు తన హయాంలో ఎంవిఎస్ మూర్తికి చెందిన గీతం కాలేజ్ 38 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకుందని ఆరోపించారు. ఈ భూములపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

నేడు ఢిల్లీకి సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం ఢిల్లీ వెళ్లనున్నారు. సచివాలయంలో మంత్రివర్గ సమావేశం అనంతరం గన్నవరం విమానాశ్రయానికి హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లనున్నారు. మంగళవారం రాత్రి అక్కడే ఆయన బస చేయనున్నారు. బుధవారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో పాటు పలువురిని కలిసి విభజన అంశాలపై చర్చిస్తారని సమాచారం. ఈ నెల 22 నుంచి పార్లమెంటు సమావేశాలు జరగనున్న విషయం తెలిసిందే. రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇతర అంశాలపై వివిధ కేంద్ర మంత్రులను కలుస్తారని తెలుస్తోంది.

ముసురు వాతావరణం

- ఉదయం నుంచి సాయంకాలం వరకూ జల్లులు

ప్రజాశక్తి - యంత్రాంగం

అల్పపీడన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. ఆకాశం మేఘావృతమై సోమవారం ఉదయం నుంచి సాయంకాలం వరకూ జల్లులు పడుతూనే ఉన్నాయి. వాహనదారులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రహదారులపైకి డ్రైనేజీ నీరు చేరడంతో పాదాచారులు ఇబ్బందులకు గురయ్యారు. ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలంలో జోరు వానకు జనజీవనం స్తంభించడంతో పాటు మండలంలోని పలు పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం పడడంతో ప్రధాన రహదారులతో పాటు గ్రామాల్లోని అంతర్గత రోడ్లపై నీరు నిలిచి వాహనదారులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. పల్లపు ప్రాంతాల్లోని కాలనీల్లోకి వర్షపు నీరు చేరడంతో కాలనీవాసులు అసౌకర్యానికి లోనయ్యారు. మండవల్లిలో మోస్తరు వర్షం కురిసింది. అల్లూరి జిల్లాలో పలుచోట్ల వానలు పడ్డాయి విఆర్.పురం మండలంలో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. అన్నవరం వాగు పొంగడంతో వంతెన పై నుంచి వరద నీరు పొంగి ప్రవహిస్తోంది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జి.మాడుగుల మండలం లువాసింగి గ్రామంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జర్ర సూరిబాబుకు చెందిన పెంకుటిల్లు గోడ కూలిపోయింది. ఘటన సమయంలో ఇంటి వద్ద ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అనకాపల్లి జిల్లా కశింకోటలో చిరుజల్లులు కురిశాయి. తాళ్లపాలెం వారపు సంతకు ఆటంకం ఏర్పడింది. విశాఖలో ముసురు వాతావరణం అలుముకుంది.

చిత్తూరు జిల్లాలోని 26 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. గుంటూరు జిల్లా తుళ్లూరు, మంగళగిరి ప్రాంతంలో భారీ వర్షం కురిసింది. పల్నాడులోని పలు మండలాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. కర్నూలు జిల్లావ్యాప్తంగా జల్లులు పడ్డాయి. విజయవాడలో ఉదయం నుంచి సాయంకాలం వరకూ మోస్తరు వర్షం పడింది.

జౌళి పరిశ్రమకు ప్రోత్సాహకాలు

- మంత్రి సవిత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని జౌళి పరిశ్రమకు ప్రోత్సాహకాల చెల్లింపు విషయాన్ని పరిశీలిస్తామని చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్ సవిత వెల్లడించారు. సోమవారం సచివాలయంలో జౌళి పరిశ్రమల ప్రతినిధులతో పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను పరిష్కరించేందుకు చేపట్టాల్సిన చర్యలపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి సూక్ష్మస్థాయి నుంచి చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పత్తి ఉత్పత్తి, కాలుష్యం నుంచి స్పిన్నింగ్, నేయడం, వస్త్రాలుగా రూపొందించే దశ వరకు ఉన్న పలు సమస్యలను ఆమె గుర్తించినట్లు తెలిపారు. వాటి పరిష్కారానికి ప్రభుత్వ పరంగా సాధ్యమైనంత మేర చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహకాలను కూడా చెల్లించే అంశంపై దృష్టి సారించామన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మరింత మెరుగుపరిచే అంశంపై సిఎం ఎంతో నిబద్ధతో ఉన్నారని, జౌళి పరిశ్రమ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు పరిశ్రమల ప్రతినిధులతో కలిసి పనిచేస్తామన్నారు. స్పిన్నింగ్ మిల్లులకు లూజ్ కండీషన్‌లో తీసుకొచ్చే పత్తిని మాత్రమే కొనుగోలు చేసేందుకు కాటన్ అసోసియేషన్ అంగీకరించిందన్నారు. ప్లాస్టిక్ సంచుల్లో తీసుకొచ్చే పత్తిని కొనుగోలు చేస్తే ఫెనాల్టీ విధించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పత్తి ఉత్పత్తి, నాణ్యత, కాలుష్య సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు వ్యవసాయశాఖ మంత్రితో కలిసి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులతో త్వరలోనే సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో చేనేత, జౌళిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె సునీత, ఆంధ్రప్రదేశ్ టెక్స్‌టైల్స్ మిల్స్ అసోసియేషన్, జిన్నింగ్ అండ్ కాటన్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

జిఓ 36 లోపాలమయం

- మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మున్సిపల్ రంగంలోని యుజిడి కార్మికులకు జిఓ 36లోని లోపాలను సరిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కోరింది. ఈ మేరకు మున్సిపల్‌శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎకె సింఘాల్‌ను ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె నాగభూషణ, కె ఉమామహేశ్వరరావు సచివాలయంలో సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ రంగంలో పనిచేసే యుజిడి కార్మికులకు హైలీ స్కిల్డ్ జీతం చెల్లించాలన్నారు. గతేడాది నిర్వహించిన సమ్మె వల్ల యుజిడి కార్మికులు, డ్రైవర్లకు రూ.24,500లుగా జీతాలు నిర్ణయిస్తూ జిఓ 36 విడుదల చేశారని పేర్కొన్నారు. విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో పనిచేస్తున్న అత్యధిక మంది యుజిడి కార్మికులకు ఈ వేతనం చెల్లించడం లేదని వివరించారు. తక్షణమే స్పందించి ఈ వేతనం చెల్లించేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

బేవరేజెస్ హమాలీ కూలి రేట్లు పెంపు

- మంత్రికి ఎపిబిసిఎల్, ఐఎంఎఫ్‌ఎల్ డిపోస్ హమాలీ యూనియన్ విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మద్యం డిపోల్లో పనిచేస్తున్న హమాలీలకు ఎగుమతి కూలి రేట్లు పెంచాలని ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు ఎపిబిసిఎల్, ఐఎంఎఫ్‌ఎల్ డిపోస్ హమాలీ యూనియన్ సోమవారం వినతిపత్రం అందజేసింది. గతంలో జరిగిన ఎగుమతి కూలిరేట్ల ఒప్పందం 2023 అక్టోబర్‌తో ముగిసిందని యూనియన్ నాయకులు సచివాలయంలో మంత్రిని కలిసి వివరించారు. కొత్త రేట్లపై గత ప్రభుత్వ అధికారులకు వినతిపత్రాలు అందించినా స్పందన లేదని పేర్కొన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఎగుమతి రేట్లను మద్యం రవాణా కాంట్రాక్టరు నుంచి చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదే అంశంపై ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనాను కూడా కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్‌వి సుబ్బారెడ్డి, ఎం మదన్‌మోహన్, గౌరవ అధ్యక్షులు కె ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఎన్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

- ఐ అండ్ పిఆర్ డైరెక్టర్‌కు జర్నలిస్టు సంఘాల వినతి

ప్రజాశక్తి- విజయవాడ

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఐ అండ్ పిఆర్ డైరెక్టర్ హిమాన్షు శుక్లాను జర్నలిస్టు సంఘాల నాయకులు కోరారు. సోమవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనను జర్నలిస్టు సంఘాల నాయకులు వేర్వేరుగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రాలు అందజేశారు. నిబంధనలను సడలించి అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, హెల్త్ కార్డులను సకాలంలో రెన్యువల్ చేయాలని, చిన్న పత్రికల విషయంలో జిఎస్‌టి మినహాయింపు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, అధ్యక్షులు ఎస్.వెంకట్రావు కోరారు. జర్నలిస్టులకు పెన్షన్ విధానాన్ని అమల్లోకి తేవాలని, అక్రిడిటేషన్ కమిటీలో ఫెడరేషన్‌కు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అర్హులై ఉండి దరఖాస్తు చేసుకోని వారికి కూడా అవకాశం కల్పించాలని, జర్నలిస్టులకు ఏటా అవార్డులను ప్రకటించాలని కోరారు. వీరితో పాటు డైరెక్టర్‌ను కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఎపిబిజెఎ) రాష్ట్ర కన్వీనర్ వి.శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు కలిమిశ్రీ, కార్యదర్శి ఎం.బి.నాథన్ తదితరులు ఉన్నారు. సమస్యల పరిష్కారానికి తప్పనిసరిగా కృషి చేస్తానని శుక్లా హామీ ఇచ్చారు. కొత్తగా బాధ్యతలు తీసుకున్నందున కొంత సమయం కావాలన్నారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర నాయకత్వ బృందం హిమాన్షు శుక్లాను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో సత్కరించింది. గత ప్రభుత్వ హయాంలో జారీ చేసిన అక్రిడిటేషన్ జిఒను రద్దు చేయాలని, నిబంధనలు సరళతరం చేసి వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వైవి.సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఐజెయు జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ తదితరులు కోరారు.

27న సిఎస్‌ల భేటీ

- కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జాతీయ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల సమావేశం ఈ నెల 27న జరగనుందని కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ వెల్లడించారు. ఈ సమావేశం అనంతరం నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ 9వ సమావేశం జరగనుందని తెలిపారు. వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో ఢిల్లీ నుంచి సోమవారం ఆయన వీడియో సమావేశం నిర్వహించారు. సమావేశాలు జరిగే ప్రదేశం, ఎన్ని రోజులు అనే వివరాలు త్వరలో తెలియజేస్తామన్నారు. వీటి నిర్వహణకు సంబంధించి ఇప్పటి నుంచే సన్నాహక ఏర్పాట్లు ప్రారంభించాల్సి ఉంటుందని చెప్పారు. 2047 నాటికి భారతదేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యాల్లో భాగంగా ఈ సమావేశాలు జరగనున్నాయని తెలిపారు. గత డిసెంబర్‌లో జరిగిన 3వ జాతీయ సిఎస్‌ల సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యల నివేదికలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, ఇంధన, మున్సిపల్ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కె విజయానంద్, అనిల్‌కుమార్ సింఘాల్, ప్రణాళికశాఖ ముఖ్యకార్యదర్శి పియూష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బలవంతపు రుణ రికవరీలు తగవు : కెవిపిఎస్


ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందిన లబ్ధిదారుల జాబితా నుంచి బలవంతంగా రుణాలు వసూలు చేయాలని కార్పొరేషన్ ఎమ్‌డి ఇచ్చిన పిలుపును వెంటనే వెనక్కి తీసుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓ నల్లప్ప, అండ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నూతనంగా ఏర్పడిన టిడిపి ప్రభుత్వం రుణాల వసూళ్ల పేరుతో దళితులను ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. దళిత, గిరిజనులకు ఇచ్చిన రుణాలపై రాష్ట్ర ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానాన్ని తీసుకుని అధికారులకు స్పష్టమైన ఉత్తర్వులివ్వాలన్నారు. బలవంతపు రుణ వసూళ్లను నిలుపుదల చేయని పక్షంలో లబ్ధిదారులను సమీకరణ చేసి ఆందోళన చేస్తామన్నారు.

పటిష్టంగా బిసి స్టడీ సర్కిళ్లు

- మంత్రి సవితకు ఎమ్మెల్సీ కెఎస్ వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



రాష్ట్రంలో పనిచేస్తున్న మహాత్మ జ్యోతిరావు పూలే బిసి స్టడీ సర్కిళ్లను పటిష్టపరచాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. బిసి సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవితను సచివాలయంలో సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. సివిల్స్ సహా అన్ని పోటీ పరీక్షలకు సంబంధించి నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వాలని కోరారు. స్టడీ సర్కిళ్లకు శాశ్వత భవనాలు నిర్మించాలని కోరారు.

గ్యారంటీలపై దాపరికం

- 14 నెలలుగా వివరాల గోప్యత
- ఆర్థిక శాఖపై కాగ్ అసంతృప్తి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఆర్థిక వ్యవహారాలపై ఇంకా దాపరికం కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా గ్యారంటీలు, ప్రభుత్వం తీసుకుంటున్న రుణాలపై కాగ్ అధికారులు ఎన్నిసార్లు అడిగినా రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన కనిపించడం లేదు. ప్రతి నెలా ఇవే అంశాలపై కాగ్ నుంచి అనేక లేఖలు రాష్ట్ర ఆర్థికశాఖకు వస్తున్నప్పటికీ సమాధానం మాత్రం ఇవ్వడం లేదు. తాజాగా కాగ్ నుండి మరో లేఖ అందినట్లు సమాచారం. పదేపదే అడిగినా ఆర్థికశాఖ అధికారుల తీరు మారకపోవడం పట్ల కాగ్ ఈ లేఖలో అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రభుత్వ రంగ సంస్థలు తీసుకునే రుణాలు ఇచ్చే గ్యారంటీల వివరాలు గత ఏడాది మే నెల నుంచి రాలేదని కాగ్ చెబుతోంది. అంటే దాదాపు 14 నెలల నుంచి ఈ వివరాలను రాష్ట్ర ఆర్థికశాఖ గోప్యంగానే ఉంచినట్లు కనిపిస్తోంది. సంస్థల పేరుమీద తీసుకునే రుణాలను ఆ సంస్థల అవసరాలకు కాకుండా ఇతర అవసరాలకు వినియోగించడం వల్ల ఆ వివరాలను బాహాటంగా చెప్పలేకపోతున్నట్లు అధికారులు లోపాయికారీగా అంగీకరిస్తున్నారు. వాస్తవానికి తమ సంస్థ పేరున ఎంత రుణాలు ఉన్నాయి, ఎంత వాయిదాలు చెల్లించాల్సి ఉంది, వాటికి చెల్లించాల్సిన వడ్డీల వివరాలు ఏమిటన్నది ఆ సంస్థల అధికారులకే తెలియని పరిస్థితి నెలకొంది.రాష్ట్ర ప్రభుత్వం నేరుగా తీసుకునే రుణాల వివరాలు కూడా గోప్యంగానే ఉంటున్నాయని కాగ్ పేర్కొంది. రిజర్వ్‌బ్యాంకు నిర్వహించే సెక్యూరిటీ వేలం ద్వారా తీసుకునే బహిరంగ మార్కెట్ రుణాల వివరాలు మాత్రం బహిరంగంగానే ఉంటాయి. కానీ వివిధ పథకాలకు, కార్యక్రమాలకు తీసుకునే రుణాల వివరాలు మాత్రం ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొంటోంది. ఈ వివరాలను కూడా కేంద్రానికి, కాగ్‌కు చెప్పాల్సి ఉన్నప్పటికీ ఆ మేరకు ఆర్థికశాఖ అధికారులు స్పందించడం లేదన్న విమర్శలు గత కొన్నేళ్లుగా వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే కాగ్ అధికారులు మరోసారి రాష్ట్ర

నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు : విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇటువంటివారి కుట్రలకు చట్ట పరిధిలోనే గట్టి బుద్ధి చెబుతానని వైసిపి రాజ్యసభ సభ్యులు వి విజయసాయిరెడ్డి అన్నారు. తన ప్రతిష్టను దిగజార్చాలని చూసే వారిని ఊరికే వదిలిపెట్టనని హెచ్చరించారు. ఓ మహిళా అధికారితో వివాహేతర సంబంధం ఉందని ఆరోపణల నేపథ్యంలో సోమవారం విశాఖలో ఓ హోటల్లో మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్తో కలిసి నిర్వహించిన సమావేశంలో విజయసాయిరెడ్డి మాట్లాడారు. తనపైన, గిరిజన మహిళా అధికారిపైనా అసభ్యకర రీతిలో ట్రోల్ చేసిన యూట్యూబ్ ఛానెల్స్, టివి ఛానెల్స్పై మానవ హక్కుల వేదిక, ట్రైబల్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎస్టి కమిషన్, ప్రెస్ కౌన్సిల్, ట్రైబల్ కమిషన్లకు ఫిర్యాదులు చేస్తానని, పార్లమెంట్లో ప్రివిలేజ్ మోషన్ ఇస్తానని, ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెడతానని చెప్పారు. రాష్ట్రంలో నెల రోజుల వ్యవధిలో టిడిపి కూటమి ప్రభుత్వం అరాచక, విధ్వంసక పాలనతో వైసిపికి చెందిన వారిపై దాడులు చేస్తోందన్నారు. దీంతో నేతలు, కార్యకర్తలు చాలా జిల్లాల నుంచి బయటకు వెళ్లిపోవాల్సి వచ్చిందని చెప్పారు.

శ్రీవారి సర్వదర్శనానికి 20 గంటలు

ప్రజాశక్తి- తిరుమల

తిరుమల శ్రీవారి సర్వదర్శనానికి దాదాపు 20 గంటల సమయం పడుతుండగా, టైమ్ స్లాట్ దర్శనానికి 14 కంపార్ట్ మెంట్లలో వేచి ఉన్న యాత్రికులకు ఐదు గంటల సమయం పడుతోంది.

పసికందుపై లైంగిక దాడికి పాల్పడిన
నిందితుడ్ని కఠినంగా శిక్షించాలి

పలుచోట్ల నిరసనలు



కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల నాయకులు, మహిళలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్, కోట /గజపతినగరం

విజయనగరం జిల్లా రామభద్రపురం మండలం జిలకవలస గ్రామంలో ఆరు నెలల పసికందుపై లైంగికదాడికి పాల్పడిన బోయిన ఎర్రంనాయుడను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యాన విజయనగరం జిల్లా కలెక్టరేట్ వద్ద, గజపతినగరం, రామభద్రపురంలో సోమవారం నిరసన తెలిపారు. కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనలో పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి శంకరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి రాము, ఐద్వా నాయకులు వి లక్ష్మి, శ్రామిక మహిళా సంఘం నాయకులు బి సుధారాణి మాట్లాడుతూ పసిపిల్లల నుండి వృద్ధుల వరకు అత్యాచారాలు, హత్యలు గత కొంతకాలంగా ఎక్కువవుతున్నాయని అన్నారు. మహిళా రక్షణ చట్టాలపై ప్రభుత్వం దృష్టి పెట్టి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పసికందులను సైతం వదిలిపెట్టని దుర్మార్గుల మనసు మార్చాలని కోరుతూ గజపతినగరంలో గాంధీ విగ్రహానికి సిఐటియు, ఐద్వా ఆధ్వర్యాన వినతిపత్రం అందజేశారు. మానవులు మృగాలుగా మారుతున్నారని, చట్టాలు కాగితాలకే పరిమితం చేస్తూ ప్రభుత్వాలు స్వాతంత్ర్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి వి లక్ష్మి, ఐద్వా నాయకులు ఆర్ హరిక్రష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

సభ్య సమాజం సిగ్గుపడే ఘటన : ఎస్టి కమిషన్ చైర్మన్

పసికందుపై లైంగిక దాడితో సభ్య సమాజం సిగ్గుపడుతోందని, నేరస్తుడిని వెంటనే పట్టుకున్నప్పటికీ శిక్షలు కఠినంగా ఉండాలని, అప్పుడే ఇలాంటి చర్యలు చేసేవారికి భయం కలుగుతుందని ఎస్టి కమిషన్ చైర్మన్ శంకర రావు అన్నారు. పోక్సో చట్టం కింద గత ఏడాది 34 వేల కేసులు నమోదు కాగా ఇంకా 1,30,000 కేసులు కోర్టుల్లో పెండింగ్ ఉన్నాయని పేర్కొన్నారు. ఇటువంటి కేసుల విషయంలో సత్వర తీర్పులు, శిక్షలు అమలు చేసేలా పోలీసులు, న్యాయస్థానాలు సహకరించాలని కోరారు. రామభద్రపురంలో లైంగిక దాడికి గురై స్థానిక ఘోష ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని శంకరరావు, జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సోమవారం పరామర్శించారు. పసికందు ఆరోగ్యం గురించి డాక్టర్లను అడిగి తెలుసు కున్నారు. పాప ఆరోగ్యంగా ఉందని, డిశ్చార్జి చేస్తున్నామని వైద్యులు తెలిపారు. చిన్నారి పూర్తిగా కోలుకున్నంత వరకు ఐసిడిఎస్ శాఖ నుంచి పర్యవేక్షించాలని శంకరరావు సూచించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. లైంగిక దాడికి గురైన బాలిక కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని ఎస్టి కమిషన్ తరపున ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్నట్లు తెలిపారు. జెడ్పి చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ నుంచి ఆర్థిక భరోసా అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల చైర్మన్ కేసలి అప్పారావు, ఐసిడిఎస్ పిడి శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఐదుసార్లు గాల్లో చక్కర్లు కొట్టిన విమానం

ప్రజాశక్తి-గన్నవరం : హైదరాబాదు నుండి గన్నవరం ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ విమాన సర్వీసు సోమవారం విజిబులిటీ లేని కారణంగా కృష్ణాజిల్లా గన్నవరంలో గాల్లోనే ఐదు సార్లు చక్కర్లు కొట్టింది. మధ్యాహ్నం 12.18 గంటలకు హైదరాబాదు నుంచి బయలుదేరిన విమానం గన్నవరం రాగా, భారీ వర్షం వల్ల విజిబులిటీ లేకపోవడంతో విమానం దిగేందుకు అనుమతి ఇవ్వలేదు. తిరిగి హైదరాబాద్కు విమానం వెళ్లిపోయింది. తిరిగి మధ్యాహ్నం 3.40 గంటలకు హైదరాబాదు నుంచి బయలుదేరి గన్నవరంలో ల్యాండ్ అయ్యింది.

డిపాజిట్ల సొమ్ము చెల్లించాల్సిందే !

- కలెక్టరేట్ల వద్ద సహారా బాధితుల ధర్నా



పార్వతీపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న సహారా బాధితులు, సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్/ పార్వతీపురం రూరల్

సహారా ఇండియా కంపెనీ ఏజెంట్లకు, ఖాతాదారులకు తక్షణం డిపాజిట్ల సొమ్ము చెల్లించాలని డిమాండ్ చేస్తూ విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టరేట్ల వద్ద బాధితులు ధర్నా చేశారు. పార్వతీపురంలో ఆర్టిసి కాంప్లెక్సు నుంచి కలెక్టరేట్ వరకు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.శంకర్రావు, కె.సురేష్, ఉపాధ్యక్షులు తమ్మినేని సూర్యనారాయణ, పార్వతీపురం జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మన్మధరావు, జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు మాట్లాడారు. 2009-10లో మొదలైన సహారా రియల్ ఎస్టేట్ కార్పొరేషన్, హౌసింగ్ కార్పొరేషన్ బాండ్లకు వ్యతిరేకంగా అక్రమ వసూలు చేశారని, వారిపై కేసు నమోదైందని, ఈ మేరకు 2012లో పది శాతం వడ్డీతో కలిపి ఖాతాదారులకు తిరిగి డబ్బులు చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని పేర్కొన్నారు. 2018లో క్యూ షాప్ బాండ్స్ డబ్బులు ఇస్తామని చెప్పి వాటిని సహారా క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీని స్టార్స్ మల్టీ పర్పస్ కో-ఆపరేటివ్ సొసైటీకి డబ్బులు మళ్లించిందని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సిఆర్సిఎస్ పోర్టల్ ద్వారా దేశంలోని ఖాతాదారులకు డబ్బులు చెల్లిస్తామని 2023 జూలై 18న కేంద్ర మంత్రి అమిత్ షా చెప్పారని గుర్తు చేశారు. అయితే నేటికీ ఖాతాదారుల అకౌంట్లో డబ్బులు వేయలేదని, ప్రభుత్వం స్పందించి ఖాతాదారుల అకౌంట్ లో సహారా ఇండియా సంస్థ డబ్బులు జమ చేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

జగన్పై దాడి కేసులో శ్రీను బెయిల్ రద్దుకు సుప్రీం నిరాకరణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డిపై దాడి కేసులో నిందితుడు శ్రీనివాసరావు బెయిల్ను రద్దు చేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. రాష్ట్ర హైకోర్టు మంజూరు చేసిన బెయిల్ ఉత్తర్వులపై జోక్యానికి అత్యున్నత న్యాయస్థానం అంగీకరించలేదు. 2019 ఎన్నికలకు ముందు విశాఖపట్నం విమానాశ్రయంలో అప్పటి ప్రతిపక్ష నేత జగన్పై దాడికి పాల్పడ్డాడనే కేసులో శ్రీనివాసరావును ఎన్ఐఎ అరెస్టు చేసింది. సుమారు ఐదేళ్లు జైల్లో ఉన్న శ్రీనివాసరావుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీన్ని రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టును ఎన్ఐఎ ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం బెయిల్ రద్దుకు నిరాకరించింది.

16 నెలల గరిష్టానికి టోకు ధరలు

జూన్లో 3.36 శాతానికి డబ్ల్యుపిఐ



న్యూఢిల్లీ : దేశంలో నిత్యావసరాల ధరలు రాకెత్తుతున్నాయి. సామాన్యులకు అందుబాటులో లేకుండా ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రస్తుత ఏడాది జూన్లోనూ టోకు ద్రవ్యోల్బణం సూచీ (డబ్ల్యుపిఐ) 3.36 శాతానికి ఎగిసి 16 నెలల గరిష్ట స్థాయికి చేరింది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సోమవారం విడుదల చేసిన గణంకాల ప్రకారం.. 2024 మేలో హోల్ సేల్ ద్రవ్యోల్బణ సూచీ 2.61 శాతం, ఏప్రిల్లో 1.26 శాతంగా నమోదయ్యింది. వరుసగా ఏడు నెలల పాటు తగ్గిన సూచీ ఆ తర్వాత మేలో టోకు ధరల ద్రవ్యోల్బణం పెరిగిందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆహార వస్తువులు, ఆహార పదార్థాల తయారీ, ముడి పెట్రోలియం, సహజ వాయువు, ఖనిజ చమురులు, ఇతర ఉత్పత్తి వస్తువుల ధరలు పెరగడంతో టోకు ద్రవ్యోల్బణంలో పెరుగుదల కన్పించింది.

ఆహార ధరల ద్రవ్యోల్బణ రేటు ఏప్రిల్లో 5.52 శాతం, మేలో 7.40 శాతం ఉండగా జూన్లో 8.7 శాతానికి పెరిగింది. అన్ని ప్రధాన వస్తువులతో పోలిస్తే ఇదే అత్యధికం. తయారీ ఉత్పత్తుల ధరలు కూడా మేతో పోలిస్తే జూన్లో రెట్టింపు అయ్యాయి. మేలో వీటి ధరలు 0.64 శాతం ఉంటే జూన్లో 1.43 శాతానికి చేరాయి. ఇంధనం, విద్యుత్కు సంబంధించిన ద్రవ్యోల్బణ రేటు 1.35 శాతం నుంచి 1.03 శాతానికి తగ్గింది. ఆహారధాన్యాలు, వరి, గోధుమ, పప్పులు, కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు, మాంసం, చేపలు వంటి ఆహార వస్తువులు సహా ప్రజలకు అవసరమైన వస్తువుల ద్రవ్యోల్బణ రేటు మేలో 7.20 శాతం ఉండగా జూన్ నాటికి 8.80 శాతానికి పెరిగింది. ఇదే సమయంలో కూరగాయల టోకు ధరల్లో ద్రవ్యోల్బణం కూడా 32.42 శాతం నుంచి 38.76 శాతానికి పెరిగింది. పండ్ల ధరల్లో ద్రవ్యోల్బణం 5.81 శాతం నుంచి 10.14 శాతానికి ఎగిసింది. అహారోత్పత్తుల ధరలు ఎగిసిపడటంతో ప్రస్తుత ఏడాది జూన్లో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ 5.9 శాతానికి చేరిన విషయం తెలిసిందే. ఇంతక్రితం నెలలో ఇది 5.4 శాతంగా చోటు చేసుకుంది. గత ఐదు నెలల్లో రిటైల్ ద్రవ్యోల్బణం ఈ స్థాయిలో పెరగడం ఇదే తొలిసారి.

ఎస్ఎస్ఎ ఉద్యోగులకు జీతాలివ్వాలి : టిఎన్యుఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమగ్రశిక్షాలోని కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం (టిఎన్యుఎస్) కోరింది. ఈ మేరకు ఆ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మన్నం శ్రీనివాస్, రామిశెట్టి వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సమగ్రశిక్షాలో కాంట్రాక్టు ఉద్యోగులకు, పార్ట్టైం ఇన్స్ట్రక్టర్లకు, మండల విద్యావనరుల కేంద్రాల్లో ఉన్న డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సిఆర్పిలకు నాలుగు నెలల నుంచి జీతాలు వేయలేదని పేర్కొన్నారు. పెండింగ్ వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్బిఐ రుణాలు భారం

- వడ్డీ రేట్ల పెంపు

ముంబయి : దిగ్గజ విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) రుణాలు మరింత భారం కానున్నాయి. సోమవారం నుంచి వడ్డీ రేట్లను పెంచుతూ ఆ బ్యాంక్ నిర్ణయం తీసుకుంది. కొన్ని కాలపరిమితులపై మార్జినల్ కాస్ట్ లెండింగ్ రేటు (ఎంసిఎల్ఆర్)ను 10 బేసిస్ పాయింట్లు లేదా 0.10 శాతం వరకు పెంచింది. ఏడాది కాలవ్యవధి గల ఎంసిఎల్ఆర్ను 8.75 శాతం నుంచి 8.85 శాతానికి చేర్చింది. ఆరు నెలల కాల వ్యవధికి 8.65 శాతం నుంచి 8.75 శాతానికి, రెండేళ్లకు 8.85 శాతం నుంచి 8.95 శాతానికి పెంచింది. మూడేళ్ల కాలపరిమితి ఎంసిఎల్ఆర్ను 8.95 శాతం నుంచి 9 శాతానికి చేర్చింది. దీంతో ఖాతాదారులు రిటైల్, వాహన, గృహ రుణాల వాయిదాలపై అదనంగా చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. వాహన రుణాలు ఒక సంవత్సరం, పర్సనల్ రుణాలు రెండు సంవత్సరాల ఎంసిఎల్ఆర్కు అనుసంధానించి ఉంటాయి. ఒక్క రోజు నుంచి మూడేళ్ల వరకు వివిధ కాలపరిమితులకు ఎంసిఎల్ఆర్ వేర్వేరుగా ఉంటుంది. ఆ తర్వాత ఒకే వడ్డీ రేటు ఉంటుంది. సిబిల్ స్కోర్ ఆధారంగా ప్రస్తుతం ఎస్బిఐ గృహ రుణాల వడ్డీ రేటు శ్రేణి 8.50 శాతం నుంచి 9.65 శాతంగా ఉంది.

అనుబంధం

ఇడెల్వీస్ అసెట్ రీకన్స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిష్టర్డు ఆఫీసు: ఇడెల్వీస్ హౌస్, ఆఫ్ సిఎస్టి రోడ్, కలినా, ముంబయి-400098

అనుబంధం

బిజినెస్ స్టాండర్డ్ (ఇంగ్లీష్) మరియు ప్రజాశక్తి (తెలుగు)లో 15/06/2024న రుణగ్రహీతలు 1) మెసర్స్ సుప్రీం ఏజెన్సీలు ("రుణగ్రహీత") మరియు 2) మెసర్స్ రాఘవేంద్ర ఆగ్రో ప్రొడక్ట్స్ ("రుణగ్రహీత"), రుణ ఖాతా నెంబర్లు : 650004906763 మరియు 650014053103 లకు సంబంధించి తేది. 15/06/2024 నాటి ఇ-వేలం అమ్మకపు కొరకు బహిరంగ ప్రకటనకు తదుపరిగా,
ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు ఇ-వేలం అమ్మకపు ప్రకటనలో పేర్కొన్న 18.07.2024న నిర్ణయించిన స్థిరాస్తి యొక్క ఇ-వేలం అమ్మకం తేదిని దిగువ పేర్కొన్నట్లుగా రీషెడ్యూల్ చేయబడినది:
ఆస్తి నెం.1: ఇ-వేలం అమ్మకం తేది: 25/07/2024న ఉ.11.00 గం.ల మధ్య
ఆస్తి నెం.2: ఇ-వేలం అమ్మకం తేది: 25/07/2024న ఉ.11.30 గం.ల మధ్య
సదరు ప్రకటనలో పేర్కొన్న అన్ని ఇతర విషయాలు, నియమ నిబంధనల్లో ఏలాంటి మార్పులేదు దయచేసి ఈ విషయాన్ని గమనించగలరు.

వేలం ప్రక్రియకు సంబంధించి ముఖ్యమైన సమాచారం:

1	ముంబయి వద్ద చెల్లుబాటగునట్లు పై పేర్కొన్న ట్రస్ట్ పేరున అన్ని డిమాండ్ డ్రాఫ్టులు (డిడి) తీయవలెను.
2	ధరావత్తు దాఖలు చేయుటకు చివరి తేది: వేలం తేదికి 1 రోజు ముందు అందవలెను
3	బిడ్స్ దాఖలుచేయు ప్రదేశం:ఇడెల్వీస్ హౌస్, ముంబయి వద్ద
4	వేలం ప్రదేశం (వేలం కొరకు వెబ్సైట్):ఇ-వేలం (https://auction.edelweissarc.in)
5	టోల్ ఫ్రీ నెంబరు: 18002666540
6	ఆస్తి తనఖీచేయు తేది& సమయం: ముందస్తు అనుమతి ప్రకారం

అమ్మకపు వివరణాత్మక నియమ& నిబంధనల కొరకు, దయచేసి ఇఎఆర్సి వెబ్సైట్ అనగా., https://auction.edelweissarc.in లో ఇవ్వబడిన లింకును చూడండి.
తేది: 15-07-2024 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం: ముంబయి | ఇడెల్వీస్ అసెట్ రీకన్స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున
Edelweiss Asset Reconstruction

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి చిరునామా: 7-2-41/బి, గ్రౌండ్ ఫ్లోర్, భవనం వారి వీధి, గంగానమ్మపేట, తెనాలి-522201. ఫోన్: 08644-225838, 9731451228.
Email: tenali@canfinhomes.com. CIN: L85110KA1987PLC008699

స్వాధీనత ప్రకటన
రూల్-8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 క్రింద **కెన్ఫిన్ హోమ్స్ లిమిటెడ్,** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సదరు చట్టం & సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారులను వినియోగిస్తూ సదరు నోటిసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటిసులో పేర్కొనబడిన బకాయి **రూ.7,35,099/-**(అక్షరాల ఏడు లక్షల ముప్పై ఐదు వేల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు పూర్తి చెల్లింపువరకు అయిన వడ్డీ మరియు ఇతర ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు **1) శ్రీ రాయపూడి శాంసన్ (రుణగ్రహీత),** తండ్రి: మరియదాసు, **2) శ్రీమతి రాయపూడి కృష్ణవేణి (సహ-రుణగ్రహీత),** భర్త: రాయపూడి శాంసన్ వారిని కోరుతూ **ది.02-05-2024** తేదిన డిమాండ్ నోటిసు జారీచేశారు.

రుణగ్రహీత సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూల్తో కలిపి చదువుకొనవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.15-07-2024**న దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనత తీసుకున్నారు.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించగలరు.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతకు ఇందుములముగా హెచ్చరించునదేమనగా సదరు ఆస్థితో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్థికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా బకాయి **రూ.7,35,099/-**(అక్షరాల ఏడు లక్షల ముప్పై ఐదు వేల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే)మరియు దానిపై వడ్డీ కెన్ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తుల వివరములు:

1వ ఐటమ్ : గుంటూరు జిల్లా, తాడికొండ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, తాడికొండ సబ్ డిస్ట్రిక్ట్, తాడికొండ మండలం, లాం గ్రామ పంచాయితీ ఏరియా, లాం గ్రామం, డి.నెం.175, బ్లాక్ నెం.5, డోర్ నెం.5-104లో 145.2 చ.గ. లేదా 121.40 చ.మీ. స్థలంలో ఉన్న మొత్తం భూమి మరియు ఆర్.సి.సి నివాస భవనం ఈ దిగువ హద్దుల్లో **తూర్పు:** 12అ॥ల వెడల్పు బజారు, **దక్షిణం:** రాయపూడి నాగేశ్వరరావు గారి స్థలం, **పడమర:** రాయపూడి ప్రకాశం గారి స్థలం, **ఉత్తరం:** రాయపూడి నరసింహారావు గారి స్థలం.

తేది : 15-07-2024 | సం/- అధీకృత అధికారి
స్థలము : తెనాలి | కెన్ఫిన్ హోమ్స్ లిమిటెడ్

కెన్ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి చిరునామా: 7-2-41/బి, గ్రౌండ్ ఫ్లోర్, భవనం వారి వీధి, గంగానమ్మపేట, తెనాలి-522201. ఫోన్: 08644-225838, 9731451228.
Email: tenali@canfinhomes.com. CIN: L85110KA1987PLC008699

డిమాండ్ నోటిసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 (నెం.54 యొక్క 2002)

వీరికి,
1) శ్రీ జొన్నలగడ్డ ధర్మేంద్ర కుమార్ (ఋణగ్రహీత), తండ్రి: జె. వెంకటేశ్వరరావు, డోర్ నెం.4-112, 5వ వార్డు, ఇరుకుపాలెం పోస్ట్, ముప్పాళ్ళ మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522403. **2) శ్రీమతి జొన్నలగడ్డ ప్రభావతి (సహ-ఋణగ్రహీత),** భర్త: జె.ధర్మేంద్ర కుమార్, డోర్ నెం.4-112, 5వ వార్డు, ఇరుకుపాలెం పోస్ట్, ముప్పాళ్ళ మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522403.

1వ & 2వ వారు అయిన మీరు మా శాఖ నుండి **హౌసింగ్ లోన్**ను, దిగువ ఆస్తుల తనఖా ఉంచి పొందినారు. కెన్ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారికి మీరు **రూ.9,28,644/-** (అక్షరాల తొమ్మిది లక్షల ఇరవై ఎనిమిది వేల ఆరు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) లు బకాయి అయినారు మరియు **తేది. 03-07-2024** నుండి భవిష్య వడ్డీని కాంట్రాక్టు రేటు ప్రకారం సదరు సొమ్ముపై చెల్లించవలసియున్నది.

స్థిరాస్థి వివరములు

1వ ఐటమ్ : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, సత్తెనపల్లి సబ్ డిస్ట్రిక్ట్, ముప్పాళ్ళ మండలం, ఇరుకుపాలెం గ్రామ పంచాయితీ, మాదాల యొక్క కుగ్రామం, మాదాల గ్రామం, 1వ వార్డు, సమీప డోర్ నెం.4-112, డి.నెం.472/1 లో ఉన్న మొత్తము ఎ.1-07 సెంట్ల విస్తీర్ణంలో గల 101 చ॥గ॥ లేదా 84.84 చ॥మీ॥ల స్థలము మరియు అందు ఆర్సిసి గ్రౌండ్ ఫ్లోర్ భవనము ఈ దిగువ హద్దులలో : **తూర్పు:** 30 లింకుల వెడల్పు బజారు, **దక్షిణం:** 30 లింకుల వెడల్పు బజారు, **పడమర:** జవ్వాజి మల్లిఖార్జునరావు గారికి చెందిన స్థలము, **ఉత్తరం:** షేక్ సుభాని గారికి చెందిన స్థలము.

SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13 (2) ప్రకారం రిజిస్టర్డ్ డిమాండ్ నోటీసు మీకు పంపబడింది, కానీ అది ధృవీకరించబడకుండా తిరిగి వచ్చినది. కావున దిగువ సంతకందారు పేర్కొన్న చట్టం ప్రకారం ఋణగ్రహీత/ల యొక్క చివరిగా తెలిసిన చిరునామాల ప్రాంగణంలో ఈ నోటీసులను అతికించారు. అందుకే ఈ పేపర్ ప్రకటన ఇవ్వడం జరిగినది. మీరు మంజూరు నిబంధనలను పాటించడంలో విఫలమైనందున, ఖాతా **ది.29-06-2024**న NHB మార్గదర్శకా ప్రకారం అకౌంట్ నాన్ పెర్ఫార్మింగ్ అసెట్గా వర్గీకరించబడింది. ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు **ది. 03-07-2024** నుండి కాంట్రాక్ట్ వడ్డీ రేటుతో పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని ఇందుమూలంగా కోరుతున్నారు, లేని పక్షంలో పైన పేర్కొన్న వాటిని అమలు చేయడానికి SARFAESI చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకం చేయవలసి ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి వారికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై ఋణగ్రహీతలు / హామీదారుల దృష్టిసారించవలసినదిగా కోరడమైనది.

తేది : 15-07-2024 | సం/- అధీకృత అధికారి
స్థలము : తెనాలి | కెన్ఫిన్ హోమ్స్ లిమిటెడ్.

ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డు కమర్షియల్ బ్యాంక్)
AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK
రిజిస్టర్డు ఆఫీసు: 19-ఎ, ధులేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్. జైపూర్, రాజస్థాన్, ఇండియా302001. (సిఐఎన్: ఎల్36911ఆర్జె1996పిఎల్సి011381)

అనుబంధం4 (రూల్ 8(1) చూడండి) స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఇందు తదుపరి "బ్యాంక్"గా పేర్కొనబడును) ఏదైతే, ఆర్బిఐ ఆమోదం అనుసరించి ఏప్రిల్ 01, 2024 నుండి వర్తిస్తూ ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైనది) గతంలో ఫిన్కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్తో సహా మరియు మాధ్యంలో వ్యక్తపరుచు) యొక్క అధీకృత అధికారిగా, ది "సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002" (54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలు, తాకట్టుదారులు, సహ-రుణగ్రహీతలు& హామీదారులును సదరు డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజులు (అరవై రోజులు) లోగా సదరు డిమాండ్ నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. దిగువ రుణగ్రహీతలు ఏదైతే ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైన ఫిన్కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ నుండి ఆస్తిపై రుణం పొందియున్నారు. కావున, బ్యాంకు ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ పేరున చేసిన డిమాండ్ నోటీసు అనుసరించి చేసిన రుణసదుపాయాలు మరియు అన్ని లేదా ఏవేని చెల్లించవలసిందిగా డిమాండ్ చేస్తుంది.
రుణగ్రహీతలు, తాకట్టుదారులు, సహ-బాధ్యులు మరియు ఇందు దిగువ పేర్కొన్న సంబంధితులు సదరు డిమాండ్ నోటీసులోని మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులుకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తి/ఆస్తులను **లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.** రుణగ్రహీతలు సెక్యూర్డ్ అసెట్స్ను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై శ్రద్ధవహించవలసిందిగా కోరబడినది. ప్రత్యేకించి రుణగ్రహీతలు, తాకట్టుదారులు, సహ-బాధ్యులు, సంబంధితులును మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తి/ఆస్తులతో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ కు రియలైజేషన్ తేదీ వరకు బకాయి మొత్తాలు మరియు దానిపై తదుపరి వడ్డీ& ఇతర చార్జీలతోసహా చెల్లించుటకులోబడి ఉంటుంది.

క్ర.సం	రుణగ్రహీత/సహరుణగ్రహీత/తాకట్టుదారు/హామీదారు పేరు/ రుణ ఖాతా నం. & డిమాండ్ నోటీసు తేది	స్వాధీనంచేసుకొన్న తేది	బకాయి మొత్తాలు
1	**(Loan A/c2 21630000015535)** షేక్ అబ్దుల్ మోహెబ్, 7-3-55-1, 3వ వార్డు, జెండా చెట్టు లైన్, బసవయ్య బిల్డింగ్ దగ్గర, సత్తెనపల్లి, గుంటూరు, ఆం.ప్ర.-522403. మరియు: 9-291, జాకీర్ హుసేన్ వీధి, చిలకలూరిపేట్, గుంటూర్, పిన్: 522616. **షేక్ జహరున్ బీ,** డోర్ నం.7-3-69, సంగం బజార్, జెండా చెట్టు లైన్, బసవయ్య బిల్డింగ్ దగ్గర, సత్తెనపల్లి, గుంటూరు, ఆం.ప్ర.-522403. **షేక్ అమీరున్నిసా,** 7-3-55-1, 3వ వార్డు, జెండా చెట్టు లైన్, బసవయ్య బిల్డింగ్ దగ్గర, సత్తెనపల్లి, గుంటూరు, ఆం.ప్ర.-522403. మరియు: 9-291, జాకీర్ హుసేన్ వీధి, చిలకలూరిపేట్, గుంటూర్, పిన్: 522616. **షేక్ మహబూబ్అజీజ్,** డోర్ నం.7-3-69, సంగం బజార్, జెండా చెట్టు లైన్, బసవయ్య బిల్డింగ్ దగ్గర, సత్తెనపల్లి, గుంటూరు, ఆం.ప్ర.-522403. **డిమాండ్ నోటీసు తేది: 20.01.2024.**	11.07.2024 లాంఛనప్రాయ స్వాధీనం	19.10.2023 నాటికి **రూ.17,45,001/-** దానిపై వడ్డీ& ఇతర చార్జీలు.
	తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ: స్థిరాస్తి యొక్క మొత్తం భాగం: **ఐటెం1:** ఎస్ఆర్ఓ సత్తెనపల్లి, గుంటూరు జిల్లా, నర్సారావుపేట్, ఆర్డి సత్తెనపల్లి సబ్డిస్ట్రిక్ట్, మున్సిపల్ ఏరియా, సత్తెనపల్లి గ్రామం, సర్వే డి. నం.114/బి, వార్డు3, అచ్చంపేట్ రోడ్, సాయికృష్ణ థియేటర్ దగ్గర, డోర్ నంబరు 22/1 దగ్గర, 286-66చ.గ.ల విస్తీర్ణంతో గిఫ్ట్ సెటిల్మెంట్ డీడ్ పత్రం నం.7556/2021 తేది: 23.10.2021 వద్ద రిజిస్టర్ ప్రకారం షేక్ అబ్దుల్ మోహబ్ తండ్రి (కీ.శే.) షేక్ మస్తాన్ షరీఫ్కు చెందిన ఆస్తి ఖాలీ సైటు. **ఐటెం.2:** గుంటూరు జిల్లా, నర్సారావుపేట్ ఆర్డి సత్తెనపల్లి సబ్డిస్ట్రిక్ట్, సత్తెనపల్లి, మున్సిపల్ ఏరియా, సత్తెనపల్లి గ్రామం, ఎస్ఆర్ఓ సత్తెనపల్లి, రిజిస్టర్డు సేల్ డీడ్ పత్రాలు నం. 7983/2009 తేది: 21.10.2009 ప్రకారం షేక్ జహరున్ బీ భర్త షేక్ మహబూబ్ అజీజ్కు చెందిన సర్వే నం.114/బి, వార్డు 3, అచ్చంపేట్ రోడ్, సాయికృష్ణ థియేటర్ దగ్గర, డోర్ నంబరు 33/1 దగ్గర, విస్తీర్ణం 310-44చ.గ.లకుగాను 261-44చ.గ.లు విస్తీర్ణపు ఖాళీ సైటు. **ఐటెం3:** గుంటూరు జిల్లా, నర్సారావుపేట్ ఆర్డి సత్తెనపల్లి సబ్డిస్ట్రిక్ట్, సత్తెనపల్లి మున్సిపల్ ఏరియా, సత్తెనపల్లి గ్రామం, సర్వే డి.నం.114/బి, వార్డు 3, అచ్చంపేట్ రోడ్, సాయికృష్ణ థియేటర్ దగ్గర, డోర్ నంబరు 33/1 దగ్గర, విస్తీర్ణం 298-88చ.గ.ల ఖాళీ సైటు, ఎస్ఆర్ఓ సత్తెనపల్లి వారి రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్స్ నం.7984/2009 తేది: 21.10.2009 ప్రకారం షేక్ అమీరున్నీసా బీ భర్త షేక్ అబ్దుల్ మోహబ్కు చెందిన ఖాళీ సైటు మొత్తం. **తూర్పు:** ఐటెం నం.1: చెరువు పోరంబోకు 20అ.లు, ఐటెం నం.2: చెరువు పోరంబోకు 6అ.లు, ఐటెం నం.3: చెరువు పోరంబోకు 20అ.లు, **పడమర:** ఐటెం నం.1: సత్తెనపల్లి క్రోసూరు రోడ్ 20అ.లు, ఐటెం నం.2: సత్తెనపల్లి నుండి క్రోసూరు రోడ్ 36అ.లు, ఐటెం నం.3: సత్తెనపల్లి నుండి క్రోసూరు రోడ్ 20అ.లు, **ఉత్తరం:** ఐటెం నం.1: షేక్ జహరున్బీ సైటు 128అ.లు, ఐటెం నం.2: కోడె రాఘవయ్య ల్యాండ్ 126అ.లు, ఐటెం నం.3: షేక్ మఖ్బుంబీ సైటు 130అ.లు, **దక్షిణం:** ఐటెం నం.1: షేక్ అమీరున్ బీ సైటు 130అ.లు, ఐటెం నం.2: షేక్ ముఖతాం బి సైటు 128అ.లు, ఐటెం నం.3: సాయికృష్ణ సినిమా థియేటర్ గోడ 134.6అ.లు.		
2	**(Loan A/c 22630000037672)** 1. శ్రీ/శ్రీమతి ముదావత్ మల్లేశ్వర్ రావు నాయక్, 2) శ్రీ/శ్రీమతి ముదావత్ జ్యోతి బాయి, 3) శ్రీ/శ్రీమతి వర్తించబడదు, 4) శ్రీ/శ్రీమతి వర్తించబడదు, డిమాండ్ నోటీసు తేది: 20.01.2024	11.07.2024 లాంఛనప్రాయ స్వాధీనం	19.10.2023 నాటికి **రూ.10,82,468/-** దానిపై వడ్డీ& ఇతర చార్జీలు.
	తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ: నరసారావుపేట్ ఆర్డి పల్నాడు జిల్లా, సబ్డిస్ట్రిక్ట్, రొంపిచెర్ల మండలం, కొత్తపట్నం గ్రామపంచాయతి, కొత్తపాలెం గ్రామం, సర్వే డి.నం.763/ఎ, ఇంటి నం.5/25ఎ, అసెస్మెంట్ నం.794, విస్తీర్ణం 121చ.గ.లు ఆర్సిసి దాబా. **తూర్పు:** పంచాయత్ రోడ్, **పడమర:** పంచాయత్ రోడ్, **ఉత్తరం:** ముదావరి శివ నాయక్ ఆస్తి, **దక్షిణం:** బుక్యా చిన్న మంత్రి నాయక్ ఇల్లు.		

తేది: 16.07.2024, ప్రదేశం: గుంటూరు జిల్లా | సం/- అధీకృత అధికారి, ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.

ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
equitas — Equitas Small Finance Bank
(గతంలో ఈక్విటస్ ఫైనాన్స్ లిమిటెడ్గా పేరుగలది)
కార్పొరేట్ ఆఫీసు: నం.769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-2, అన్నాశాలై, చెన్నై, తమిళనాడు-600 002

స్వాధీనతా ప్రకటన(సెక్షన్ రూల్ 8(1 క్రింద) (స్థిరాస్తి)

ఏదైతే, క్రింది సంతకందారు మెసర్స్ ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసు జారీచేసి, దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి మొత్తాలును తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. దిగువ పేర్కొనబడివన రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనంచేసుకున్నారు.** ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో లావాదేవీలు జరుపుట అనునది, ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్కు రుణగ్రహీతల నుండి బకాయి మొత్తాలును మరియు దానిపై తదుపరి వడ్డీ & ఇతర చార్జీలతోసహా చెల్లించుటకులోబడి ఉంటుంది. సెక్యూర్డ్ అసెట్స్ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

క్ర సం.	రుణగ్రహీతల/ హామీదారుల పేరు	సెక్యూర్డ్ అసెట్ వివరణ (స్థిరాస్తి)	డిమాండ్ నోటీసు తేది & మొత్తాలు	స్వాధీనతా తేది
1	బ్రాంచి: గుంటూరు ఎల్ఎఎన్ నం: SEGNTUR0288084, రుణగ్రహీతలు: 1. శ్రీ వాస శివరామయ్య, 2. శ్రీమతి వాస నాగలక్ష్మి	**ఐటెం-1:** గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి ఎస్ఆర్ఓ, అమరావతి మండలం, లింగాపురం గ్రామపంచాయతి వద్దగల ఆర్.ఎస్.నం.68-డి2 లో 80చ.గ.లు లేదా 66.88చ.మీ.ల విస్తీర్ణంతో అసెస్మెంట్ నం.283, డోర్ నం.1-256తో నివాసిత ఇల్లు. సరిహద్దులు: ఉత్తరం: పంచాయతి రోడ్, దక్షిణం: పెరుమాల్ల చిన్న యెరకలయ్య ఆస్తి, తూర్పు: నడక బాట, పడమర: వాస చిన్న వెంకటేశ్వర్లు ఆస్తి, కొలతలు: గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోగల ఆర్.ఎస్.నం.68-డి2లో 80చ.గ.లు లేదా 66.88చ.మీ.లు.	27-01-2024 & Rs. 543281 /-	10-07-2024

తేది: 16.07.2024, ప్రదేశం: గుంటూరు | అధీకృత అధికారి, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
MOTILAL OSWAL HOME LOANS
నమోదిత కార్యాలయం : మోతిలాల్ ఓస్వాల్ టవర్, రహిమ్తుల్లా సయాని రోడ్, పారెల్ ఎస్టి డిపోట్ ఎదురుగా, ప్రభాదేవి, ముంబయి-400 025. సిఐఎస్ : 8291889898,
వెబ్సైట్: www.motilaloswalhf.com, ఇ మెయిల్: hfquery@motilaloswal.com

స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి/ల కొరకు)
(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) క్రింద)

ఏదైతే దిగువసంతకందారుడైన మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (గతంలో ఆస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్గా పేర్కొనబడింది) యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు యొక్క రసీదు తేది నుండి 60 రోజులలోగా పేర్కొన్న మొత్తం తిరిగిచెల్లించమని క్రింద పేర్కొన్న రుణగ్రహీత/లు పిలుస్తూ డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది.
రుణగ్రహీత/లు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు స్వాధీనం చేసుకోవడమైంది.

క్ర సం.	లోన్ ఒప్పందం నం./ రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారుని పేరు	డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి	స్వాధీనం చేసుకున్న తేది	స్థిరాస్తి వివరణ
1	LXMOVIJAYW5522-230669308 1. అనుపమ వనమ & వెంకట అన్వేష్ గలిముటి	12-04-2024 for Rs. 1996691/-	10-07-2024	డో.నం. 20-3/2-35/1హెచ్, రెండవ అంతస్తు, ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-1 "శ్రీ సత్య సాయి నిలయం" మెయిన్ రోడ్డు అయోధ్య నగర్, ఆర్.ఎస్.నం.109 ఫ్లాట్ నం.67 రెవెన్యూ వార్డు నం.51 ఖేంద మెడికల్ షాప్ కృష్ణ ఆంధ్రప్రదేశ్-520003.

ప్రత్యేకించి రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని, ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క చార్జ్కు లోబడి మాత్రమే జరుగవలెనని పేర్కొనడమైనది.
రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను ఆహ్వానించడమైనది.

సం/-
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ | అధీకృత అధికారి,
తేది: 16.07.2024 *అనువాదంలో వ్యత్యాసం ఉన్నట్లయితే, ఇంగ్లీష్ వర్షన్ను పరిగణించగలరు. | (మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్)

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank | **శాఖా కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఏదైతే
దిగువసంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత పేరు/లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	వద్దం గుంట చిన్న శ్రీనివాసరావు/వద్దం గుంట చిన్న అంజలి / LBGTR00003216530	షెడ్యూల్- ఎ : నల్లపాడు గుంటూరు జిల్లా, తురకపాలెం రోడ్డు, భాగ్యనగర్, 5వ లైన్, డివిజన్ నం. 282/ఎ, ప్లాట్ నం.1,2,3,4,5,6. 1520.3/4 చ.గ.లు. స్థలం. తూర్పు : మెట్టు కృష్ణారెడ్డి ద్వారా ఇతరులకు అమ్మబడిన ప్లాట్, దక్షిణం : చేబ్రోలు హనుమయ్య స్థలం పడమర : స్టాంబలగురువ్ నుండి తురకపాలెం 33" రోడ్డు, ఉత్తరం : నందిగామ నారాయణ ద్వారా అమ్మబడిన ప్లాట్. షెడ్యూల్-బి : శ్రీనివాసం అపార్టుమెంట్లోని బ్లాక్ నం.2లో రెండవ అంతస్తు సెమీఫినిష్డ్ ఫ్లాట్ ఫ్లాట్ నం.302 మొత్తం ఆ ఫ్లాట్ కొలత 550 చ.అ.లు. తో అవిభక్త వాటా 25.34 చ.గ.లు. తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : సాధారణ మెట్లకేస్, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : రెండు ఫ్లాట్లు 302 మరియు 303 మధ్య కామన్ గోడ/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది 10.07.2024	12/02/2024 Rs. 16,59,899.00/-	గుంటూరు
2.	షేక్ హుమాయున్ బాషా/ షేక్ ఫరీద బేగం/ LBGTR00001730667	(లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్లో వివరించిన ప్రకారం కవర్చేయబడిన డో.నం.16-4-149, బ్లాక్ నం.5, పాత వార్డు నం.6, సర్వే నం.225బి., ఎస్.నం.225, మూల్యాంకనం నం.21317, జండావారి వీధి, పాత గుంటూరు, జండా చెట్టు వీధి, గుంటూరు-522001 (కొలిచే ఏరియా 150 చ.గ.లు. లేదా 125.42 చ.మీ.లు. ఉత్తరం : వడ్డె చలపతిరావు ఆస్తి -42 అ.లు., దక్షిణం : బొంతు బుచ్చిరెడ్డి ఆస్తి వైపు ఈ ఆస్తి దాబా గోడ -22 అ.లు., మరలా తూర్పు : అదే ఆస్తి -14 అ.లు., తూర్పు : జమ్ముల చిన్నమ్మ ఆస్తి మరియు ఈ ఆస్తి గోడ -19 అ.లు., పడమర : కొండ శేషిరెడ్డి ఆస్తి మరియు ఈ ఆస్తి గోడ -5'6" మరియు అక్కడ నుండి కొంత పరిధి వరకు రోడ్డు మరియు కొంత పరిధి వంపు మరియు మొత్తం సరిహద్దు -32 అ.లు./లాంఛనప్రాయ స్వాధీనత 10.07.2024	15/09/2023 Rs. 20,53,331.00/-	గుంటూరు
3.	దిల్షాద్ ఖాన్/ఫిర్దోస్ ఖానం/ LBGTR00006367992	(లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్లో వివరించిన ప్రకారం కవర్చేయబడిన ఆస్తి యొక్క ఆ బాగం మరియు ముక్కలతో 194.1/2 చ.గ.లు. మరియు బిల్డప్ ఏరియా 572 చ.అ.లు., ఫ్లాట్ నం.5 డో.నం.17 17 21, ఒకటవ లైన్ గోలుకొండ, నాగర్ పొన్నూరు రోడ్డు ఎన్, గొలుసు కొండ్లరావు నగర్ పాత గుంటూరు, గుంటూరు. ఉత్తరం : ఇతరులకు చెందిన ఫ్లాట్ నం.4, దక్షిణం : సల్మా బేగంకు చెందిన ఫ్లాట్ నం.5, తూర్పు : 20 అ.లు. వెడల్పు రోడ్డు, పడమర : ఇతరులకు చెందిన ఫ్లాట్ నం.6/ లాంఛనప్రాయ స్వాధీనత 10.07.2024	19/01/2024 Rs. 31,33,400.00/-	గుంటూరు

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.
తేది : 16 జూలై, 2024 | అధీకృత సెక్రెటరీ
ప్రదేశం : గుంటూరు | ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., తరపున

సంపాదకీయం


మరో ఎదురుదెబ్బ

ఏడు రాష్ట్రాల్లోని 13 శాసనసభ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో ఇండియా బ్లాక్ పదింటిలో జయభేరి మోగించి తన హవా చాటగా, రెండింటిలో మాత్రమే ఎన్‌డిఎ గెలిచింది. ఒక చోట స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. ఈ ఫలితాలు కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని నడుపుతూ కూడా తనకు తిరుగులేదని బిల్డప్ ఇస్తున్న బిజెపికి చెంపపెట్టు. దేశంలో మారుతున్న రాజకీయ పరిస్థితులకు ఫలితాలు అద్దం పడుతున్నాయి. జూలై 10న పోలింగ్ జరగ్గా 13న ఓట్లు లెక్కించారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత ఇండియా, ఎన్‌డిఎ ఎదుర్కొన్న తొలి పరీక్ష ఈ ఉప ఎన్నికలు. ఈ పూర్వరంగంలో ఉప ఎన్నికల ఫలితాలు యావత్ దేశాన్నీ ఆలోచింపజేస్తున్నాయి. లౌకిక, ప్రజాస్వామ్య వాదులకు సంతోషాన్నిస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌ను ముఖ్యంగా గమనించాలి. ఉప ఎన్నికలు జరిగిన మూడు అసెంబ్లీ స్థానాల్లో రెంటిని కాంగ్రెస్ గెలుచుకోగా ఒక చోట బిజెపి నెగ్గింది. ముగ్గురు ఇండిపెండెంట్లు రాజీనామా చేసి బిజెపిలో చేరాక ఈ స్థానాలు ఖాళీ అయ్యాయి. వీరి ముగ్గురితో పాటు ఆరుగురు కాంగ్రెస్ ఎంఎల్‌ఎలు రాజ్యసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి ఓటు వేశారు. దాంతో ముఖ్యమంత్రి సుఖ్‌విందర్‌సింగ్ సుఖు ప్రభుత్వం గత ఫిబ్రవరిలో సంక్షోభం అంచుదాకా వెళ్లింది. కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వీ ఓడిపోవడంతో ఆ ఎంఎల్‌ఎలపై అనర్హత వేటు పడింది. లోక్‌సభ ఎన్నికలతో పాటు జరిగిన ఆరు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ నాలుగు గెలుచుకుంది. అంతకుముందు మరో రెండు స్థానాల్లో విజయంతో సుఖ్‌విందర్ సింగ్ ప్రభుత్వం బల నిరూపణలో నెగ్గింది. తాజాగా జరిగిన మూడు స్థానాల్లో రెంటిని కాంగ్రెస్ గెలుచుకుంది. అవకాశవాదంతో వ్యవహరించిన వారిని, ఫిరాయింపులను ప్రోత్సహించిన బిజెపిని ఎన్నికల్లో ప్రజలు శిక్షించారని అర్థమవుతుంది.

ఉత్తరాఖండ్‌లోనూ అదే తీరు. బద్రీనాథ్ కాంగ్రెస్ ఎంఎల్‌ఎ రాజేంద్ర సింగ్ భండారీ బిజెపికి ఫిరాయించారు. ప్రస్తుత ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అక్కడ గెలిచి తిరిగి తన స్థానాన్ని నిలబెట్టుకుంది. పార్టీలు మారిన అందరికీ ఇలాంటి అనుభవం ఎదురైందని కాదు. ముఖ్యంగా మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. అక్కడ కాంగ్రెస్ నుంచి బిజెపి వైపు మారిన అభ్యర్థి గెలిచారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత కూడా కాంగ్రెస్ మధ్యప్రదేశ్‌లో ఓటమిని చవిచూస్తూనే ఉంది. స్థానిక నాయకత్వాన్ని ప్రక్షాళన చేయాలన్న సంకేతాలను ఉప ఎన్నికలు కాంగ్రెస్ నాయకత్వానికి ఇస్తున్నాయి. తమిళనాడులోని విక్రంవాడి స్థానంలో డిఎంకె ఇంతకుముందు కంటే తన విజయాన్ని మరింత బలపర్చుకుంది. పశ్చిమబెంగాల్‌లో నాలుగు స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా నాలుగింటినీ తృణమూల్ కాంగ్రెస్ కైవసం చేసుకుంది. వాటిలో మూడింటిని బిజెపి నుంచి ఆ పార్టీ సాధించింది. బెంగాల్‌లో మూడు చోట్ల పోటీ చేసిన వామపక్షాలకు మంచి ఓట్లే వచ్చాయి. పంజాబ్‌లో జలంధర్ సీటును ఆప్ గెలుచుకుంది. కేజ్రీవాల్ అరెస్ట్‌తో సహా పంజాబ్ సర్కారును, ఆప్‌ను బిజెపి ఎంతగా ఇబ్బంది పెట్టినా జలంధర్‌లో కమలానికి పరాభవమే ఎదురైంది. బీహార్‌లోని రూపౌలి ఫలితం బిజెపిని అంటకాగిన అధికార జెడియుకు గట్టి షాక్. అక్కడ జెడియు అభ్యర్థిపై స్వతంత్ర అభ్యర్థి ఘన విజయం సాధించారు.

కేంద్రంలో పదేళ్లలో బిజెపి అనుసరించిన మతోన్మాద, కార్పొరేట్ అనుకూల, రాజ్యాంగ వ్యతిరేక చర్యలను లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించారు. కొన్ని ప్రాంతీయ పార్టీలను కలుపుకొని సంకీర్ణ సర్కారును నడుపుతోంది ఆ పార్టీ. అయినప్పటికీ గతంలో వలే తన విధానాలను అమలు చేస్తామని ఢంకా భజాయించి చెబుతోంది. బిజెపి అతిశయాన్ని ఉప ఎన్నికల్లో ప్రజలు నిరసించినట్లు కనిపిస్తోంది. క్షేత్ర స్థాయిలో బిజెపికి ప్రజల నుంచి ప్రతిఘటన వ్యక్తమవుతున్నట్లు ఉప ఎన్నికల ఫలితాలు సూచిస్తున్నాయి. సమీపంలోనే హర్యానా, మహారాష్ట్ర, బీహార్, తదితర రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు ఉన్నాయి. జమ్మూ కాశ్మీర్‌లోనూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తామంటోంది కేంద్ర ఎన్‌డిఎ సర్కారు. ప్రజల నాడి బిజెపికి ప్రతికూలంగా ఉందని ఉప ఎన్నికల ఫలితాలు చాటి చెపుతున్నాయి. ఇండియా బ్లాక్ పార్టీలు మరింత అప్రమత్తంగా వ్యవహరించి బిజెపి వ్యతిరేక ఓటు చీలకుండా, ఎన్‌డిఎ ఓటమికి కృషి చేయాలన్న గుణపాఠాన్ని ఉప ఎన్నికలు అందిస్తున్నాయి.

మహనీయుల మాట



విప్లవమనేది పక్వానికి రాగానే
రాలిపడే యాపిల్ పండు కాదు.
నువ్వు దాన్ని రాలిపడేలా చేయాలి.
- చే గువేరా

యూరప్‌లో ఫాసిజం దూకుడుకు కళ్లెం

ప్రత్యామ్నాయం



ప్రభాత్ పట్నాయక్

ప్రపంచంలోని చాలా దేశాల్లో ఫాసిస్టు శక్తులు అధికారాన్ని చేపట్టడమో లేక చేపట్టే ప్రమాదం పొంచి వుండడమో ప్రస్తుత కాలంలో మనం చూస్తున్నాం. యూరప్‌లో చాలా దేశాల్లో ఫాసిస్టులు అధికారాన్ని చెలాయిస్తున్నారు. ఈ జాబితాలో ఫ్రాన్స్ దేశం పేరు కూడా చేరే ముప్పు దాదాపు ముంచుకొచ్చేసింది. అదే గనుక జరిగి వుంటే, ఇటలీ తర్వాత ఫాసిస్టు ప్రభుత్వాన్ని కలిగి వుండే రెండో ప్రధాన శక్తిగా ఫ్రాన్స్ అయి వుండేది. అప్పుడు అదొక చారిత్రిక ప్రాధాన్యతను సంతరించుకుని వుండేది. గతంలో ఫ్రాన్స్‌లో మార్షల్ పెటైన్ నాయకత్వంలో విచీ ప్రభుత్వం అడ్డగోలుగా హిట్లర్‌తో ముఠా కట్టి వ్యవహరించింది. ఆ కాలంలో ఫ్రాన్స్‌ను ఆక్రమించుకున్న నాజీ సైన్యాలను ఫ్రాన్స్‌లోని వామపక్షాలు, కార్మికవర్గం వీరోచితంగా సాయుధ ప్రతిఘటన ద్వారా తిప్పికొట్టాయి. అటువంటి బలమైన కార్మికోద్యమ వారసత్వాన్ని, వామపక్ష వారసత్వాన్ని కలిగి వున్న ఫ్రాన్స్‌లో ఇప్పుడు గనుక మళ్ళీ ఫాసిస్టు శక్తుల చేతుల్లోకి అధికారం వచ్చి వుంటే అది అత్యంత విషాదకర సంఘటన అయి వుండేది. ఐతే ఆ విధంగా జరగలేదు. ఫాసిస్టు దూకుడుకు ఫ్రాన్స్‌లో కళ్ళెం వేశారు. అంతేగాక ఎన్నికల నిర్ణయాత్మక తుది రౌండ్‌లో న్యూ పాపులర్ ఫ్రంట్ (వామపక్ష కూటమి) గెలుపు సాధించింది.

ఫాసిజం ఒక సవాలుగా ముందుకు రావడం అంతగా అంతు పట్టని విషయం ఏమీ కాదు. పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోయినప్పుడు బడా పెట్టుబడి తన ఆధిపత్యానికి వచ్చే ముప్పు నుండి తప్పించుకోడానికి ఫాసిస్టు శక్తులతో చేతులు కలుపుతుంది. ఆ ఫాసిస్టు శక్తులు ప్రజల దృష్టిని ప్రధాన సమస్యల నుండి పక్కకు మళ్ళించి ఏదో ఒక నిస్సహాయ స్థితిలో ఉన్న మైనారిటీ తరగతి ప్రజలకు వ్యతిరేకంగా తక్కినవారిలో ద్వేషాన్ని రెచ్చగొడుతుంది. ప్రజల దృష్టిని ఆవిధంగా పక్కకు మళ్ళించడం ద్వారా బడా పెట్టుబడి తన పెత్తనాన్ని కాపాడుకుంటుంది, తన దోపిడీని కూడా మరింత ముమ్మరం చేస్తుంది.

1930 దశకంలో మహా మాంద్యం కాలంలో జరిగింది ఇదే. ప్రస్తుతం నయా ఉదారవాద విధానాలు ఆర్థిక వ్యవస్థను ఒక సుదీర్ఘ మాంద్యం లోకి, సంక్షోభం లోకి నెట్టాయి. 2008 నాటికి యూరప్ దేశాల్లో సగటున ఒక కుటుంబం తన ఆదాయంలో వెచ్చించగలిగిన సొమ్ముతో పోల్చితే 2023 నాటికి అది కేవలం 6.4 శాతం మాత్రమే పెరిగింది. ఈ పెరుగుదల చాలా తక్కువ. పైగా ఇందులో అతి ధనవంతుల ఆదాయాలు కూడా కలిసి వుంటాయి. ఈ కాలంలో ధనిక పేదల నడుమ ఆదాయాల అంతరాలు బాగా పెరిగాయి. ఈ అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నప్పుడు సామాన్యుల కుటుంబ ఆదాయాల్లో పెరుగుదల దాదాపు లేనట్టే అనుకోవాలి. అంతేగాక చిన్న పెట్టుబడిదారుల సంస్థల్లో ఉపయోగించే యంత్రాల, పరికరాల అరుగుదలను (దానిని డిప్రిసియేషన్‌గా లెక్కిస్తారు) ఈ లెక్కలు పరిగణనలోకి తీసుకోలేదు. చాలా పరిశ్రమలు పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో పని చేయగలిగిన స్థితి లేదు. దానికి మాంద్యం కారణం. అందుచేత ఆ డిప్రిసియేషన్ కూడా ఎక్కువగానే ఉంటుంది. అప్పుడు ఆ చిన్న, మధ్య తరహా పరిశ్రమల యజమానుల కుటుంబాల ఆదాయాలు కూడా నికరంగా తగ్గుతాయి. మొత్తంగా అతి సంపన్నుల కుటుంబ ఆదాయాలు మినహా తక్కినవారి నిజ ఆదాయాలలో పెరుగుదల ఏమీ లేదని బోధపడుతోంది. ఇటువంటి పరిస్థితులను అనుభవించవలసి వస్తున్నందుకు ప్రజల్లో ఆగ్రహం పెరుగుతుంది. ఈ ఆగ్రహాన్ని ఫాసిజం అదే ప్రజల్లోన్ని ఒక మైనారిటీ భాగం మీదకు మళ్ళిస్తుంది. తద్వారా బడా పెట్టుబడిని కాపాడుతుంది.

ఐతే బడా పెట్టుబడికి, ఫాసిస్టు శక్తులకు మధ్య చెలిమి రకరకాల మార్గాల్లో



> బలమైన కార్మికోద్యమ వారసత్వాన్ని, వామపక్ష వారసత్వాన్ని కలిగి వున్న ఫ్రాన్స్‌లో ఇప్పుడు గనుక మళ్ళీ ఫాసిస్టు శక్తుల చేతుల్లోకి అధికారం వచ్చి వుంటే అది అత్యంత విషాదకర సంఘటన అయి వుండేది. ఐతే ఆ విధంగా జరగలేదు. ఫాసిస్టు దూకుడుకు ఫ్రాన్స్‌లో కళ్ళెం వేశారు. అంతేగాక ఎన్నికల నిర్ణయాత్మక తుది రౌండ్‌లో న్యూ పాపులర్ ఫ్రంట్ (వామపక్ష కూటమి) గెలుపు సాధించింది.

పెంపొందుతుంది. ఉదాహరణకు, ప్రజల్లో బడా పెట్టుబడిదారుల పట్ల ఉన్న ఆగ్రహాన్ని తమకు అనుకూలంగా ఉపయోగించుకోడానికి ఫాసిస్టులు ముందు తామూ బడా పెట్టుబడిదారులకు వ్యతిరేకమే అన్న అభిప్రాయాన్ని కలిగించే విధంగా వ్యవహరిస్తారు. అప్పట్లో హిట్లర్ చేసిందిదే. అటువంటి సందర్భంలో కూడా వాళ్ళకి కొంతమంది గుత్త పెట్టుబడిదారులు చాటుమాటుగా సహకరిస్తారు. ఒకసారి ఫాసిస్టులు అధికారం చేజిక్కించుకున్నాక ఇక బాహాటంగానే వారికి బడా పెట్టుబడిదారులతో ఉన్న భాగస్వామ్యం బైట పడుతుంది. తమకు మొదట్లో మద్దతుదారులుగా ఉంటూ అధికారంలోకి వచ్చాక కూడా బడా పెట్టుబడిదారులకు వ్యతిరేక వైఖరిని పాటించే వారినందరినీ నిర్మొహమాటంగా పార్టీ నుండి బైటకు తోలేస్తారు.

> కేవలం ఫాసిస్టు వ్యతిరేకతను ఒక్కదానినే కార్యక్రమంగా పెట్టుకుని, నయా ఉదారవాద విధానాలకు ప్రత్యామ్నాయంగా ఒక కార్యక్రమాన్ని రూపొందించకుండా ముందుకు పోవాలనుకుంటే ప్రస్తుత పరిస్థితుల్లో అది ముందుకు సాగదు. కేవలం ఫాసిస్టు వ్యతిరేకత ప్రాతిపదికగా ప్రత్యామ్నాయ రాజకీయ శక్తులు కలిస్తే అది సామాన్య ప్రజల ఆర్థిక స్థితిగతుల్ని ఏమాత్రమూ మెరుగుపరచలేదు. సరికదా ఫాసిస్టు శక్తుల విజయావకాశాలను అది మరింత పెంచుతుంది.

మన దేశంలో ఈ విషయంలో కొంత తేడా ఉంది. మైనారిటీ మతస్తుల పట్ల విద్వేషాన్ని రెచ్చగొట్టే తొలి దశలో కూడా ఇక్కడి ఫాసిస్టులు తమకు బడా పెట్టుబడిదారులతో ఉన్న చెలిమిని ఎక్కడా దాచిపెట్టలేదు. ప్రత్యేకించి కొంతమంది బడా పెట్టుబడిదారులతో బాగా సన్నిహితంగా మెలుగుతూ వచ్చారు. ఐతే ఫ్రాన్స్‌లో నయా ఫాసిస్టులు మాత్రం ముందు దశలో గుత్త పెట్టుబడికి తాము వ్యతిరేకం అన్నట్టు కొంత హడావుడి చేశారు. ఫ్రెంచి ఫాసిస్టు నాయకురాలు మెరైన్ లీపెన్ నయా ఉదారవాద విధానాలకు తాను వ్యతిరేకం అన్నట్టు వ్యవహరించింది. గ్రీస్‌లో సిరిజా పార్టీ ఎన్నికల సమయంలో నయా ఉదారవాద విధానాలకు ప్రత్యామ్నాయ విధానాలను అమలు చేస్తానని ప్రకటించి ఎన్నికల్లో గెలిచిన తర్వాత అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఒత్తిళ్ళకు లొంగిపోయింది. ఆ సందర్భంలో లీపెన్ సిరిజా పార్టీ ద్రోహం చేసిందంటూ విరుచుకుపడింది. కాని ఆమె పార్టీకి ఫ్రెంచి మీడియా గుత్తాధిపతి. శత కోటీశ్వరుడు అయిన విన్సెంట్ బొల్లొరె పూర్తి అండదండలందించాడు. ఎన్నికల సమయం సమీపిస్తున్నకొద్దీ ఆ పార్టీ ప్రధానమంత్రి అభ్యర్థి జోర్డాన్ బార్డెల్లా అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి వ్యతిరేకంగా మాట్లాడడం తగ్గించివేశాడు. మొదట్లో తమ పార్టీ ప్రకటించిన వైఖరికి ఇది భిన్నమైనది.

ఇటలీలో కూడా ఇదే విధంగా జరిగింది. అక్కడ ఫాసిస్టు నాయకురాలు జార్జియా మెలోనీ ముందు తమ ఆర్థిక ఎజెండా నయా ఉదారవాద విధానాలకు భిన్నంగా ఉంటుందని ప్రకటించారు. అప్పటికి అధికారంలో ఉన్న మారియో డ్రాఘీ ప్రభుత్వం సూటిగా నయా ఉదారవాద విధానాలనే అమలు చేస్తోంది. మెలోనీ ప్రకటించిన వైఖరిని నమ్మి ప్రజలు ఆమెకు పట్టం కట్టారు. కాని ఒకసారి అధికారం చేతికి వచ్చాక తాను అంతకు ముందు ప్రకటించినదానికి భిన్నంగా బడా పెట్టుబడికి అత్యంత విశ్వసనీయమైన మిత్రురాలిగా మెలోనీ మారిపోయారు.

ఉక్రెయిన్ యుద్ధం విషయంలో కూడా చాలామంది యూరోపియన్ ఫాసిస్టులు ఇదే విధంగా తమ తమ పూర్వపు వైఖరులను మార్చుకున్నారు. యూరోపియన్ కార్మికవర్గం స్పష్టంగా ఉక్రెయిన్ యుద్ధాన్ని వ్యతిరేకిస్తోంది. రష్యా మీద విధించిన ఆంక్షల కారణంగా పెరిగిపోయిన ఇంధన ధరల భారాన్ని వారు భరించలేకపోతున్నారు. తిరిగి శాంతి నెలకొనాలని వారంతా కోరుతున్నారు. ఫాసిస్టులు మొదట్లో కార్మికుల మద్దతు పొందడం కోసం యుద్ధం పట్ల కొన్ని అభ్యంతరాలను ప్రకటించారు. కాని అధికారంలోకి వచ్చాక వారంతా అమెరికా విధించిన ఆంక్షలను పూర్తిగా బలపరచం ప్రారంభించారు. తమకన్నా ముందు పాలించిన ఉదారవాద బూర్జువా పార్టీలు అనుసరించిన వైఖరికి వీరు అనుసరించే వైఖరికి తేడా లేకుండా పోయింది.

క్లుప్తంగా చెప్పాలంటే ఫాసిస్టు శక్తులు ఒక మైనారిటీ భాగపు ప్రజలమీద ద్వేషాన్ని రెచ్చగొట్టడం మాత్రమే కాకుండా శ్రామిక వర్గాన్ని సైతం మోసం చేస్తారు. ఉదారవాద బూర్జువా పార్టీకన్నా తాము భిన్నంగా పాలిస్తామని చెప్పుకున్నా ఆచరణలో ఆ ఉదారవాద బూర్జువా పార్టీకన్నా కూడా మితవాద వైఖరులను పాటిస్తారు. అది ఆర్థిక విధానాలైనా లేక ఉక్రెయిన్ యుద్ధం విషయం అయినా అంతే. ఇస్లాం మతం పట్ల విద్వేషాన్ని, భయాన్ని రెచ్చగొట్టడంలో గాని, బతుకుతెరువు కోసం వలసలు వచ్చే కాందిశీకుల పట్ల శత్రుత్వాన్ని కలిగించడంలోకాని, ఆ ఉదారవాద బర్జువా పార్టీలను మించి మితవాద వైఖరిని ప్రదర్శిస్తారు. ఆర్థిక విధానాలలో, యుద్ధం పట్ల వైఖరిలో ఆ ఉదారవాద బూర్జువా పార్టీల అడుగుజాడల్లోనే నడుస్తారు. అధికారంలోకి వచ్చేంత వరకూ, కార్మిక వర్గపు ఓట్ల కోసం దొంగ నాటకం ఆడతారు.

వీళ్ళ నాటకాలు ఇలా సాగడానికి అవకాశం ఇచ్చింది వామపక్షాలే. వామపక్షాలలోని ప్రధాన శక్తులు కార్మికవర్గ ప్రయోజనాలను పరిరక్షించే బాధ్యతను వదిలిపెట్టి బూర్జువు వర్గానికి తోకలుగా తయారయ్యారు. జర్మనీలో ఉక్రెయిన్ యుద్ధం కారణంగా రష్యా మీద విధించిన ఆంక్షల ఫలితంగా ద్రవ్యోల్బణం బాగా పెరిగింది. దీనివలన అక్కడి కార్మికవర్గం బాగా దెబ్బ తింటోంది. అందుచేత జర్మన్ కార్మికవర్గం యుద్ధాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కాని అక్కడ సోషల్ డెమాక్రాట్లతోబాటు వామపక్షాలు సైతం అమెరికన్ సామ్రాజ్యవాదానికి మద్దతుగా నిలబడ్డాయి. ఆ వామపక్షాల నుండి చీలిపోయిన సహ్రా వేగెన్‌నెక్ట్ గ్రూపు గట్టిగా యుద్ధాన్ని వ్యతిరేకించే వైఖరి తీసుకుంది. అందుచేత ఆ గ్రూపుకు కార్మికుల్లో ఆదరణ బాగా పెరుగుతోంది. జర్మనీలోని వామపక్షాల మాదిరిగానే యూరప్ లోని చాలా వామపక్షాలు నయా ఉదారవాదాన్ని బలపరిచేవారుగా తయారయ్యారు. ఈ వైఖరి వలన ఫాసిస్టుల పని తేలికైంది. వాళ్ళు కార్మికవర్గాన్ని తేలికగా మోసగించగలుగుతున్నారు.

సరిగ్గా ఇక్కడే ఫ్రాన్స్‌లో పరిస్థితి భిన్నంగా ఉంది. అక్కడ వామపక్షాలు న్యూ పాపులర్ ఫ్రంట్ అనే ఒక కొత్త కూటమిని కూర్చడంలో జయప్రదం అయ్యారు. అంతేగాక ఆ కూటమి నయా ఉదారవాద విధానాలకు భిన్నమైన ఆర్థిక కార్యక్రమాన్ని ఆమోదించేలా చేయగలిగారు. అంత వరకూ ఫాసిస్టులను అధికారం నుండి దూరంగా ఉంచాలని కోరుకున్నవారు చాలా మంది ఉన్నప్పటికీ, వారి వద్ద నయా ఉదారవాద విధానాలకు ప్రత్యామ్నాయ కార్యక్రమం అంటూ ఏదీ లేదు. ఈ పరిస్థితిని మాక్రాన్ బాగా ఉపయోగించుకున్నాడు. నయా ఉదారవాద విధానాలను వేగంగా అమలు చేశాడు. దానిని కార్మికవర్గం రానురాను తీవ్రంగా వ్యతిరేకించడం జరుగుతున్నా అతడు పట్టించుకోలేదు. మాక్రాన్ పలుకుబడి తగ్గుతున్న కొద్దీ ఆ మేరకు ఫాసిస్టులు బలపడడం ప్రారంభించారు. ప్రజల్ని ఆకట్టుకోవడం కోసం వాళ్ళు అతడి ఆర్థిక విధానాలను విమర్శించడం చేశారు. ఐతే ఈ వ్యవహారానికి ఇప్పుడు తెర పడింది. న్యూ పాపులర్ ఫ్రంట్ ఫాసిజాన్ని వ్యతిరేకించడమే గాక, ప్రత్యామ్నాయ ఆర్థిక కార్యక్రమాన్ని కూడా రూపొందించడమే దీనికి కారణం.

రెండవ ప్రపంచ యుద్ధం కాలంలో ఫాసిస్టు వ్యతిరేక కార్యక్రమం ఒక్కటే. యుద్ధాన్ని వెంటనే నిలుపు చేయాలన్నదే ఆ కార్యక్రమం. వేరే ఆర్థిక ఎజెండా ఏదీ అవసరం లేకపోయింది. అప్పటి మాదిరిగానే ఇప్పుడు కూడా కేవలం ఫాసిస్టు వ్యతిరేకతను ఒక్కదానినే కార్యక్రమంగా పెట్టుకుని, నయా ఉదారవాద విధానాలకు ప్రత్యామ్నాయంగా ఒక కార్యక్రమాన్ని రూపొందించకుండా ముందుకు పోవాలనుకుంటే ప్రస్తుత పరిస్థితుల్లో అది ముందుకు సాగదు. కేవలం ఫాసిస్టు వ్యతిరేకత ప్రాతిపదికగా ప్రత్యామ్నాయ రాజకీయ శక్తులు కలిస్తే అది సామాన్య ప్రజల ఆర్థిక స్థితిగతుల్ని ఏమాత్రమూ మెరుగుపరచలేదు. సరికదా ఫాసిస్టు శక్తుల విజయావకాశాలను అది మరింత పెంచుతుంది.

యూరప్ లోని వామపక్షాలు బూర్జువా పార్టీకి తోకల్లా వ్యవహరించడం అనేది చాలా కాలం నుండి కొనసాగుతున్నదే. యుగోస్లేవియా మీద బాంబులు వేసినప్పటి నుంచీ వారిది అదే వైఖరి. ఇలా సామ్రాజ్యవాదులకు తోకల్లా వ్యవహరించడం అనేది ఇప్పుడు ముదిరిపోయి ఉక్రెయిన్ యుద్ధానికి, నయా ఉదారవాదానికి పూర్తి మద్దతు తెలిపేదాకా వాళ్ళు పోయారు. దాంతో ఫాసిస్టులు తామే శాంతిని పరిరక్షించేవాళ్ళం అని, తామే ప్రజల్ని బాధల నుండి విముక్తి చేయగలం అని పోజు పెట్టడానికి అవకాశం వచ్చింది. ఆ పోజు ఒకసారి వాళ్ళు అధికారంలోకి రాగానే మారిపోతుంది. అటువంటి ఫాసిస్టు శక్తుల ఆటలు కట్టించే దారి ఫ్రాన్స్ లోని వామపక్షాలు చూపుతున్నాయి. నయా ఉదారవాద విధానాలకు ప్రత్యామ్నాయ ఎజెండాను రూపొందించి ప్రజల్లోకి దానిని తీసుకుపోవడమే ఆ మార్గం.

(స్వేచ్ఛానుసరణ)

అధిక పని గంటలతో ఆరోగ్య సమస్యలు

సమస్య

ఫిరోజ్ ఖాన్

అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలతో పోటీ పడాలంటే యువకులు వారానికి 70 గంటలు పని చేయాలని ఇటీవల ఓలా సీఈఓ భవిష్ అగర్వాల్ వ్యాఖ్యానించారు. గతంలో ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి కూడా దాదాపుగా ఇలాంటి వ్యాఖ్యలే చేయగా.. ఆయనను భవిష్ అగర్వాల్ సమర్థించారు. అయితే ఇక్కడ కేవలం అభివృద్ధి, వ్యాపార ప్రయోజనాలు మాత్రమే కనిపిస్తున్నాయని, వాటి వల్ల కార్మికులు, ఉద్యోగుల ఆరోగ్యాలపై పడే ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. 70 గంటలు పని చేస్తే అనేక తీవ్రమైన వ్యాధులు వస్తాయని, అకాల మరణం ముప్పు కూడా పెరుగుతుందని న్యూరాలజిస్టులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే 55 గంటల కంటే ఎక్కువ పని చేయడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఏడాదికి ఎనిమిది లక్షల మంది మృతి చెందుతున్నట్లు డబ్ల్యుహెచ్‌ఓ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. ఇందులో మూడు వంతుల మంది మధ్య వయస్కులు లేదా అంతకన్నా పెద్దవారేనని తేలింది.

ఆసియాలో ఎక్కువ... ఐరోపాలో తక్కువ..


అధిక గంటల పని విధానం ఆసియాలో ఎక్కువగా.. ఐరోపాలో తక్కువగా ఉన్నది. ప్రపంచంలో తొమ్మిది శాతం కంటే ఎక్కువగా పిల్లలు, పెద్దలు సాధారణం కంటే అధిక గంటలు పని చేస్తున్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదిక ప్రకారం...వారానికి 47.7 గంటలు పని చేసే కార్మికులు ఉన్న దేశాల జాబితాలో భారత్ ఏడో స్థానంలో ఉన్నది. మరోవైపు కరోనా తర్వాత వర్క్ ఫ్రమ్ హోమ్ సంస్కృతి మొదలు కాగా, ఇంటి నుంచి పని చేసే వారు సగటున 3.6 గంటలు ఎక్కువ సేపు విధి నిర్వహణలో ఉంటున్నారని తేలింది. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఒ.ఇ.సి.డి) గణాంకాల ప్రకారం అధిక పనిగంటల విషయంలో మొత్తం 187 దేశాల్లో భారతదేశానిది 136వ ర్యాంకు. భారతీయ శ్రామికులు సగటున ఏటా 1660 గంటలు పనిచేస్తూ, 2,281 డాలర్ల మేర తలసరి జిడిపి అందిస్తున్నారు.

> పురుషులతో పోలిస్తే మహిళలు అలా అధిక సమయం పని చేయడం చాలా కష్టం. ఒక నివేదిక ప్రకారం మహిళల కంటే పురుషుల వేతనాలు 1.2-1.3 రెట్లు అధికంగా ఉన్నాయి. అంతేకాకుండా ఇంటి పనికి సంబంధించి పురుషుల కంటే మహిళలు రెట్టింపు సమయం వెచ్చిస్తారు. దీంతో పురుషులతో పోలిస్తే వారికి రెస్ట్ తీసుకునే సమయం 24 శాతం తక్కువగా ఉంటుంది. దీంతో అధిక పని గంటల కారణంగా మహిళా కార్మికులపై ఒత్తిడి పెరుగుతున్నది.

వ్యాపార, పారిశ్రామికవేత్తల అభిప్రాయమదే..

ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి, ఓలా భవిష్ అగర్వాల్ కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యాపార, పారిశ్రామికవేత్తలు అధిక పని గంటలకే ఓటు వేస్తున్నారు. 'బాగా తినండి. దృఢంగా ఉండి. అలాగే, రోజుకు 18 గంటలు పని చేయండి' అంటూ బాంబే షేవింగ్ కంపెనీ సీఈఓ శంతను దేశ్‌పాండే గతంలో లింక్డిన్‌లో పోస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. చైనాకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, అలీబాబా వ్యవస్థాపకుడు జాక్‌మా 996 అనే రూల్‌ను ప్రతిపాదించారు. దాని ప్రకారం...ఉద్యోగులు వారంలో ఆరు రోజుల పాటు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పని చేయాలని సూచించారు. ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన సమయంలో ఎలాన్ మస్క్ కూడా సంస్థ మనుగడ కోసం వారానికి వంద గంటలు పని చేయాలని ఉద్యోగులకు మెయిల్ చేశారనే చర్చ జరిగింది.

తీవ్రమైన ఆరోగ్య సమస్యలు



ఆరు రోజుల పని దినాల ఉద్యోగాల్లో వారానికి 70 గంటలు పని చేస్తే రోజుకు 14 గంటలు పని చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం మన ప్రభుత్వ కార్యాలయాల్లో 8 గంటల పనితో 6 రోజుల పని నిర్వహణతో వారానికి 48 గంటలు పని చేస్తున్నారు. అదే ప్రైవేట్ కార్యాలయాల్లో రోజుకు పది గంటల పనితో వారానికి 60 గంటలు పని చేయిస్తున్నారనే చర్చ ఉన్నది. వారానికి 55 లేదా అంత కంటే ఎక్కువ గంటలు పని చేయడం వల్ల హార్ట్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం 35 శాతం పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. 35-40 గంటలు పని చేసే వారితో పోలిస్తే, గుండె జబ్బులతో మరణించే ప్రమాదం 17 శాతం ఎక్కువని చెబుతున్నారు. సుదీర్ఘ పని గంటలు అధిక బరువు, ప్రీడయాబెటిస్, టైప్ 2 మధుమేహం వంటి ప్రమాదాలను కూడా పెంచుతాయని పేర్కొంటున్నారు. వారానికి 69 లేదా అంతకంటే ఎక్కువ గంటలు పనిచేసే వారు వారానికి 40 గంటలు పనిచేసే వారి కంటే తీవ్రమైన నిస్పృహ లక్షణాలను కలిగి ఉంటారని వివరిస్తున్నారు. అంతే కాకుండా ఐ.టి, టేబుల్ వర్క్ లాంటి ఉద్యోగాలు చేసే వారు పది గంటల కంటే ఎక్కువగా కూర్చుంటే మెదడుకు రక్త ప్రసరణ తగ్గడం, ఏకాగ్రత కోల్పోవడం, పనులపై దృష్టి పెట్టలేకపోవడం, డిప్రెషన్, యాంగ్జయిటీ, ఒత్తిడి స్థాయి పెరగడం వంటి సమస్యలు వస్తున్నట్లు తేలింది.

మహిళల పరిస్థితి మరింత దయనీయం

పురుషులతో పోలిస్తే మహిళలు అలా అధిక సమయం పని చేయడం చాలా కష్టం. ఒక నివేదిక ప్రకారం మహిళల కంటే పురుషుల వేతనాలు 1.2-1.3 రెట్లు అధికంగా ఉన్నాయి. అంతేకాకుండా ఇంటి పనికి సంబంధించి పురుషుల కంటే మహిళలు రెట్టింపు సమయం వెచ్చిస్తారు. దీంతో పురుషులతో పోలిస్తే వారికి రెస్ట్ తీసుకునే సమయం 24 శాతం తక్కువగా ఉంటుంది. దీంతో అధిక పని గంటల కారణంగా మహిళా కార్మికులపై ఒత్తిడి పెరుగుతున్నది. దీంతో కార్మిక శక్తిలో మహిళల శాతం రోజురోజుకు తగ్గిపోతున్నదని ప్రపంచబ్యాంకు పేర్కొన్నది.

కార్మిక చట్టాల ప్రకారం...

చాలా దేశాలతో పోల్చుకుంటే మన దగ్గర పని గంటలు ఎక్కువే. అమెరికా, చైనా, జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా లాంటి దేశాల్లో ఇది 40 గంటలే. ఆస్ట్రేలియాలో అయితే 38 గంటలు. అయితే ఓ వైపు అధిక పని గంటలతో మరణాలు సంభవిస్తుండగా...మరోవైపు నిరుద్యోగ శాతం కూడా ప్రపంచ వ్యాప్తంగా రోజురోజుకు పెరిగిపోతున్నది. భారత దేశంలో సంభవిస్తున్న ఆత్మహత్యలలో పది శాతం నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులే కారణంగా తేలుతున్నది. నిరుద్యోగ యువతలో 2 శాతం మందికి 30 ఏళ్లకు కూడా ఉద్యోగాలు దొరకడం లేదు. ఇదిలా ఉండగా వ్యాపార, పారిశ్రామికవేత్తలు పని గంటలు పెంచాలని చెబుతుండడం విమర్శలకు తావిస్తున్నది.

/ వ్యాసకర్త సెల్ : 9640466464 /

జనవాక్యం

ఆషాఢం గుట్టు రట్టు

ఆషాఢ మాసాన అల్లుడూ అత్తా ఒక వాకిట్లో తిరగకూడదట. అందుకని ఈ నెలలో ముహూర్తాలు లేవని పెళ్లి చెయ్యరు. కాని ముహూర్తాలన్నీ పురోహితుల సృష్టి మాత్రమేనని నిన్న బొంబాయిలో అంబానీ కుటుంబంలో జరిగిన వివాహంతో మరోసారి అర్థమైపోయింది. అసలు ముహూర్తాలు మోసం అని, ఇందంతా పురోహితుల పొట్ట కూటి కోసం తప్ప అందులో ఎలాంటి బలం లేదని 2500 సంవత్సరాల క్రితమే చార్వాకులు ఎలుగెత్తి చాటారు. నాలుగు వందల సంవత్సరాల క్రితం ప్రజా కవి వేమన కూడా ముహూర్తాలను ఉతికి ఆరేశాడు. అదే బాటలో సంస్కరణ వాదులు పెరియార్, త్రిపురనేని, గోరా లాంటి వారు ప్రజలను చైతన్య పరిచారు. ఆధునిక విజ్ఞానం ఈ ముహూర్తాలను, గ్రహ బలాలను కొట్టిపారేస్తుంది. జాతకాలు, నక్షత్ర బలం అన్నీ బూటకం అని చెప్తుంది. వివాహానికి కావలసింది ముహూర్తం, లగ్నం, పెళ్లి మంత్రాలు, జాతకాలు కాదు. యువతీ యువకులకు ఒకరి మీద ఒకరికి ప్రేమ, నమ్మకం, ఆప్యాయత. అబ్బాయి, అమ్మాయిలు ఒకరికొకరు ఇష్టపడితే, ఇద్దరి ఫోటోలు, పుట్టిన తేదీలు, ఇద్దరు పెద్దమనుషులతో రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి స్పెషల్ మ్యారేజ్ యాక్ట్-1954 కింద రిజిస్టర్ చేసుకుంటే, 30 రోజుల తరువాత రిజిస్ట్రార్ పెళ్లి అయినట్లు సర్టిఫికెట్ ఇస్తాడు. 50 రూపాయల ఫీజు ఉంటుంది. అంటే 50 రూపాయలతో వివాహం చేసుకోవచ్చు. ఆషాఢం లేదు, గీశాడం లేదు, ఎప్పుడైనా పెళ్లి చేసుకోవచ్చు.

- నార్నె వెంకట సుబ్బయ్య,
ఎ.పి హేతువాదసంఘం అధ్యక్షుడు.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com



'మనీ బిల్లు'పై పిటీషన్ల విచారణకు సుప్రీంకోర్టు ఓకే

న్యూఢిల్లీ : పార్లమెంట్‌లో వివాదాస్పద సవరణలను ఆమోదించడానికి కేంద్రం తీసుకున్న మనీ బిల్లు విధానాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్లను జాబితా చేయడానికి సుప్రీంకోర్టు సోమవారం అంగీకరించింది. రాజ్యాంగ ధర్మాసనాలను ఏర్పాటు చేసినప్పుడు ఈ పిటీషన్లను జాబితా చేస్తామని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ పిటీషన్లదారులు తరపు న్యాయవాది కపిల్ సిబాల్‌కు తెలిపారు. 2019 నవంబర్‌లో మనీబిల్లు చట్టబద్ధతను ప్రశ్నిస్తూ దాఖలైన పిటీషన్‌ను అప్పటి సిజెఐ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తల బెంచ్ ఏడుగురు న్యాయమూర్తుల బెంచ్‌కు నివేదించింది. అప్పటి నుంచి మనీబిల్లుపై సందిగ్ధతలు అదే విధంగా ఉండిపోయాయి. ఆధార్ చట్టం సవరణలతో సహా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌తో సహా 19 ముఖ్యమైన న్యాయ ట్రిబ్యునల్స్‌కు నియామకాలను మార్చడానికి సవరణలను కూడా మోడీ ప్రభుత్వం మనీ బిల్లు విధానంలో ఆమోదించుకుంది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) సవరణలను కూడా మోడీ ప్రభుత్వం మనీ బిల్లు విధానంలోనే ఆమోదించుకుంది. మనీబిల్లు విధానాన్ని సాధారణ చట్టాలకు వినియోగించకూడదని న్యాయ, రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 110(1)లోని క్లాజ్ ఎ నుంచి క్లాజ్ జి వరకూ కూడా ఇచ్చిన వివరణల ప్రకారం మనీబిల్లు విధానాన్ని నిధుల కేటాయింపు, పన్నులకు మాత్రమే వర్తింపచేయాలని అంటున్నారు. మనీ బిల్లును నిర్దిష్ట ఆర్థిక విషయాలకే పరిమితం చేయాలని నిపుణులు చెబుతున్నారు.

గిరిజనులను దెబ్బతీసే రిక్రూట్మెంట్ ప్రక్రియ

- ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లలో కేంద్రీకృత నియామక విధానాన్ని వెనక్కి తీసుకోవాలి
- ఆదివాసీ సంస్కృతి, స్థానిక భాష తెలిసినవారికే ఉద్యోగాలివ్వాలి
- కేంద్ర మంత్రికి బృందాకరత్ లేఖ



న్యూఢిల్లీ : గిరిజన విద్యార్థుల ప్రయోజనాలను దెబ్బతీసేలా వున్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ (ఇఎంఆర్) స్కూళ్లలోని ప్రస్తుత కేంద్రీకృత రిక్రూట్‌మెంట్ ప్రకియను వెనక్కి తీసుకోవాలని సిపిఎం కోరింది. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ సోమవారం నాడు కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జ్యుయల్ ఓరమ్‌కు ఈ మేరకు ఒక లేఖ రాశారు. గిరిజన సంస్కృతీ సాంప్రదాయాలు, ముఖ్యంగా స్థానిక భాష తెలిసినవారిని మాత్రమే అక్కడ రిక్రూట్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

దేశవ్యాప్తంగా ఇఎంఆర్ పాఠశాలల్లో చదువుతున్న ఆదివాసీ విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఆదివాసీ విద్యార్థులకు ఉత్తమ విద్యా పద్ధతులను, అవకాశాలను అందించేందుకు ఈ పాఠశాలలు ఉద్దేశించబడ్డాయి. ఆదివాసీ సంస్కృతులు, వారి భాషలు, అవసరాలను అర్థం చేసుకోవడానికి బోధనా సిబ్బంది నిబద్ధతతో, సున్నితత్వంతో పనిచేయడం ఎంతో అవసరం. దురదృష్టవశాత్తూ, ఈ ఇఎంఆర్ స్కూళ్ల బోధనా, బోధనేతర సిబ్బంది అలాగే ప్రిన్సిపాల్ పదవులను భర్తీ చేయడానికి ప్రస్తుతం అనుసరిస్తున్న రిక్రూట్‌మెంట్ పద్ధతి లోపభూయిష్టంగా వుందని బృందాకరత్ ఆ లేఖలో పేర్కొన్నారు. దీన్ని సవరించని పక్షంలో ఈ పాఠశాలలు ఏ లక్ష్యంతో ఏర్పాటు చేశారో ఆ ప్రయోజనమే దెబ్బతింటుందని అన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు జాతీయ గిరిజన విద్యార్థుల విద్యా సొసైటీ (ఎన్‌ఇఎస్‌టిఎస్) అనుసరిస్తున్న కొత్త రిక్రూట్‌మెంట్ పద్ధతి గురించి ఆమె ప్రస్తావించారు. గతంలో రిక్రూట్‌మెంట్‌ను రాష్ట్ర అధికారులు నిర్వహించేవార. రాబోయే ఐదేళ్లలో ఇఎంఆర్ పాఠశాలలకు 38వేల మంది సిబ్బందిని కేంద్ర సంస్థ ఎన్‌ఇఎస్‌టిఎస్ రిక్రూట్ చేస్తుందని గత బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఆదివాసీల సంస్కృతుల గురించి ఎవరికీ అవగాహన వుండనవసరం లేని రీతిలో ఈ కేంద్రీకృత పరీక్షను రూపొందించారు. పైగా ఆశ్చర్యం గొలిపే రీతిలో ఈ పరీక్ష రాసే అభ్యర్థులందరికీ ఇంగ్లీషు, హిందీల్లో ప్రావీణ్యత వుండడం తప్పనిసరి చేశారు కానీ రాష్ట్ర భాష గురించి అస్సలు పట్టించుకోకపోవడం విచారకరం. ఇక ఆదివాసీల కమ్యూనిటీల గురించి అస్సలు తెలియదు. రాష్ట్ర భాషను ఎందుకు ఇంతలా నిర్లక్ష్యం చేస్తున్నారు? ఆదివాసీ సంస్కృతులు, భాషల గురించి తెలిసి వుండాల్సిన నిబంధనలు ఎందుకు చేర్చలేదు? దక్షిణ లేదా తూర్పు, ఈశాన్య భారతాలకు చెందిన రాష్ట్రాల్లో మాట్లాడే భాష కాని హిందీని ఎందుకు బలవంతంగా రాష్ట్రాలపై రుద్దుతున్నారు? పైగా రిక్రూట్ అయినవారు రెండేళ్లలోగా స్థానిక భాష నేర్చుకోవాలని కోరుతున్నారు. ఇది సాధ్యమేనా? ఒకవేళ సాధ్యమైతే పిల్లలకు విద్య నేర్పేటప్పుడు భాషే ప్రధాన అడ్డంకిగా మారుతున్నందున ఈ రెండేళ్ళలో జరిగిందేమిటి? నిజానికి, తమది కాని భాషకు సర్దుకుపోవాల్సిన పరిస్థితి పిల్లలకు ఏర్పడుతోంది. వారు నేర్చుకునే క్రమంలో అనేక తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొంటారు. ఇఎంఆర్‌లు మారుమూల ప్రాంతాల్లో వుంటాయి. దీనివల్ల స్థానికేతరులైన ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది ఏదో ఒక సాకుతో పాఠశాలలకు డుమ్మా కొట్టే అవకాశాలే ఎక్కువ. ఇప్పటికే డ్రాపౌట్స్ పెరిగాయి. ఇలా రిక్రూట్ అయిన టీచర్లలో ఎక్కువమంది తమ స్వస్థలాలకు, తమ కుటుంబాలకు దగ్గరగా వుండే ప్రాంతాలకు బదిలీ చేయించుకోవాలని కోరుకుంటారు. నిజానికి, ఇలా బదిలీల కోసం చాలా అభ్యర్థనలు వచ్చాయని, అందువల్ల పోస్టింగ్‌లు ఇచ్చిన అభ్యర్థులందరూ తమ పోస్టింగ్‌ను మార్చాలని కోరుతూ ఎన్‌ఇఎస్‌టిఎస్ ఆఫీసుకు రావద్దని గిరిజన వ్యవహారాల వెబ్‌సైట్‌లోనూ మరీ ముఖ్యంగా ఎన్‌ఇఎస్‌టిఎస్ వెబ్‌సైట్‌లోనూ పేర్కొన్నారు. ప్రస్తుతం, పోస్టింగ్ మార్చాలని కోరుతున్న అభ్యర్థనలు వేటినీ పరిగణించడం లేదు. ఇది కాకుండా, ఒకవేళ జరిగితే బదిలీలు ఎన్‌ఇఎస్‌టిఎస్ వెబ్‌సైట్‌లోని ట్రాన్స్‌ఫర్ పోర్టల్ ద్వారా జరగాలి. బదిలీ విధానం రూపొందించిన తర్వాత ఈ పోర్టల్ అందుబాటులోకి రావాలి.

విద్యార్థుల ప్రయోజనాలకు హామీ కల్పించేందుకు అత్యుత్తమమైన మార్గం ఏమంటే, ఇఎంఆర్ స్కూళ్లలోని బోధన, బోధనేతర సిబ్బందికి కచ్చితంగా విద్యార్థులు మాట్లాడే భాష తెలిసి వుండాలి. విద్యార్థులు నివసించే సాంస్కృతిక సమాజ కట్టుబాట్లు, ఆచార, సాంప్రదాయాలు తెలిసి వుండాలని బృందాకరత్ సూచించారు. అందువల్ల స్థానికులను మాత్రమే రిక్రూట్ చేసుకునే విషయాన్ని పరిశీలించాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇందుకు సంబంధించి అనేక ఉదాహరణలు ఉన్నాయి. గిరిజనుల ప్రాబల్యం గల ప్రాంతాల్లో రెగ్యులర్ అటెండెన్స్‌కు, బోధనకు ఎస్‌టి టీచర్లకు వంద శాతం రిజర్వేషన్ వుంది. జస్టిస్ అరుణ్ మిశ్రా నేతృత్వంలోని సుప్రీం బెంచ్ దీని కొట్టివేయడంతో, రిక్రూట్‌మెంట్ నిబంధనలను మార్చేశారు. ఆ విధంగా ఎస్‌టియేతర కమ్యూనిటీలకు చెందినవారు రిక్రూట్ అయ్యారు. వారు స్కూళ్ళకు రెగ్యులర్‌గా వెళ్ళలేదని తేలింది. దానివల్ల పిల్లలు బాగా ఇబ్బంది పడ్డారు. జెఎస్ఎల కోసం తెలంగాణాలోని ఖాళీలను ఎన్‌ఇఎస్‌టిఎస్ కేంద్రీకృత రిక్రూట్‌మెంట్ పద్ధతిలో 47మందిని నియమిస్తే 44మంది హర్యానా రాష్ట్రానికి చెందినవారే వున్నారు. ఒక్కరు కూడా తెలంగాణాకు చెందినవారు లేరు. తెలంగాణాకు చెందినవారికి హిందీలో ప్రావీణ్యత లేకపోవడమే కారణం. కానీ తెలుగులో వారికి వున్న ప్రావీణ్యత ఏ దశలోనూ ఎక్కడా పరిగణనలోకి సుకోలేదు. అందువల్ల ప్రస్తుతం అనుసరిస్తున్న ఈ పద్ధతి రాజ్యాంగ ఫెడరల్ స్వభావంపై దాడిగానే చూడాలి. అంతేకాదు ఇది ఇఎంఆర్‌ల లక్ష్యాలనే దెబ్బతీసేలా ఉన్నాయని బృందా కరత్ ఆ లేఖలో పేర్కొన్నారు.

గిరిజన విద్యార్థులకు సాయం చేయడానికి ఇఎంఆర్ స్కూళ్ల వ్యవస్థ చాలా ముఖ్యమైనది. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని ప్రస్తుతమున్న రిక్రూట్‌మెంట్ పద్ధతిని మార్చాల్సిన ఆవశ్యకత గురించి బృందాకరత్ నొక్కి చెప్పారు.. ఈ అంశంపై తక్షణమే దృష్టి సారించి తగు పరిష్కారం చూపాలని ఆమె కోరారు.

కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిగా కొత్తగా బాధ్యతలు చేపట్టినందుకు తొలుత మంత్రికి ఆమె తన అభినందనలు తెలియజేశారు.

ఎలాంటి విచారణ లేకుండా

1400 రోజులుగా జైల్లోనే...

- జెఎన్‌యు స్కాలర్ ఉమర్ ఖలీద్‌కు న్యాయం జరిగేనా?



న్యూఢిల్లీ : జెఎన్‌యులో పిహెచ్‌డి చేసిన ఉమర్ ఖలీద్ ఎలాంటి విచారణ లేకుండా 1400 రోజులుగా జైలులో మగ్గుతున్నారు. ఆయనకు న్యాయం సుదూర స్వప్నంగానే మిగిలిపోయింది. 2020 సెప్టెంబరులో ఢిల్లీలో అల్లర్లు రెచ్చగొట్టారని ఆరోపిస్తూ ఢిల్లీ పోలీసులు ఖలీద్‌ను అరెస్టు చేశారు. అప్పటి నుండి తీహార్ జైల్లో ఉమర్ ఖలీద్ ఉన్నారు . ఫైడర్ డోస్టోఎవ్స్కీ రచించిన 'ది బ్రదర్స్ కరమజోవ్', మనోజ్ మిట్టా రచించిన 'క్యాస్ట్ ప్రైడ్: బ్యాటల్స్ ఆఫ్ ఈక్వలిటీ ఇన్ హిందూ ఇండియా' వంటి పుస్తకాలను చదువుతూ ఉమర్ ఖలీద్ జైలు జీవితాన్ని గడుపుతున్నాడు. సిఎఎ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలు కారణంగానే ఈ అల్లర్లు చోటుచేసుకున్నాయని ఢిల్లీ పోలీసులు ఆరోపిస్తున్నారు. ఖలీద్‌తో పాటు సిఎఎ ఆందోళనల్లో పాల్గొన్న షర్జీల్ ఇమామ్ వంటి వారితో పాటు మొత్తంగా 20 మందిని ఈ అల్లర్ల కేసులో ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. ఈ 20 మందిలో అరెస్టయిన వారిలో ఖలీదే చివరి వ్యక్తి. ఉమర్ ఖలీద్‌పై పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. వీటిలో ఒకదాన్ని ఎత్తివేశారు. మరొక కేసులో ఇప్పటి వరకూ ఖలీద్‌కు వ్యతిరేకంగా ఛార్జీషీట్ దాఖలు చేయలేదు. మరోవైపు దిగువ కోర్టుల నుంచి అత్యున్నత న్యాయస్థానాల వరకూ ఖలీద్‌కు బెయిల్ ఇవ్వడానికి నిరాకరిస్తూ వస్తున్నాయి. ఉమర్ ఖలీద్ జెఎన్‌యులో పిహెచ్‌డిని పూర్తి చేసుకున్నారు. 'కాంటెస్టింగ్ క్లెయిమ్స్ అండ్ కాంటిజెనిసిస్ ఆఫ్ ది రూల్ ఆన్ ఆదివాసిస్ ఎట్ జార్ఖండ్' అనే అంశపై ఖలీద్ పిహెచ్‌డి అందుకున్నారు. ఈ థీసెస్‌ను యూనివర్శిటీ ముందుగా అంగీకరించలేదు. 2018లో కోర్టులు పదేపదే ఆదేశించిన తరువాత యూనివర్శిటీ ఈ థీసెస్‌ను అంగీకరించింది. జెఎన్‌యులో 2016 ఫిబ్రవరి 9న కార్యక్రమాల ద్వారా ఇతర విద్యార్థి నాయకులు కన్నయ్య కుమార్, షెహ్లా రషీద్‌తో పాటు ఖలీద్ వెలుగులోకి వచ్చాడు. ఈ ఎనిమిది సంవత్సరాల్లో వీరు వేర్వేరు రాజకీయ మార్గాల్లో ప్రయాణం చేస్తున్నారు. ఈ సంఘటనల తరువాత జెఎన్‌యు అధికారులు ఖలీద్‌ను నియంత్రించడానికి ప్రయత్నించారు. ఖలీద్‌పై 'బలవంతపు చర్య' తీసుకోవద్దని కోర్టు ఆదేశించడంతో ఆగారు.. సిఎఎ వ్యతిరేక ఆందోళనల్లో ఖలీద్ చురుగ్గా పాల్గొన్నారు. ఎలాంటి విచారణ లేకుండా ఏళ్ల తరబడి ఖలీద్‌ను జైల్లో ఉంచడంపై ఆయన భార్య బానోజ్యోత్స్న లాహిరి ఆందోళన వ్యక్తం చేశారు. . 'మాకు కనుచూపు మేర న్యాయం కనిపించడం లేదు. చాలా కష్టమైన పరిస్థితుల్లో ఉన్నాం' అని అన్నారు. గత వారంలో తీహార్ జైల్లో ఖలీద్‌ను ఆమె కలుసుకున్నారు. వారానికి ఒకసారి సందర్శకులను కలవడానికి కోర్టు ఖలీద్‌కు అనుమతించింది. 2021 జులైలో మొదటిసారిగా ఖలీద్ సెషన్స్ కోర్టులో బెయిల్ దరఖాస్తు చేసుకున్నారు. 2022 మార్చి 24న సెషన్స్ కోర్టు ఈ పిటీషన్‌ను తిరస్కరించింది. తరువాత వివిధ కోర్టులు ఖలీద్ బెయిల్ పిటీషన్‌ను వివిధ కారణాలతో తిరస్కరించాయి.

ఢిల్లీ అల్లర్లు 2020 కేసులో మొత్తం 20 మందిని అరెస్టు చేయగా వీరిలో ఆరుగురికి మాత్రమే బెయిల్ లభించింది. మిగిలిన 14 మంది ఇంకా కటకటాల వెనుక మగ్గుతున్నారు.

జ్యోతిజగ్తాప్‌కి మధ్యంతర బెయిలు నిరాకరించిన సుప్రీం

కార్యకర్త, కళాకారిణి జ్యోతిజగ్తాప్‌కి మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం బెయిల్ పిటీషన్‌పై విచారణను వాయిదా వేసింది. 2022 అక్టోబర్ 17న బాంబే హైకోర్టు బెయిల్ ఇవ్వడానికి నిరాకరించడాన్ని సవాలు చేస్తూ జ్యోతి జగ్తాప్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

ఆగస్టు 9 నుంచి రాజ్యాంగ పరిరక్షణ వారోత్సవాలు

- 9న క్విట్ కార్పొరేట్, కమ్యూనల్ డే
- బడ్జెట్ కేటాయింపులపై ఎంపిలు, కేంద్ర మంత్రులకు వినతులు
- ఎఐఎడబ్ల్యుయు జనరల్ కౌన్సిల్ పిలుపు



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న బి. వెంకట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆగస్టు 9 నుంచి 14 వరకు రాజ్యాంగ పరిరక్షణ వారోత్సవాలు జరపాలని వ్యవసాయ కార్మిక సంఘం జనరల్ కౌన్సిల్ పిలుపునిచ్చింది. తమిళనాడు తిరుచిరాపల్లిలో ఆదివారం ప్రారంభమైన అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) జాతీయ కౌన్సిల్ సమావేశం సోమవారం ముగిసింది. క్విట్ ఇండియాడేను పురస్కరించుకుని ఆగస్టు 9న క్విట్ కార్పొరేట్, కమ్యూనల్ డే పాటించాలని పిలుపునిచ్చింది. బడ్జెట్ కేటాయింపుల కోసం ఎంపీలకు, కేంద్ర మంత్రులకు వినతులు అందజేయాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశాలకు ఎఐఎడబ్ల్యుయు జాతీయ అధ్యక్షులు ఎ విజయ రాఘవన్ అధ్యక్షత వహించారు. భూ కేంద్రీకరణను బద్దలు కొట్టాలని భూ పంపిణీ చేపట్టాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు ప్రవేశపెట్టగా, ఆంధ్రప్రదేశ్ కమిటీ నిర్మాణ రిపోర్టును దడాల సుబ్బారావు, ఉద్యమ సమీక్షను కంకణాల ఆంజనేయులు ప్రవేశపెట్టారు. తెలంగాణ ఉద్యమ సమీక్షను ఆ రాష్ట్ర కార్యదర్శి పి వెంకటరాములు ప్రవేశపెట్టారు. ఎఐఎడబ్ల్యుయు జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ మాట్లాడుతూ.. బడ్జెట్‌లో ఉపాధికి రూ.2.5 లక్షల కోట్లు కేటాయించాలని, వివిధ రకాల పెన్షన్లు కనీసం రూ.5 వేలు ఉండేలా చూడాలని, , పక్కా గృహాల నిర్మాణానికి ఒక్కో లబ్ధిదారునికి కేంద్రం వాటా కింద రూ.5 లక్షలు ఇవ్వాలని , విద్య, వైద్య రంగాలకు జిడిపిలో ఆరు శాతం చొప్పున బడ్జెట్‌లో నిధులు కేటాయించా లని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో సామాన్యులకు సంక్షేమ పథకాలు, భూమి, ఉపాధి, విద్య, వైద్యం ఆహారం వంటి అంశాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, లేకపోతే దేశ వ్యాప్త ఉద్యమాలకు దిగుతామని హెచ్చరించారు. వీరోచిత పోరాటాలు, అశేష త్యాగాలతో దేశ ప్రజలు పోరాడి సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని బిజెపి మద్దతుతో కార్పొరేట్, కమ్యూనల్ శక్తులు కబలిస్తున్నాయని ఆయన విమర్శించారు. స్వాతంత్ర్యోద్యమం సమానత్వాన్ని సాధిస్తామని, అంటరానితనాన్ని నిర్మూలిస్తామని, అణగారిన తరగతులకు అండగా ఉంటామని హామీ ఇస్తే, నేడు బిజెపి పాలకులు వాటికి తిలోదికాలిస్తున్నారని అన్నారు. ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో రూ.2.5 లక్షల కోట్లు నిధులు కేటాయించాల్సి ఉండగా, కేవలం రూ.60 వేల కోట్లకు కుదించి పేదలకు అన్యాయం చేసే చర్యలకు పాలకులు పాల్పడుతున్నారని విమర్శించారు. ఆర్టికల్ 39 ప్రకారం భూ పంపిణీ, సంపద వికేంద్రీకరణ జరగాలని చెబుతుంటే దానికి భిన్నంగా పాలకులు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఇటువంటి స్థితిలో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మరో స్వాతంత్ర్య పోరాటానికి సంసిద్ధులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ట్రంప్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసే

రిపబ్లికన్ సదస్సుకు గట్టి భద్రత

వాషింగ్టన్ : అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన నేపథ్యంలో మిల్‌వాకేలో జరుగుతున్న రిపబ్లికన్ పార్టీ కీలక సదస్సుకు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ సదస్సులో ట్రంప్ అభ్యర్థిత్వాన్ని రిపబ్లికన్ పార్టీ అధికారికంగా ప్రకటించనున్నారు. ట్రంప్ తన వైస్ ప్రెసిడెంట్ అభ్యర్థిని తొలి రోజే ప్రకటించనున్నారు. భద్రతా పరంగా ఎలాంటి లోపం లేకుండా చూడాలని అధ్యక్షుడు బైడెన్ సీక్రెట్ సర్వీస్‌ను ఆదేశించారు. విస్కాన్సిన్ రాష్ట్రంలోని మిల్‌వాకేలో సోమవారం ప్రారంభమైన ఈ సదస్సు గురువారం వరకు కొనసాగుతుంది. ఇప్పటికే సిటీ సెంటర్‌లో భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు వీధులను మూసివేశారు. సదస్సు జరిగే కేంద్రం చుట్టూ డజన్ల సంఖ్యలో గస్తీ బృందాలు తిరుగుతున్నాయి.

సదస్సు చివరి రోజు గురువారం ట్రంప్ ప్రసంగించనున్నారు. ఆదివారం పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ర్యాలీ సందర్భంగా ట్రంప్‌పై హత్యాయత్నం జరిగింది. రిపబ్లికన్ పార్టీకే చెందిన 20ఏళ్ల యువకుడొకరు తుపాకీతో కాల్పులు జరపడంతో ఆయన కుడి చెవికి గాయమైంది. వెంటనే స్పందించిన సీక్రెట్ సర్వీస్ అధికారి ఒకరు కాల్పులు జరిపిన దుండగుడిని అక్కడికక్కడే కాల్చి చంపారు.

నీట్ కేసుల బదిలీపై మీరేమంటారు?

- విద్యార్థులకు సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ : నీట్ పరీక్షలో అక్రమాలు, ప్రశ్నా పత్రాల లీకేజీలపై వివిధ హైకోర్టుల్లో దాఖలు చేసిన పిటిషన్లన్నింటినీ సుప్రీం కోర్టుకు బదిలీ చేయాల్సిందిగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) అభ్యర్థనపై స్పందనలు తెలియజేయాల్సిందిగా విద్యార్థులను సుప్రీంకోర్టు కోరింది. ఈ మేరకు విద్యార్థులకు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ సోమవారం నోటీసులు జారీ చేసింది. అధీకృత రూలింగ్ కోసం వివిధ హైకోర్టుల్లో పెండింగ్‌లో వున్న కేసులను సుప్రీంకు బదిలీ చేయాలని ఎన్‌టిఎ కోరింది. తాజాగా నీట్ పరీక్ష నిర్వహించాలన్న డిమాండ్ నుండి ఎన్‌టిఎను రద్దు చేయాలన్న డిమాండ్ వరకు వివిధ డిమాండ్లపై మొత్తంగా 40 పిటిషన్లు వేర్వేరుగా దాఖలయ్యాయి. వాటినన్నింటినీ సుప్రీంకు బదిలీ చేయాలంటూ ఎన్‌టిఎ పిటిషన్ వేసింది. 18న నీట్ కేసును సుప్రీం విచారించాల్సి వుంది. తిరిగి పరీక్షను నిర్వహించాలా? వద్దా? అనేది సుప్రీం కోర్టు ముందున్న ప్రధానమైన ప్రశ్నగా వుంది. పరీక్ష రాసిన వాళ్లలో తప్పులు చేసినవారు వున్నారా? లేదా? వుంటే వారిని అమాయకులైన విద్యార్థుల నుండి వేరు చేయడానికే తమ మొదటి ప్రాధాన్యత అని కోర్టు ఇప్పటికే చెప్పింది.

ప్రత్యేక హోదా కోసం నితీష్, బాబు ఏం చేస్తున్నారు? : జైరాం రమేష్

న్యూఢిల్లీ : బీహార్‌కు ప్రత్యేక హోదా డిమాండ్ సాధన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి, జెడి(యు) నాయకులు నితీష్‌కుమార్ ఏమి చేస్తున్నారని కాంగ్రెస్ ప్రశ్నించింది. ప్రస్తుతం బీహార్‌కు ప్రత్యేక హోదా తీసుకోరాగల స్థితిలో ఉన్న నితీష్‌కుమార్ దీని కోసం మరింత ఒత్తిడి తేవాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్) జైరాం రమేష్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు నాయుడికి కూడా ఇదే వర్తిస్తుందని ఆయన సోమవారం ఎక్స్‌ల పోస్ట్ చేశారు. ఈ నెల 12న విడుదల చేసిన నీతి ఆయోగ్ సుస్థిర అభివృద్ధి (ఎన్‌డిజి) ఇండియా ఇండెక్స్ 2023-24 తరువాత బీహార్ సీనియర్ మంత్రులు బీహార్‌కు ప్రత్యేక కేటగిరీ హోదా (ఎస్‌సిఎస్) లేదా ప్రత్యేక ప్యాకేజి ఇవ్వాలని డిమాండ్ చేయడాన్ని ఆయన తప్పుపట్టారు.

సహాయక శిబిరాలపైనా బాంబులు

- పిల్లలు సహా 17మంది మృతి

గాజా : సెంట్రల్ గాజాలో మఘజి, బురెజిల్లోని సహాయక శిబిరాలపై ఇజ్రాయిల్ బలగాలు విరుచుకుపడ్డాయి. అపాచి హెలికాప్టర్ గన్‌షిప్‌లు, ఫిరంగులతో జరిగిన ఈ దాడుల్లో 17 మంది మరణించారు. వీరిలో పిల్లలే ఎక్కువగా ఉన్నారు. మరో 80 మంది గాయపడ్డారు. నస్రత్ శరణార్థ శిబిరంలో నిర్వాసితులైన వారి కోసం ఐక్యరాజ్య సమితి నిర్వహిస్తున్న సహాయక శిబిరంపైనా ఇజ్రాయిల్ క్షిపణుల వర్షం కురిపించింది. ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణ కాండలో ఇంతవరకు 38,664మంది పాలస్తీనీయులు చనిపోయారు. మరో 89,097మంది గాయపడ్డారు. డేర్ అల్ బాలాహెలో ఒక ఇంటిపై జరిగిన దాడిలో ముగ్గురు పాలస్తీనియులు చనిపోయారు. మరోవైపు బెర్లిన్‌లో ఆదివారం వేలాది మందితో పాలస్తీనా సంఘీభావ ర్యాలీ జరిగింది. దీనిని అణచివే సేందుకు జర్మనీ పోలీసులు నిర్బంధాన్ని ప్రయోగించారు. జపాన్‌లోని ఒసాకా రాష్ట్రంలోని నంబా నగరంలో సంఘీభావ ప్రదర్శనలు జరిగాయి.

నేపాల్ ప్రధానిగా ఓలి ప్రమాణ స్వీకారం

ఖాట్మండు : నేపాల్ కొత్త ప్రధానిగా కె.పి.శర్మ ఓలి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. నాలుగోసారి ప్రధానిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రపతి భవన్‌లోని శీతల్ నివాస్‌లో అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్, ఓలి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం.. ఓలి ప్రమాణ స్వీకారం అనంతరం 30 రోజులలోపు పార్లమెంటులో తన బలాన్ని నిరూపించాల్సి వుంది. 275 సీట్లు కలిగిన పార్లమెంట్ ప్రతినిధుల సభలో ఓలి విశ్వాసపరీక్షలో నెగ్గాలంటే కనీసం 138 ఓట్లు కావాల్సి వుంది. ఓలికి భారత ప్రధాని మోడీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శుభాకాంక్షలు తెలిపారు.

బిజెపితో చెలిమి ప్రమాదకరం

(మొదటి పేజీ తరువాయి)

వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అందుకు తగిన విధివిధానాలు రూపొందించాలని కోరారు. అమరావతి నిర్మాణం మూడేళ్లలో పూర్తి చేస్తామని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ప్రకటించారన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రానికి రాజధాని లేకుండానే టిడిపి, వైసిపి పాలన సాగించాయని వివరించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేయకుండా వైసిపి ప్రభుత్వానికి అప్పగిస్తే, అధికారంలోకి వచ్చిన జగన్ అటువైపు చూడనే లేదన్నారు. ప్రస్తుతం మళ్లీ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున గతంలో చేసిన తప్పిదాలు మళ్లీ చేయకుండా రాజధాని నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా రాజధాని మార్పు చేసేందుకు వీలులేని విధంగా పకడ్బందీగా శాసనసభలో చట్టాన్ని రూపొందించాలన్నారు. విలేకర్ల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లలో అడ్డగోలు దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

తగ్గిపోయిందని చెప్పారు. నెల్లూరు జిల్లాలో క్వార్ట్జ్, సిలికాశాండ్ లీజుదారులను బెదిరించి వారికి నచ్చిన వారికి అమ్ముకున్నారని చెప్పారు. సొంత సిమెంటు ప్యాక్టరీలకు లేటరైట్ తోలుకున్నారని అన్నారు.

పోలవరం కుడికాలువ మట్టి రూ.800 కోట్లు

పోలవరం కుడికాలువను కట్టను తవ్వేశారని, దీని విలువ రూ.800 కోట్ల వరకూ ఉంటుందని చెప్పారు. అమరావతిలో రోడ్లను తవ్వుకుపోయారని అన్నారు. టిడిపి హయాంలో ఆరువేల మెట్రిక్ టన్నుల ఎర్ర చందనాన్ని ప్రభుత్వం అమ్మితే వైసిపి హయాంలో 836 టన్నుల మాత్రమే అమ్మారని, మిగిలింది దోచుకున్నారని తెలిపారు. స్మగ్లింగ్ ఆదాయాలతో రాజకీయాలు చేశారని పేర్కొన్నారు. పుంగనూరు, చిత్తూరు, పల్నాడు ప్రాంతాల్లో అడవులను పెద్దఎత్తున ధ్వంసం చేశారని వివరించారు. కర్నూలు జిల్లాలో బ్రహ్మంగారు కాలజ్ఞానం రాసిన రవ్వలకొండను తవ్వేశారని, విశాఖలో రుషికొండను తవ్వేసి రూ.500 కోట్లు వెచ్చించి ప్యాలెస్ కట్టారని చెప్పారు. అవినీతి క్రమాలు, భూ కబ్జాలపై ఫిర్యాదులు చేసేందుకు టోల్‌ఫ్రీ నెంబరు తీసుకొస్తామని వివరించారు. భూసర్వేను నిలిపేస్తున్నామని అన్నారు.




మీకోసం

చేతులు కడుక్కునే లిక్విడ్‌లో దూదిని ముంచి దుమ్ము పట్టిన లెదర్ బ్యాగులను తుడిస్తే కొత్తవాటిలా మెరుస్తాయి.

జీవన సౌరభం

చేయవలసిన పనిని చేయకపోవడం, చేయకూడని పనిని చేయాలనుకోవడం రెండూ తప్పే.

బెల్లం జిలేబి




ధృవ ఐదో తరగతి చదువుతున్నాడు. ఆదివారం కావటంతో సాయంత్రం ఇంటి ముందు స్నేహితులతో ఆడుకుంటున్నాడు. ఇంతలో తండ్రి బైక్ తీయటం గమనించాడు. పరుగున వెళ్లి 'నేనూ వస్తాను నాన్నా!' అన్నాడు. 'సరే! అమ్మకు చెప్పి రా' అన్నాడు తండ్రి. అమ్మకి చెప్పి నాన్నతో బజారుకు వెళ్లాడు ధృవ. బైక్ వేగంగా పోతుంది. ధృవ రోడ్డుకి ఇరువైపుల దుకాణాలను చూస్తున్నాడు. రోడ్డు పక్కనే ఉన్న జిలేబీ దుకాణం దగ్గర బైక్‌ని ఆపి, ధృవని కిందికి దించాడు నాన్న. జిలేబీలని చూడగానే ధృవకి నోట్లో నీళ్లు ఊరాయి. తనకెంతో ఇష్టమైన పంచదార జిలేబీ తీసుకుని అక్కడే తినడం మొదలుపెట్టాడు.

ఇంతలో ఒక వృద్ధుడు దుకాణం వద్దకు వచ్చాడు. అతనికి కళ్లు సరిగ్గా కనపడటంలేదు. జేబు తడుముకుంటూ డబ్బులు తీసి షాపతనికి ఇచ్చి, బెల్లం జిలేబీ కావాలన్నాడు. దుకాణదారు అతని వద్ద డబ్బులు తీసుకుని పంచదార జిలేబీ ఇచ్చాడు. ధృవ ఇదంతా గమనించాడు. వృద్ధుడు పంచదార జిలేబీ తినబోతుండగా 'తాతా! ఇది బెల్లం జిలేబీ కాదు.. పంచదార జిలేబీ' అన్నాడు.

'అదేంటి! నేను అడిగింది బెల్లం జిలేబీ కదా!.' 'కానీ ఇక్కడ బెల్లం జిలేబీ లేదు. అందుకే షాపు యజమాని పంచదార జిలేబీ ఇచ్చి నిన్ను మోసం చేయాలనుకున్నాడు' అని చెప్పాడు ధృవ.

దుకాణదారుడు తను చేసిన తప్పుని ఒప్పుకున్నాడు. డబ్బులు తిరిగి ఇచ్చేశాడు. 'నాకు చూపు సరిగ్గా ఆనదు. పైగా మధుమేహం ఉన్నది. నేను పంచదార తినకూడదు. జిహ్వాచాపల్యం ఆపుకోలేక బెల్లం జిలేబీ తిందామని వచ్చాను. నువ్వు నన్ను హెచ్చరించకపోతే, పంచదార జిలేబీ తిని, ఆస్పత్రికి వెళ్లాల్సి వచ్చేది. చిన్నవాడివైనా తప్పును ఎత్తిచూపావు' అని ధృవని వృద్ధుడు ఎంతో మెచ్చుకున్నాడు.

- తమ్మవరపు వెంకట సాయి సుచిత్ర,
94923 09100.



జత పరచండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని బొమ్మలు వాటికి ఎదురుగా ఆ బొమ్మల నీడలు ఉన్నాయి. ఏ బొమ్మకు ఏ నీడ జతవుతుందో చూడండి. ఉదాహరణకు ఒకటి ఇచ్చాం.

నేను గీసిన బొమ్మ



షేక్ సుహానా,
ఏడవ తరగతి,
నారాయణ స్కూల్,
పులివెందుల, కడప జిల్లా.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

షూ దుర్వాసనకు చెక్ పెట్టేద్దాం

వర్షాకాలంలో సాధారణంగా షూ నుంచి దుర్వాసన వస్తుంటుంది. షూ అపరిశుభ్రతతో పాటు పాదాల నుంచి వచ్చే దుర్గంధం కూడా దీనికి కారణం కావొచ్చు. ఇంట్లో వుండే వస్తువులతోనే ఈ చెడు వాసనను నియంత్రించవచ్చు.



పాదాల శుభ్రత ఇలా.. : వెడల్పాటి బకెట్లో సగం వరకు నీటిని తీసుకోవాలి. ఆ నీటిలో బేకింగ్ సోడా వేసి బాగా కలపాలి. తర్వాత ఆ నీటిలో పాదాలను పది నిమిషాల పాటు ఉంచాలి. తర్వాత కాళ్లను బయటకు తీసి కాటన్ గుడ్డతో అరికాళ్లు, కాలి వేళ్లను బాగా తుడవాలి. ఇలా రోజూ చేస్తే పాదాల వాసన క్రమంగా తగ్గుతుంది.

- ఒక బకెట్‌లో పాదాలు మునిగేంత వరకు గోరువెచ్చని నీటిని పోసి, ఒక టేబుల్ స్పూన్ బేకింగ్ సోడా, అదే మొత్తంలో నిమ్మరసం వేసి బాగా కలపాలి. తర్వాత ఈ నీటిలో పాదాలను 10 నిమిషాల పాటు ఉంచాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే సమస్య తగ్గుతుంది.
- పాదాలు మునిగేంత నీళ్లను తీసుకుని ఏదైనా నూనె (యూకలిప్టస్, లెమన్ గ్రాస్, పిప్పరమెంటు, ఎసెన్షియల్ ఆయిల్ మొదలైనవి) ఐదు నుంచి ఆరు చుక్కలు వేయాలి. ఆ నీటిలో కనీసం 10 నిమిషాల పాటు పాదాలను ఉంచాలి. తర్వాత పాదాలను బయటికి తీసి బాగా తుడుచుకోవాలి.
- ఒక బకెట్ గోరువెచ్చని నీటిలో ఒక కప్పు ఎప్సమ్ సాల్ట్ మిక్స్ చేసి అందులో పాదాలను ఉంచాలి. ఇలా వారానికి రెండుసార్లు చేయాలి.
- ఒక బకెట్ గోరువెచ్చని నీటిలో అరకప్పు వెనిగర్ వేసి పాదాలను 15 నిమిషాల పాటు ఉంచాలి. ఇలా వారానికి 2-3 సార్లు చేస్తే ఉపయోగకరం.
- రోజుకు కనీసం రెండుసార్లు పాదాలను సబ్బుతో శుభ్రం చేసుకున్నా దుర్వాసన సమస్య తగ్గుతుంది.
- రోజూ సాక్స్ మార్చాలి. ఉతక్కుండా పదే పదే ఉపయోగించొద్దు. అలాగే సాక్స్ తడిగా ఉన్నా ఉపయోగించకూడదు.

షూ శుభ్రత ఇలా .. : రసం పిండేసిన నిమ్మకాయ, నారింజ తొక్కలను రాత్రంతా బూట్లలో వేసి ఉంచితే వాటి నుంచి వచ్చే దుర్వాసన తొలగిపోతుంది.

- వర్షంలో ప్రయాణించి వచ్చిన తరువాత తడిసిన బూట్లలో కొంచెం బేకింగ్ సోడా వేసి రాత్రి అంతా అలా ఉంచేయాలి. ఉదయానికి బూట్లు పొడిగా, దుర్వాసన రహితంగా ఉంటాయి.
- తడిగా ఉన్న బూట్లలో న్యూస్ పేపర్‌ని వేసి రాత్రి అంతా ఉంచినా తేమ, దుర్వాసన ఉండదు.
- బూట్లలోని చెడు వాసనను తొలగించడానికి టాల్కమ్ పౌడర్ కూడా బాగా పనిచేస్తుంది. బూట్ల లోపలి భాగంలో పౌడర్ చల్లి రాత్రంతా ఉంచితే తడిని గ్రహించి, చెడు వాసనను అరికడుతుంది.

ఎండావానల నుంచి రక్షణ



వర్షాకాలంలో ఇంట్లో నుంచి బయటకు అడుగు పెట్టాలంటే గొడుగు తప్పనిసరిగా తీసుకెళ్లాలి. ప్రస్తుతం వివిధ రకాల డిజైన్లలో ఆన్‌లైన్‌లో లభిస్తున్నాయి. అధిక నాణ్యత గల మెటీరియల్‌తో తయారు చేయబడిన గొడుగులు మార్కెట్లో లభ్యమవుతున్నాయి. విజయవాడ బీసెంట్‌రోడ్డు, వన్‌టౌన్ మార్కెట్లో హోల్‌సేల్‌గానూ, రిటైల్‌గానూ విక్రయాలు జరుగుతున్నాయి.

ఎవర్ : ఈ గొడుగులు మార్కెట్లో తక్కువ ధరకే లభిస్తున్నాయి. ఇవి డబుల్ లేయర్ గొడుగులు. పరిమాణం కూడా చాలా చిన్నది. హ్యాండ్‌బ్యాగ్ లేదా బ్యాక్‌ప్యాక్‌లో సులభంగా తీసుకెళ్లొచ్చు.

డిబి ఆటోమేటిక్ ఓపెన్ ట్రావెల్ : డబుల్ స్టీల్ నిర్మాణంతో ఎక్కువ కాలం మన్నికగా ఉంటుంది. దీని క్లాత్ పూర్తిగా వాటర్ ప్రూఫ్ పాలిస్టర్ ఫాబ్రిక్‌తో తయారు చేయబడింది. విండ్ వెంట్ ఫీచర్‌లో పెద్దగా ఉంది. ప్రయాణాలకు బాగా ఉపయోగపడుతుంది.

ప్లాంగో ఆటో ఓపెన్ క్లోజ్ ఫంక్షన్ : 110 సెంమీ వెడల్పు, 54 సెంటీమీటర్ల పొడవు కలిగి ఉంది. ఆటో షట్ బటన్ ఉంటుంది. 8 స్టెయిన్లెస్ స్టీల్ రిబ్స్, ఫ్రేమ్ వుంది. ఆకర్షణీయంగా, దృఢంగా ఉంటుంది. మడత పెట్టడం సులభం.

యువి ప్రొటెక్షన్ : బ్లూ వైట్ కలర్ స్ట్రిప్ డిజైన్‌తో చాలా ఆకర్షణీయంగా ఉంటుంది. విండ్ క్లాసిక్ గోల్ఫ్ పారాసోల్ ఉంటుంది. ఆటోమేటిక్‌గా తెరుచుకుంటుంది, మూసివేయబడుతుంది. మన్నికైన చెక్క హ్యాండిల్ ఇచ్చారు.

విండ్ ప్రూఫ్ : ఇది విండ్ ప్రూఫ్ గొడుగు. రెండు వైపుల నుంచి ఉపయోగించొచ్చు. ఎత్తు 81 సెం.మీ, వెడల్పు 107 సెం.మీ. ఇందులో సి టైప్ హ్యాండిల్ వుంటుంది. దాని ఫ్రేమ్, క్లాత్ అధిక నాణ్యత గల పదార్థంతో తయారు చేయబడ్డాయి. ఇది వాటర్‌ప్రూఫ్, మన్నికైంది. పరిమాణం చాలా కాంపాక్ట్.



విటమిన్ 'డి' పొందం

మన శరీరానికి విటమిన్ డి చాలా ముఖ్యం. ఇది కాల్షియాన్ని అందించటంలో దోహదపడుతుంది. కండరాల కదలిక, మెదడు, శరీరానికి సిగ్నల్స్ అందించేందుకు అవసరం. ప్రస్తుతం వర్షాకాలం. ఎండ తగలదు. అయినా ప్రతిరోజూ తగినంత మొత్తంలో విటమిన్ డి శరీరానికి అందించవచ్చు. అది ఎలాగో చూద్దాం.

- సాల్మన్, ట్యూనా, మాకేరెల్ వంటి చేపలు, గుడ్డు, పుట్టగొడుగులు, చీజ్ ఆహారంలో భాగం చేసుకోవాలి.
- పాలు, హోల్ గ్రెయిన్స్, నారింజ, పెరుగు తీసుకోవచ్చు.
- ఆహారం ద్వారా తగినంత విటమిన్ డి అందకపోతే డాక్టర్ సలహాతో విటమిన్ డి సప్లిమెంట్స్ కూడా తీసుకోవచ్చు.
- శారీరక ఆరోగ్యానికే కాదు. మానసిక ఆరోగ్యానికీ విటమిన్ డి చాలా అవసరం.
- రోగ నిరోధకశక్తిని పెంచి ఇన్‌ఫెక్షన్లతో పోరాడుతుంది.
- నిస్సత్తువ, అలసట, నిద్రలేమి వంటి వాటిని పోగొడుతుంది. కుంగుబాటును నివారిస్తుంది.
- ఉల్లాసం, ఉత్సాహం, సంతోషాన్ని కలిగిస్తుంది.
- మెదడు సక్రమంగా పని చేయడానికి న్యూరో స్టెరాయిడ్లను వాడుకుంటుంది.
- మానసిక సమస్యలకు 'విటమిన్ డి'తో ప్రత్యక్ష సంబంధం ఉంది.
- మానసిక స్థితిని, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుతుంది. కుంగుబాటు లక్షణాలు తగ్గుముఖం పడతాయి.

అయితే మోతాదుకి మించి విటమిన్ డి ఎక్కువగా తీసుకోకూడదు. మోతాదు ఎక్కువైతే, రక్తంలో విటమిన్ డి లెవల్స్ పెరుగుతాయి. వికారం, వాంతులు, కండరాల బలహీనత, నొప్పులు, ఆకలి తగ్గడం, డీహైడ్రేషన్, మూత్రవిసర్జన, దాహం, మూత్రపిండాల్లో రాళ్లు వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి, డాక్టర్ సూచించిన మోతాదులోనే సప్లిమెంట్స్ తీసుకోవాలి.

రాజ్యసభలో తగ్గిన బిజెపి బలం

- మెజార్టీకి తక్కువగా ఎన్‌డిఎ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాజ్యసభలో బిజెపి సంఖ్యా బలం తగ్గింది. ఎన్‌డిఎ బలం కూడా మెజారిటీ మార్కు కంటే తక్కువయింది. నలుగురు నామినేటెడ్ రాజ్యసభ సభ్యులైన రాకేష్‌సిన్హా, రామ్ షకల్, సోనాల్ మాన్‌సింగ్, మహేష్ జెత్మలానీ పదవీకాలం శనివారంతో పూర్తయింది. ఈ నేపథ్యంలో రాజ్యసభలో బిజెపి సభ్యుల సంఖ్య 86కు, ఆ పార్టీ నేతృత్వంలోని ఎన్‌డిఎ బలం కూడా 101కు పడిపోయింది. రాజ్యసభలో 245 మంది సభ్యులకు గానూ ప్రస్తుతం 225 మంది ఉన్నారు. ప్రస్తుతం మెజారిటీ మార్కు 113. రాజ్యసభలో ఎన్‌డిఎ బలం (101), మెజార్టీ మార్కు కంటే 12 స్థానాలు తక్కువ. ఇండియా వేదిక బలం 87గా ఉంది. కాంగ్రెస్‌కు 26, టిఎంసికి 13, ఆప్, డిఎంకెలకు పది మంది చొప్పున సభ్యులున్నారు. ఆర్‌జెడి-5, సిపిఎం-4, ఎస్‌పి-4, జెఎంఎం-3, ఎన్‌సిపి (శరద్ పవర్)-2, శివసేన (ఉద్ధవ్ ఠాక్రే)-2, సిపిఐ-2, ఐయుఎంఎల్-2, ఎండిఎంకె, ఎజిఎం, కెసిఎంలకు ఒక్కొక్కరు, ఒక ఇండిపెండెంట్ ఉన్నారు. రాజ్యసభలో బిల్లులు ఆమోదం పొందడానికి ఎన్‌డిఎ పార్టీలపై ప్రభుత్వం ఆధార పడాల్సి ఉంటుంది. ఒడిశాకు చెందిన బిజెడికి 9 మంది సభ్యులున్నారు. గతంలో పూర్తిస్థాయిలో అన్ని సందర్భాల్లోనూ మద్దతిచ్చిన బిజెడి ఇటీవల బిజెపి చేతిలోనే ఒడిశాలో ఓడిపోవడంతో, ప్రస్తుతం వ్యతిరేకిస్తోంది. నలుగురు సభ్యులున్న తమిళనాడుకు చెందిన అన్నాడిఎంకె కూడా మద్దతు నిరాకరించే పరిస్థితిలో ఉంది. 11 మంది సభ్యులున్న ఎపిలోని వైసిపి, నలుగురు సభ్యులున్న తెలంగాణలోని బిఆర్‌ఎస్, ఒక సభ్యుడున్న బిఎస్‌పి, ఎంఎన్‌ఎఫ్ ప్రస్తుతం తటస్థంగా ఉన్నాయి. బిల్లుల అంశంలో ఈ పార్టీలు, స్వతంత్ర ఎంపిలు ప్రభుత్వానికి మద్దతిచ్చే అవకాశముంది. బిజెపి నామినేట్ చేసిన 12 మంది సభ్యులు కూడా ప్రభుత్వానికి మద్దతిస్తారు. ఈ నేపథ్యంలో వీరి సహాయంతో బిల్లులను ప్రభుత్వం ఆమోదించుకునే వీలుంది. రాజ్యసభలో ప్రస్తుతం 20 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఇందులో 11 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. మిగిలిన తొమ్మిది నామినేటెడ్ స్థానాలు. మహారాష్ట్ర, అస్సోం, బీహార్‌లలో రెండేసి స్థానాలు చొప్పున ఉండగా, హర్యానా, రాజస్థాన్, మధ్యప్రదేశ్, తెలంగాణ, త్రిపుర రాష్ట్రాల్లో ఒక్కో స్థానం చొప్పున ఉన్నాయి. బిజెపి అస్సోం, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, త్రిపుర, మహారాష్ట్ర నుంచి తొమ్మిది స్థానాలు గెలిచే అవకాశం ఉంది.

ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ ఫీజు 20 శాతం పెంపు

న్యూఢిల్లీ : ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థలు జొమాటో, స్విగ్గీ తన ప్లాట్‌ఫామ్ ఫీజులను పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. ఢిల్లీ, బెంగళూరు నగరాల్లో ప్లాట్‌ఫామ్ ఫీజును 20 శాతం పెంచడం ద్వారా రూ.6కు చేర్చినట్లు ఆ సంస్థలు వెల్లడించాయి. ఇంతక్రితం ఈ రుసుం రూ.5గా ఉంది. తొలుత రూ.2గా ఉన్న ఈ ఫీజును విడతలవారీగా పెంచుతూ వస్తున్నాయి. ఏప్రిల్‌లో జొమాటో ఈ ఫీజును 25 శాతం మేర పెంచి రూ.5కు పెంచింది. ఢిల్లీ, బెంగళూరు, ముంబయి, హైదరాబాద్, లఖ్‌నవూ నగరాల్లో కూడా ఈ పెంపును వర్తింపజేసింది. వేగవంత మైన డెలివరీ కోసం ప్రయారిటీ ఫీజు పేరిట జొమాటో ప్రత్యేక రుసుమును కూడా వసూలు చేస్తోంది. ప్రస్తుతం మార్కెట్‌లో జొమాటో, స్విగ్గీల హవా నడుస్తోంది. జనవరిలో స్విగ్గీ కొంత మంది కస్టమర్లకు ప్లాట్‌ఫామ్ ఫీజును రూ.10గా చూపించినా నిజానికి ఆ ఫీజును వసూలు చేయలేదు. రూ.5 రాయితీ ఇస్తున్నట్లు ప్రకటించి ఫైనల్ బిల్లులో తగ్గించింది.

మిన్ను మణికి ఇండియా-ఎ పగ్గాలు

ఆస్ట్రేలియా టూర్‌కు మహిళల జట్టును ప్రకటించిన బిసిసిఐ



ముంబయి: ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లే ఇండియా-ఎ మహిళల జట్టును భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) ప్రకటించింది. బిసిసిఐ ప్రకటించిన జట్టుకు ఆఫ్ స్పిన్నర్ మిన్ను మణి కెప్టెన్‌గా, శ్వేతా సెహ్రావత్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. యువ బ్యాటర్ కిరణ్ నవ్‌గైర్‌తోపాటు ప్రియా పూనియాలకు చోటు దక్కింది. యువ వికెట్ కీపర్ల కోటాలో ఉమా ఛెత్రీ, షిప్రా గిరి చోటు దక్కించుకున్నారు. భారత్-ఎ, ఆస్ట్రేలియా-ఎ జట్ల మధ్య ఆగస్టు 7నుంచి 11 వరకు టి20 సిరీస్, 14 నుంచి 18వరకు వన్డే సిరీస్ జరగనుండగా.. నాలుగురోజుల ఏకైక టెస్ట్ 22నుంచి గోల్డ్‌కోస్ట్ వేదికగా జరగనుంది.

ఇండియా-ఎ మహిళలజట్టు: మిన్ను మణి(కెప్టెన్), శ్వేత సెహ్రావత్(వైస్ కెప్టెన్), ప్రియా పునియా, శోభా సతీశ్, తేజల్ హసబ్నిస్, కిరణ్ నవ్‌గైర్, సజన సజీవన్, ఉమా ఛెత్రి, షిప్రా గిరి(వికెట్ కీపర్లు), రాఘవి బిస్ట్, శిఖా ఇషికా, మన్నత్ కశ్యప్, తనూజ కన్వార్, ప్రియా మిశ్రా, మేఘ్నా సింగ్, సయాలి సత్‌గైర్, షబ్నమ్ షకీల్(ఫిట్‌నెస్ సాధిస్తేనే), యషస్రి, స్టాండ్‌బై: షిమా ఠాకూర్.

షెడ్యూల్...

టి20 సిరీస్..

ఆగస్టు 7 : తొలి టి20
ఆగస్టు 9 : రెండో టి20
ఆగస్టు 11 : మూడో టి20

వన్డే సిరీస్...

ఆగస్టు 14 : తొలి వన్డే
ఆగస్టు 16 : రెండో వన్డే
ఆగస్టు 18 : మూడో వన్డే
ఆగస్టు 22-25: ఏకైక టెస్ట్(గోల్డ్‌కోస్ట్)

సాత్విక్-చిరాగ్ జంటకు 3వ ర్యాంక్

పారిస్ ఒలింపిక్స్ బ్యాడ్మింటన్ తుది షెడ్యూల్ విడుదల



పారిస్: పారిస్ ఒలింపిక్స్‌లో భారత స్టార్ డబుల్స్ జోడికి సునాయాస డ్రా లభించింది. బ్యాడ్మింటన్ విభాగంలో పురుషుల డబుల్స్ మినహా.. మిగిలిన విభాగాలకు డ్రాలను విడుదల చేసిన ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య(బిడబ్ల్యుఎఫ్) తాజా మిగిలిన ఉన్న ఒక్క షెడ్యూల్ కూడా విడుదల చేసింది. పురుషుల డబుల్స్‌లో భారత డబుల్స్ జంట సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి ద్వయం గ్రూప్-సిలో చోటు దక్కించుకున్నారు. తొలి రౌండ్‌లో వీరు ఇండోనేషియాకు చెందిన ఫజర్-ముహమ్మద్ జంటతో తలపడనున్నారు. ఒలింపిక్స్ మొత్తం 17 పురుషుల డబుల్స్ జోడిలు బరిలోకి దిగుతున్నాయి. దాంతో, ఒక దాంట్లో నాలుగు చొప్పున మూడు గ్రూపులుగా విభజించారు. నాలుగో గ్రూప్‌లో మాత్రం ఐదు జోడిలు ఉన్నాయి. సాత్విక్-చిరాగ్‌లు గ్రూప్-సిలో ఉండగా.. గ్రూప్-డిలో ప్రపంచ నంబర్-2 కిమ్ అస్ట్రుప్, అండెర్స్ రసమ్ముస్సెన్(డెన్మార్క్) ద్వయంతో పాటు ఏడో సీడ్ టకురో హెకి, యుగో కొబయశి (జపాన్)లతో పాటు చైనా, చైనీస్ తైపీ జోడీలు ఉన్నాయి.



'ఆల్ ది బెస్ట్' : విరాట్ కోహ్లీ

పారిస్ ఒలింపిక్స్‌కు వెళ్లే భారత అథ్లెట్ల బృందానికి క్రికెటర్ విరాట్ కోహ్లీ వీడియో మెసేజ్ ద్వారా 'ఆల్ ది బెస్ట్' చెప్పాడు. ఒలింపిక్స్‌కు అర్హత సాధించేందుకు ఎంత కష్టపడ్డారో.. పతకం సాధించేందుకు అంత కష్టపడాలని ఆకాంక్షించాడు. అలాగే ఒలింపిక్స్ సైన్యానికి యావత్ భారతం మద్దతుగా నిలవాలని విరాట్ పిలుపునిచ్చాడు. మనది అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా అందరికీ తెలుసు. భారత్ ఇప్పుడు అంతర్జాతీయ సాంకేతిక కేంద్రం. ఇదొక్కటే కాదు క్రికెట్, బాలీవుడ్, యూనికార్న్ స్టార్టప్ కంపెనీలతో పాటు ప్రపంచంలోనే అభివృద్ధి చెందుతున్న అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా పేరుగాంచాం. ఇలాంటి గొప్ప దేశానికి అవసరమైన పెద్ద విజయం ఏం కావాలి? ఎక్కువ బంగారం, వెండి, కాంస్య పతకాలు అంతే. ఇండియా.. ఇండియా.. ఇండియా.. అనే నినాదాలు మీ చెవిలో మార్మోగుతాయి. చెక్కుచెదరని పట్టుదలతో మన అథ్లెట్లు సగర్వంగా పోడియం మీదకు వెళ్లడానికి దగ్గరైన వేళ వాళ్లను ఉత్సాహపరిచేందుకు నాతో చేతులు కలపండి అని కోహ్లీ స్ఫూర్తిదాయక మాటలతో వీడియోను ముగించాడు.

ఆధునీకరణ దిశగా మరో అడుగు

- ప్రారంభమైన చైనా మూడవ ప్లీనరీ సమావేశాలు
- ఆర్థిక, సామాజికాభివృద్ధి లక్ష్యంగా సమగ్ర సంస్కరణల క్రమం



బీజింగ్ : చైనా కమ్యూనిస్టు పార్టీ (సిపిసి)ఇరవయ్యో కేంద్రకమిటీ మూడవ ప్లీనరీ సమావేశాలు సోమ వారం నాడిక్కడ ప్రారంభమయ్యాయి. రాబోయే కాలంలో ఆర్థిక, సామాజికాభివృద్ధి ప్రాధాన్యతలను నిర్దేశిస్తూ, ఓ సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని చైనా సంకల్పించింది. చైనా ఆధునీకరణ దిశగా సాగించే ప్రస్థానంలో సరి కొత్త అధ్యాయాన్ని నెలకొల్పుతుంది. పార్టీ ప్రధాన కార్యదర్శి జిన్‌పింగ్ అధ్యక్షతన జూన్‌లో జరిగిన సిపిసి కేంద్ర కమిటీ పొలిటికల్ బ్యూరో సమావేశం చైనా ఆధునీకరణ క్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయిం చింది. ఇందుకు సమగ్ర సంస్కరణలు చేపట్టాలని చెప్పింది. వీటితో బాటు ఉత్పాదక శక్తులను మరింత పెపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్లీనం ప్రధానంగా దృష్టి సారించనుందని సిన్హువా వార్తా సంస్థ తెలిపింది. . సోమవారం నుండి గురువారం వరకు ఈ ప్లీనం జరగనుంది. ఇక చైనా ఎదుగుదలను అడ్డుకోవడానికి పశ్చిమ దేశాల కుట్రలు, కుతంత్రాలు, అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న తీవ్రమైన మార్పులు, పరిణామాలను ఈ ప్లీనరీ సమీక్షిస్తుంది. కల్లోల పరిస్థితుల్లో సాఫీగా ప్రయాణం సాగించేందుకు ఉన్నత స్థాయిలో ప్రణాళిక రూపకల్పనకు రంగం సిద్ధం చేస్తున్నారని పరిశీలకులు పేర్కొంటున్నారు.

ఇమ్రాన్ ఖాన్ పార్టీపై నిషేధం?

- ప్రకటించిన పాక్ సర్కార్
- అన్ని వైపుల నుంచి విమర్శలు



ఇస్లామాబాద్: ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పిటిఐ)ని అణచివేసేందుకు పాక్ ప్రభుత్వం దేశద్రోహం థియరీని ముందుకు తెచ్చింది. జాతీయ అసెంబ్లీలో మహిళలకు, ముస్లిమేతరులకు రిజర్వు చేసిన సీట్లను పొందే అర్హత పిటిఐకి ఉందని సుప్రీం కోర్టు సంచలన తీర్పు ఇచ్చిన రెండు రోజులకే ప్రభుత్వం పిటిఐ పై నిషేధం విధించాలని, ఆ పార్టీ వ్యవస్థాపకుడైన ఇమ్రాన్ ఖాన్‌పైన, పార్టీ మాజీ అధ్యక్షుడు డాక్టర్ అరిఫ్ అల్వీపైన, జాతీయ అసెంబ్లీ మాజీ డిప్యూటీ స్పీకర్ ఖాసిం సూరిపైన సెక్షన్6 కింద రాజద్రోహం కేసు పెట్టాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఇమ్రాన్‌ఖాన్ నేతృత్వంలోని పార్టీ జాతీయ అసెంబ్లీలో అతి పెద్ద పార్టీగా అవతరించనుంది. దీనిని అడ్డుకోవడానికే ప్రభుత్వం ఈ పన్నాగం పన్నిందని లాయర్లు, జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, రాజ్యాంగ నిపుణులు విమర్శించారు. దీనిని అత్యంత హాస్యాస్పదం, మతిమాలిన చర్యగా వారు అభివర్ణించారు. సమాచార శాఖ మంత్రి అత్తుల్లా తరార్ సోమవారం నాడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కార్యకలాపాల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ పాల్గొన్నట్లు తమ వద్ద ఆధారాలున్నాయని, అందుకే ఆయన పార్టీపై నిషేధం విధిస్తామని అన్నారు. దేశ ద్రోహానికి పాల్పడ్డారంటూ ఆయనపైన, మరో ఇద్దరు పార్టీ సీనియర్ సహచరులపైన ప్రభుత్వం కేసులు బనాయించింది. 2022 ఏప్రిల్‌లో ప్రధాని పదవి నుంచి ఇమ్రాన్‌ఖాన్‌ను తొలగించినప్పటి నుండి ఆయనపై కేసులు మీద కేసులు పెట్టి జైలు నుంచి బయటకు రాకుండా సైన్యం, అక్కడి మిలిటరీ తొత్తు ప్రభుత్వం యత్నిస్తున్నాయి.

కోపా అమెరికా టైటిల్ అర్జెంటీనాదే...



కోపా అమెరికా టైటిల్‌ను అర్జెంటీనా జట్టు 16వ సారి చేజిక్కించుకుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన అర్జెంటీనా సోమవారం జరిగిన ఫైనల్లో కొలంబియాపై 1-0 తేడాతో విజయం సాధించింది. తొలి రెండు అర్ధ భాగాల్లో (90 నిమిషాల్లో) రెండు జట్లు గోల్స్ చేయలేదు. అదనపు సమయం 112వ నిమిషంలో మార్టినెజ్ కొట్టాడు. గోల్డెన్ బూట్ అవార్డును లటారో మార్టినేజ్(అర్జెంటీనా)కు దక్కింది.

యూరో కప్ విజేత స్పెయిన్...



జర్మనీ వేదికగా జరిగిన యూరో-2024 టైటిల్‌ను స్పెయిన్ నాలుగోసారి చేజిక్కించుకుంది. ఫైనల్లో స్పెయిన్ 2-1గోల్స్ తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తుచేసింది. గతసారి రన్నరప్ అయిన ఇంగ్లండ్ ఈసారి కూడా విజేతగా నిలవడంలో విఫలమైంది. స్పెయిన్ తరఫున నికో విలియమ్స్(47వ ని.), మైకెల్ ఒయార్జాబల్(86వ ని.) ఒక్కో గోల్ చేయగా.. ఇంగ్లండ్ తరఫున కోలె పాల్‌మోర్(73 ని.లో) ఏకైక గోల్ కొట్టాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68